తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-9-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 229 పేజీలు : 10+4 వెల : 8.00



## Rajasthan ranks second in the country with GDP growth rate of 11.04%



- In the 5 years of our government, the state GDP will increase by approximately Rs 6 lakh crores and touch Rs 15 lakh crores by the end of the financial year 2023-24.
- Our target is to take it by more than Rs 30 lakh crore by 2030.
- Till 25 years ago there were only 6 universities in Rajasthan. Today there are 92 universities and educational institutions such as IIT, IIM, IIIT, AIIMS, NIFT, FDDI are available for students.
- Our goal is to ensure the availability of remaining world class educational institutions by 2030, so that the students of Rajasthan can easily get all kinds of best education.

Our rate of progress is going 4 times faster

Till now more than 2 crore people have given their suggestions to accelerate it 10 times in every sector by 2030

You also share your important thoughts, so as to increase the pace of our progress

## RAJASTHAN MISSION 2030

Pragati Ki Gati Ab 10 Guna

SCAN

Log on here

mission2030.rajasthan.gov.in



శనివారం హైదరాబాద్‌లో కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి

# పెరేడ్ గ్రౌండ్స్‌లో బిజెపి ఆధ్వర్యంలో నేడు తెలంగాణ విమోచన సభ

## కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాకతో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో జరగనున్న తెలంగాణ విమోచన సభ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉదయం ఏడు గంట ల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ ఆంక్షలు అమల్లో వుంటాయి. ట్రాఫిక్ ఆంక్షల సందర్భంగా సామాన్య ప్రజలతో పాటు వాహనదారులు పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలలో వెళ్లక పోవడం మంచిదని సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబు తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహా మరికొంద రు ప్రముఖులు పాల్గొననున్న ఈ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే వీలుందని పోలీసులు అంచనా వేయ సాగారు. ఈ నేపథ్యంలో చిలకలగూడ చౌరస్తా, ఆలుగడ్డబావి చౌరస్తా, సంగీత్ చౌరస్తా, వైసింసిఎ చౌరస్తా, ప్యాట్నీ చౌరస్తా, ఎస్‌బిహెచ్ చౌరస్తా, ప్లాజా, సిటిఓ జంక్షన్, బ్రూక్‌బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్, ఉప కార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, తిరుమలగిరి చౌరస్తా, తాడ్‌బండ్ చౌరస్తా, సెంటర్ పాయింట్, డైమండ్ పాయింట్, బోయిన్‌పల్లి చౌరస్తా, రసూలుపురా, బేగంపేట్‌లలో ట్రాఫిక్ సమస్యలు వుండే వీలుందని పోలీసులు అంచనా వేయసాగారు.

**ట్రాఫిక్ మళ్లింపు వివరాలు**

1. పరేడ్ గ్రౌండ్స్ సభ నేపథ్యంలో సిటిఓ జంక్షన్ నుంచి సికింద్రాబాద్ వైపు వచ్చే వాహనాలను పరేడ్ గ్రౌండ్స్ వైపు కాకుండా వైఎంసిఎ ఫ్లై ఓవర్ వైపు మళ్లిస్తారు.
2. బోయిన్‌పల్లి, తాడ్‌బండ్ నుంచి టివోలి వైపు వచ్చే వాహనాలను బ్రూక్‌బాండ్, సిటిఐ వైపు మళ్లిస్తారు.
3. కార్ఖానా, జెబిఎస్ నుంచి ఎస్‌బిహెచ్ వైపు వచ్చే వాహనాలను స్వీకార్, ఉపకార్ వైపు మళ్లిస్తారు.
4. కార్ఖానా, జెబిఎస్ నుంచి ఎస్‌బిహెచ్ ప్యాట్నీ వైపు వచ్చే వాహనాలను స్వీకార్, ఉపకార్ క్లాక్ టవర్ వైపు మళ్లిస్తారు.
5. ఎస్‌బిపె నుంచి వచ్చే వాహనాలను స్వీకార్, ఉపకార్ వైపు కాకుండా సిటిఓ జంక్షన్ వైపు.మళ్లిస్తారు.
6. తిరుమల్‌గిరి, కార్ఖానా, మల్కాజిగిరి, సఫిల్‌గూడ నుంచి ప్లాజా వైపు వచ్చే వాహనాలను స్వీకార్, ఉపకార్, బ్రూక్‌బాండ్, బాలంరాయి వైపు మళ్లిస్తారు.
7. టివోలి చౌరస్తా నుంచి ప్లాజా చౌరస్తా మార్గంలో ఇరువైపులా సభ జరిగే సమయంలో మూసివేస్తారు.

కాగా సివిల్ సర్వీస్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు బారికేడింగ్ పాయింట్ల వద్ద హాల్ టికెట్లు చూపిస్తే వారు వెళ్లేందుకు అనుమతిస్తామని సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబు తెలిపారు. కాగా ట్రాఫిక్ ఆంక్షల సమయంలో సామాన్య పౌరులకు ఇబ్బందులు వుంటే 9010203626కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

# యావద్దేశం దృష్టిని ఆకర్షిస్తోన్న తెలంగాణ అభివృద్ధి

## బుల్లెట్ ట్రైన్ కన్నా వేగంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది

## రాష్ట్ర పర్యటనకు వచ్చిన మహారాష్ట్ర రియల్ ఎస్టేట్ బృందం

## రాష్ట్ర అభివృద్ధిపై మంత్రి కెటిఆర్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 16:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి యావత్ దేశం దృష్టిని ఆకర్షిస్తోందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. స్వరాష్ట్రం సాధించిన తర్వాత సిఎం కెసిఆర్ అవలంభిస్తోన్న సానుకూల విధానాల నేపథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. అభివృద్ధి,ప్రభుత్వ విధానాలపై పలు రాష్ట్రాలు అధ్యయనం చేస్తున్నాయి. ఈ క్రమంలో శనివారం నాడు మహారాష్ట్ర నుంచి స్థిరాస్తి రంగ సంస్థల(రియల్ ఎస్టేట్) ప్రతినిధుల బృందం హైదరాబాద్ విచ్చేసింది. మూడు రోజుల పర్యటనలో భాగంగా టీ-హబ్‌లో 250 మంది ఆయా సంస్థల ప్రతినిధులతో మంత్రి కెటిఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రత్యేకించి హైదరాబాద్ మహానగరం ప్రగతిపై మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. విద్యార్థిగా పుణేలో చదివిన రోజుల నుంచి మహారాష్ట్రతో తనకు అనుబంధం ఉందని ప్రస్తావించారు. మహారాష్ట్రలో అనేక జిల్లాలు చారిత్రాత్మకంగా రాష్ట్రంతో అనుబంధం కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. ఇవి గతంలో హైదరాబాద్ రాష్ట్రంలో భాగంగా ఉన్నాయని వివరించారు. అందుకే తెలంగాణ-మహారాష్ట్ర మధ్య సాంస్కృతిక,మానవ సంబంధాలు బలంగా ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు అనేక అనుమానాలు పటాపంచలు చేస్తూ 10 సంవత్సరాలుగా అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఎంత ఎక్కువ నిధులు మౌలిక వసతుల కల్పనపై వెచ్చిస్తే అంత వేగంగా అభివృద్ధి సాధ్యం అవుతుందని... హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం బహుముఖ వ్యూహంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేసిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో ఐటీ,ఐటీ అనుబంధ రంగాలతో పాటు లైఫ్ సైన్సెస్ బయోటెక్నాలజీ రంగంలోనూ భారీ ఎత్తున పెట్టుబడులు ఆకర్షించేలా అవసరమైన మౌలిక వసతుల కల్పనను చేపట్టామని వెల్లడించారు. భాగ్యనగరం చరిత్రలో ఎప్పుడు లేనివిధంగా బెంగళూరు నగరాన్ని ఐటీ ఉద్యోగాల కల్పనలో రెండు సంవత్సరాలు దాటివేసిందని పేర్కొన్నారు. ఐటీ ఎగుమతులతో పాటు ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం మౌలిక వసతులతో పాటు పరిపాలన సంస్కరణలపై ప్రధానంగా దృష్టి సారించిందని, అందుకే దేశంలో ఎక్కడా లేని రీతిలో విప్లవాత్మక టిఎస్ ఐపాస్, భవన నిర్మాణాల అనుమతుల కోసం టిఎస్‌బి పాస్ ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికే తెలంగాణ విధానాలు,పథకాలను అనేక రాష్ట్రాలు వచ్చి అధ్యయనం చేసి వెళ్లాయని తెలిపారు. నగరంలో భారీ ఎత్తున మౌలిక వసతుల కల్పన చేపట్టి భవిష్యత్తు విస్తరణకు అనుగుణంగా ప్రజా రావాణా వ్యవస్థను తీర్చిదిద్దే ప్రయత్నాలను ప్రభుత్వం చేస్తోందని కెటిఆర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో వివరించారు. నగరంలో 415 కిలోమీటర్ల మేర మెట్రో రైల్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఎస్‌ఆర్‌డీపి ఆధ్వర్యంలో ఇప్పటికే భారీ ఎత్తున నిధులు ఖర్చు చేసి అనేక ఫ్లై ఓవర్లు,అండర్ పాస్‌లు,బ్రిడ్జి లాంటి



శనివారం హైదరాబాద్‌లో మహారాష్ట్ర రియల్ ఎస్టేట్ ముఖ్యులతో మంత్రి కెటిఆర్

నిర్మాణాలను పూర్తి చేశారని చెప్పారు. ప్రతి పట్టణ,స్థానిక సంస్థల బడ్జెట్‌లో 10శాతం గ్రీన్ బడ్జెట్ ఏర్పాటు చేసిన దృష్ట్యా పల్లెలన్నీ పచ్చటి వనాలుగా మారుతున్నాయని మంత్రి విశ్లేషించారు. వివిధ అంశాలపై సుదీర్ఘంగా సాగిన కెటిఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం... మహారాష్ట్ర ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది. బుల్లెట్ ట్రైన్ కన్నా వేగంగా తెలంగాణ అభివృద్ధి చెందుతుందంటూ కితాబు ఇచ్చింది.

# సనత్‌నగర్‌లోని ఇఎస్‌ఐ ఆస్పత్రిలో అత్యాచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 16:** సనత్‌నగర్‌లోని ఇఎస్‌ఐ ఆసుపత్రిలో శనివారం సాయంత్రం దారుణం చోటు చేసుకుంది. ఓ యువతిపై లిఫ్ట్ ఆపరేటర్ అత్యాచారానికి పాల్పడ్డారు. బాలిక నోట్లో గుడ్డలు కుక్కి అఘాయిత్యానికి పాల్పడినట్లు సమాచారం. డైట్ సెక్షన్ ఫ్లోర్‌లో ఈ ఘటన జరిగింది. నిందుతుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


# నేడు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ

## నిర్వహించనున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను నేడు(ఆదివారం) ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్నట్టు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ నెల 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సీపీఐ నిర్వహించిందన్నారు. వారం రోజులపాటు నిర్వహించిన వారోత్సవాలను నేడు ముగింపు సభను ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నారు. ముగింపు సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె నారాయణ, అజీజ్ పాష హాజరు కానున్నారు. వారితోపాటు ఎంఎల్‌సీ వాగ్గేయకారుడు గోరేటి వెంకన్న, సినీ సంగీత దర్శకులు వందేమాతరం శ్రీనివాస్, సినీ గేయరచయిత సుద్దాల అశోక్‌తేజ, కాళోజీ అవార్డు గ్రహిత జయరాజు పాల్గొంటారని తెలిపారు.

# 23న వన్ నేషన్ హైపవర్ కమిటీ తొలి సమావేశం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌పై కేంద్రం నియమించిన ప్రత్యేకకమిటీ మొట్టమొదటి సమావేశం ఈనెల 23వ తేదీ జరుగుతుందని కమిటీ వెల్లడించింది. కమిటీ ఛైర్మన్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ శనివారం తేదీ వివరాలను ప్రకటించారు. పార్లమెంటు ప్రత్యేకసమావేశాలు ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకూ ఐదురోజులపాటునిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశాల తర్వాత వెనువెంటనే ఈ కమిటీ సమావేశాన్ని ఏర్పాటుచేసారు. ఈనెల 2వ తేదీ ప్రభుత్వం ఒకదేశం ఒకే ఎన్నిక కార్యాచరణకోసం సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు మాజీ రాష్ట్రపతి అధ్యక్షతన ప్రత్యేకకమిటీ ఏర్పాటుచేసినసంగతి తెలిసిందే. అయితే ఇందుకు వేదికను కూడా ఖరారుచేయాల్సి ఉంటుంది. హైబ్రిడ్ తరహాలోనే భవిష్యత్తు సమావేశాలు ఉంటాయని పేర్కొంటున్నారు.



ఇప్పటివరకూన్యాయశాఖ కార్యదర్శి కమిటీముందు హాజరయి తమ నివేదికను అందించారు. తర్వాత కేంద్రహోంమంత్రి అమిత్‌షా, న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌మేఘ్‌వాల్‌లు కూడా హైపవర్ కమిటీ ఛైర్మన్‌ముందు హాజరయి అజెండా అంశాలపై చర్చలుజరిపారు. ఈ కమిటీ రాజకీయ, న్యాయపరమైన అభిప్రాయాలను సేకరిస్తుంది. రానున్న సమావేశంలో ఇద్దరు రిటైర్డ్ న్యాయమూర్తులు కూడా వస్తారని అంచనా. లోక్‌సభశాసనసభలతోపాటు మున్సిపాలిటీ, పంచాయితీలకు సైతం ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు గల సాధ్యాసాధ్యాలనుపరిశీలించి నివేదిక ఇవ్వాలని ఈ కమిటీ లక్ష్యంగా కేంద్రం నిర్ణయించింది. అయితే ఈ బిల్లునుప్రస్తుతం నిర్వహించనున్న ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టకపోవచ్చని కూడా తెలుస్తోంది.

# హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని నిర్వహించుకుందాం: గవర్నర్ తమిళిసై

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 16:** హైదరాబాద్ స్టేట్ విముక్తి కోసం చేసిన పోరాటం మన దేశ స్వాతంత్ర్య చరిత్రలో అత్యంత ముఖ్యమైన ఆధ్యాయాల్లో ఒకటిగా నిలుస్తుందని తెలంగాణ గవర్నర్ తమిళిసై అన్నారు. ఆ రోజు... ప్రజల హృదయాల్లో,దేశ చరిత్రలో లోతైన ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. దేశమంతా 15 ఆగస్టు 1947న స్వాతంత్ర్యం పొందగా, తెలంగాణ, మరత్వాడా,హైదరాబాద్-కర్ణాటక ప్రాంతాలతో కూడిన పూర్వపు హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం గాలిని పీల్చిందన్నారు. ప్రస్తుత తరం... మన ప్రజలు పడిన వేదనను అర్థం చేసుకోవడం అవసరమన్నారు.

హైదరాబాద్ విమోచన ఉద్యమం సమయంలో ఈ రోజును స్మరించుకోవడం వారి అపారమైన త్యాగాలకు నివాళిగా ఉపయోగపడుతుందన్నారు. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని నిర్వహించుకుందామన్నారు. ఇది మనం ఐక్యంగా నిలబడితే సాధించగల అసాధారణ విజయాలను గుర్తు చేస్తుందన్నారు. హైదరాబాద్ రాష్ట్ర విముక్తి కోసం తమ జీవితాలను అంకితం చేసిన వీర విముక్తి యోధులను సమిష్టిగా స్మరించుకుందామని గవర్నర్ పిలుపునిచ్చారు.

# భోపాల్‌లో ఇండియా కూటమి తొలి ర్యాలీ రద్దు

**భోపాల్, సెప్టెంబరు 16:** మధ్యప్రదేశ్‌లోనిర్వహించాల్సిన ప్రతిపక్షాల మహాకూటమి ఇండియా ప్రతినిధుల ఉమ్మడి సభను రద్దుచేసారు. అక్టోబరు మొదటి వారంలో ఈ సభను నిర్వహించాలని నిర్ణయించారు. అయితే అనివార్యకారణాలతో రద్దుచేసినట్లు మాజీ సిఎం, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ కమల్‌నాథ్ స్పష్టంచేసారు. న్యూఢిల్లీలో ఎన్సీపీ చీఫ్ శరద్‌పవార్ అధ్యక్షతన సమన్వయకమిటీ భేటీ తర్వాత మధ్యప్రదేశ్‌లో నిర్వహించాల్సిన ఉమ్మడిప్రతినిదుల సభను రద్దుచేసినట్లు ప్రకటన రావడం ఇపుడు చర్చనీయాంశంగా మారింది. ప్యానెల్‌సమావేశం తర్వాత ప్రధాన కార్యదర్శి కెసివేణుగోపాల్‌మాట్లాడుతూ సీట్ల పంపకం సత్వరమే పూర్తిచేయాలని ప్యానెల్‌నిర్ణయించిందని, మొట్టమొదటి ఇండియా ర్యాలీని మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో నిర్వహిస్తామని ఆనాడు ప్రకటించారు. అయితే ఇపుడు తాజాగా ఆ ర్యాలీని రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. ఇండియా ర్యాలీ రద్దుపై ఎంపి సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందిస్తూ కూటమికి బలంలేదని



రుజువయిందని ప్రజల్లో నమ్మకం లేదని తేలిపోయిందన్నారు. కేంద్రమంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాలు కూడా వస్తున్నారని, బిజెపిలోప్రతి ఒక్కరూ సమైక్యంగా ఉన్నారని సీఎం చౌహాన్ పేర్కొన్నారు.

# పబ్లిక్ గార్డెన్స్‌లో నేడు తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం

## ● ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** పబ్లిక్ గార్డెన్స్ లో ఆదివారం నాడు జరగనున్న తెలంగాణ జాతీయ సమైఖ్య దినోత్సవం సందర్భంగా సిఎం కెసిఆర్ సహా మంత్రులతో పాటు ప్రముఖులు పాల్గొననున్న నేపథ్యంలో పబ్లిక్‌గార్డెన్స్ పరిసర ప్రాంతాలలో ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్ బాబు ఆదేశాలు జారీ చేశారు.

**ఆంక్షల వివరాలు**

1. మొజంజాహి మార్కెట్ నుంచి పబ్లిక్‌గార్డెన్స్ వైపు వచ్చే వాహనాలను లతా టాకీస్ చౌరస్తా మీదుగా నాంపల్లి ఏక్ మినార్, బజార్‌ఘాట్ వైపు మళ్లిస్తారు.
2. నాంపల్లి వైపు పబ్లిక్‌గార్డెన్స్ వైపు వచ్చే వాహనాలను చాపెల్ రోడ్ టి జంక్షన్ నుంచి గన్‌ఫౌండ్రి వైపు మళ్లిస్తారు.
3. నిరంకారి భవన్, లక్డికాపూల్ నుంచి రవీంద్ర భారతి వైపు వచ్చే వాహనాలను టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.
4. బషీర్‌బాగ్ చౌరస్తా నుంచి పబ్లిక్‌గార్డెన్స్ వైపు వచ్చే వాహనాలను లిబర్టి వైపు మళ్లిస్తారు.
5. ఇక్బాల్ మినార్ నుంచి రవీంద్ర భారతి వైపు వచ్చే వాహనాలను లక్డికాపూల్, ఓల్డ్ సైఫాబాద్ పిఎస్ వైపు మళ్లిస్తారు.
6. సుజాతా స్కూల్ నుంచి పబ్లిక్‌గార్డెన్స్ వైపు వచ్చే వాహనాలను బాబు జగజీవన్ రాం చౌరస్తా వైపు మళ్లిస్తారు.
7. ఆదర్శనగర్, న్యూ ఎంఎల్ఎ క్వార్టర్స్ నుంచి పబ్లిక్‌గార్డెన్స్ వైపు వచ్చే వాహనాలను లిబర్టి వైపు మళ్లిస్తారు.

కాగా తెలంగాణ జాతీయ సమైఖ్య దినోత్సవం కార్యక్రమానికి కారు పాస్‌లతో వచ్చే వారికి పోలీసులు అనుమ తిస్తారు. కాగా ఈ కార్యక్రమానికి వచ్చే ఆహుతులు త మకు కేటాయించిన ప్రాంతాలలో వాహనాలను పార్కింగ్ చేసి తమ కోసం కేటాయించిన ప్రాంతాలలో కూర్చోవాల్సి వుంటుంది. కాగా ట్రాఫిక్ ఆంక్షల సమయంలో సా ధారణ పౌరులు, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణం సాగించాలని ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబు కోరారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:16/09/23

| DAY - SINGAM SERIES Dr No:204 | DAY - KUIL SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 689927 | 1st Prize Rs.100000/- 219492 |
| 2nd Prize Rs.7000/- 08879 | 2nd Prize Rs.7000/- 76706 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00258 15615 46755 47705 58638 | 04879 20861 35593 40513 43806 |
| 73339 75356 79273 80665 88124 | 63854 78750 81091 88522 95289 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0649 1694 2148 2230 2826 6112 6153 | 0882 2156 2565 3290 4385 4690 8094 |
| 8222 8315 8671 | 8382 9509 9902 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0473 0680 2624 3925 4103 5149 7387 | 0454 0783 2030 4189 4842 5752 5805 |
| 8199 8725 8958 | 6544 7602 8804 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0081 1474 4088 4903 6285 8154 9652 | 0168 1486 3244 4709 6174 7367 9175 |
| 0196 1841 4090 4911 6374 8217 9681 | 0202 1579 3347 4844 6197 7677 9193 |
| 0327 1859 4211 5466 6414 8472 9688 | 0249 1658 3430 4904 6375 7717 9338 |
| 0328 1900 4215 5514 6502 8526 9713 | 0252 1675 3447 4990 6391 7904 9382 |
| 0340 2010 4341 5648 6571 8719 9721 | 0283 1683 3599 5071 6450 8217 9412 |
| 0454 2244 4426 5669 6580 8912 9723 | 0299 2158 3625 5075 6559 8227 9427 |
| 0459 2367 4456 5749 6690 8956 9764 | 0406 2271 3722 5157 6569 8319 9547 |
| 0569 2831 4555 5769 6821 8991 9794 | 0506 2296 3740 5288 6594 8465 9656 |
| 0736 3021 4592 5772 6834 9007 9836 | 0903 2605 3811 5391 6662 8467 9772 |
| 0869 3168 4612 5870 6998 9050 9906 | 0991 2793 3945 5510 6826 8473 9952 |
| 0891 3187 4643 5987 7051 9126 | 1041 2933 4201 5513 6869 8502 |
| 0939 3472 4690 5990 7346 9412 | 1059 2957 4222 5600 6945 8684 |
| 1093 3531 4704 6143 7577 9440 | 1312 3031 4260 5650 6986 8989 |
| 1375 3857 4739 6149 7753 9552 | 1385 3092 4267 5669 7105 8990 |
| 1472 4062 4785 6248 7857 9560 | 1437 3203 4282 6097 7184 9082 |

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:16/09/23

| DAY - ROSA SERIES Dr No:204 | DAY - DEAR SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.100000/- 163610 | 1st Prize Rs.100000/- 248213 |
| 2nd Prize Rs.7000/- 85053 | 2nd Prize Rs.7000/- 36269 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22821 26614 41973 42724 46332 | 01507 03099 13792 26117 40653 |
| 48354 67658 75920 76587 97409 | 65918 77734 83848 92931 98259 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0029 1424 1784 2245 4585 4643 5399 | 0357 0787 0980 0985 0994 2030 6466 |
| 7266 7803 9199 | 7445 8164 9729 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0111 1890 1917 2424 3298 3938 4328 | 0474 0881 1744 4894 5821 5850 6417 |
| 7010 8579 9711 | 6830 8217 9159 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1240 3231 4298 6006 7616 8843 | 0259 2110 3498 5121 6489 7473 9036 |
| 0064 1291 3273 4312 6058 7627 8894 | 0315 2161 3578 5127 6495 7514 9086 |
| 0153 1322 3291 4323 6070 7761 8954 | 0332 2171 3805 5219 6832 7533 9163 |
| 0161 1352 3359 4439 6101 7787 8989 | 0363 2264 3944 5251 6915 7649 9347 |
| 0192 1395 3398 4857 6261 7797 9279 | 0621 2346 4024 5281 6971 7713 9367 |
| 0274 1497 3423 4861 6414 7798 9570 | 0793 2440 4162 5366 7194 7764 9439 |
| 0472 1756 3479 4949 6625 7812 9758 | 0828 2474 4248 5470 7195 7883 9742 |
| 0490 1904 3732 5180 6790 8036 9806 | 1287 2480 4272 5509 7284 7926 9791 |
| 0676 2182 3802 5301 6823 8181 9815 | 1381 2526 4360 5557 7294 7947 9814 |
| 0714 2234 3833 5461 7031 8237 9915 | 1701 2544 4361 5715 7333 8111 9943 |
| 0835 2642 3917 5481 7048 8246 | 1939 2628 4391 5899 7366 8150 |
| 0907 2680 4196 5755 7106 8320 | 1941 2853 4485 6064 7388 8245 |
| 0976 2693 4231 5796 7314 8338 | 1962 2907 4559 6106 7390 8811 |
| 1013 2808 4235 5901 7445 8401 | 2013 3125 5024 6141 7395 8992 |
| 1182 3205 4238 5940 7497 8640 | 2035 3226 5043 6218 7400 9011 |

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:16/09/23

| DAY - THANGAM SERIES Dr No:204 | DAY - VAIRAM SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.100000/- 827100 | 1st Prize Rs.50000/- 728299 |
| 2nd Prize Rs.7000/- 60453 | 2nd Prize Rs.7000/- 46122 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10212 13445 19694 29705 35688 | 01306 27231 39248 43172 54996 |
| 46692 50330 80107 83850 91058 | 57142 65199 75615 79966 81111 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0738 1583 1632 2134 4689 5020 6717 | 0214 0378 0924 3652 4913 6039 7002 |
| 7443 8021 8956 | 8692 8897 9822 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0222 0290 2234 3364 3571 4041 4336 | 0119 1341 1465 2795 4673 5057 5627 |
| 5416 7444 8873 | 7972 8496 9899 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 2102 3863 5559 6769 8344 9176 | 0082 1261 3122 4727 6269 7639 8826 |
| 0123 2396 3890 5716 6790 8514 9226 | 0101 1319 3147 4758 6320 7721 8941 |
| 0467 2401 3939 5826 7062 8609 9265 | 0108 1362 3467 5023 6417 7736 9016 |
| 0570 2428 4011 5854 7075 8622 9319 | 0139 1895 3547 5094 6542 7750 9146 |
| 0727 2482 4023 5894 7076 8637 9402 | 0146 1936 3580 5097 6750 7769 9194 |
| 0730 2664 4030 6060 7274 8705 9493 | 0266 1999 3694 5098 6891 7789 9271 |
| 1174 2686 4081 6067 7290 8713 9503 | 0364 2066 3712 5406 6897 7883 9299 |
| 1289 2701 4635 6105 7430 8767 9589 | 0535 2198 3755 5423 6920 7932 9542 |
| 1335 2730 4724 6324 7631 8782 9728 | 0549 2251 3796 5424 6921 7963 9766 |
| 1378 2760 4905 6332 7639 8892 9953 | 0557 2339 3991 5441 7049 7983 9940 |
| 1394 3086 4917 6549 7708 8926 | 0723 2491 4022 5576 7233 8237 |
| 1526 3221 5233 6554 7710 8975 | 0769 2651 4109 5577 7386 8594 |
| 1932 3454 5447 6704 7822 9100 | 0780 2715 4417 5803 7530 8653 |
| 1937 3679 5492 6731 8079 9109 | 0987 2902 4657 5892 7578 8718 |
| 1984 3770 5514 6739 8294 9119 | 1228 3016 4679 6216 7632 8720 |

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:16/09/23

| DAY - NALLANERAM SERIES Dr No:204 | DAY - MANI SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 782925 | 1st Prize Rs.50000/- 396870 |
| 2nd Prize Rs.7000/- 56393 | 2nd Prize Rs.7000/- 35101 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28690 33558 60571 73217 73803 | 00231 09262 25222 38511 53660 |
| 73978 76446 79243 82661 98010 | 61678 72034 78165 80845 88506 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0045 0866 3291 3532 3559 3693 5931 | 0086 0131 0546 2055 3332 4369 4605 |
| 6738 6907 9541 | 6025 8171 9074 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0279 0336 1997 2045 3476 4642 5073 | 1917 2078 2183 2251 7492 7606 7716 |
| 5738 5948 9734 | 8549 8612 9948 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0046 2139 3760 5304 6268 7453 8929 | 0111 2212 3762 4993 6723 8071 8956 |
| 0160 2195 4010 5370 6445 7508 9164 | 0202 2257 4010 5080 6821 8083 9068 |
| 0178 2275 4112 5375 6570 7528 9327 | 0223 2286 4045 5293 6950 8123 9093 |
| 0367 2448 4150 5393 6649 7610 9402 | 0230 2412 4154 5296 6999 8222 9147 |
| 0441 2733 4165 5438 6659 7617 9759 | 0375 2424 4269 5367 7015 8274 9499 |
| 0535 2815 4230 5606 6785 7642 9795 | 0691 2541 4279 5664 7173 8397 9627 |
| 0593 2816 4419 5619 6853 7658 9835 | 0908 2559 4416 5726 7238 8399 9655 |
| 0608 2821 4503 5699 6874 7706 9860 | 1341 2905 4458 5849 7632 8453 9916 |
| 0828 2959 4543 5701 6932 7749 9904 | 1406 2938 4482 5872 7718 8522 9949 |
| 0924 3175 4822 5757 6975 8013 9913 | 1489 2958 4692 6049 7737 8536 9985 |
| 1402 3306 5065 5902 6996 8140 | 1667 3284 4811 6077 7803 8645 |
| 1832 3506 5132 5904 6998 8218 | 1689 3317 4828 6168 7811 8760 |
| 1891 3721 5152 6000 7019 8234 | 1782 3522 4843 6200 7864 8811 |
| 1980 3740 5186 6057 7057 8430 | 2094 3609 4875 6390 7879 8833 |
| 2059 3756 5231 6193 7141 8646 | 2170 3616 4899 6407 7945 8875 |

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:16/09/23

| DAY - KUMARAN SERIES Dr No:204 | DAY - VISHNU SERIES Dr No:204 |
|---|---|
| 1st Prize Rs.50000/- 172207 | 1st Prize Rs.50000/- 843418 |
| 2nd Prize Rs.7000/- 79309 | 2nd Prize Rs.7000/- 65532 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10546 58186 61985 63034 63615 | 12862 20844 26876 27669 27870 |
| 65812 74191 85611 89634 96134 | 58937 59578 62966 72454 88047 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2747 3152 4406 5087 5658 5928 6480 | 0896 1602 1604 3504 4054 6538 7419 |
| 7201 7375 7630 | 8026 8993 9077 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0285 1349 1735 1873 3180 3851 3874 | 0798 2080 3288 3907 4141 4339 4378 |
| 4504 6330 6599 | 5939 8133 9109 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0080 1337 2804 4364 6086 7221 9545 | 0017 1334 3486 4641 6102 7183 9094 |
| 0102 1387 2940 4399 6161 7295 9550 | 0176 1418 3522 4686 6153 7644 9096 |
| 0156 1391 2949 4583 6248 7720 9564 | 0232 1659 3542 4698 6327 7697 9198 |
| 0299 1496 3043 4597 6357 7730 9697 | 0495 1772 3565 4832 6375 7736 9207 |
| 0438 1629 3157 4829 6566 8034 9791 | 0561 1942 3664 4991 6417 7780 9344 |
| 0832 1793 3232 4846 6613 8354 9808 | 0716 2033 3671 5306 6447 8097 9514 |
| 0897 1965 3350 5034 6665 8589 9852 | 0818 2129 3672 5334 6492 8198 9565 |
| 0954 2113 3478 5072 6831 8939 9865 | 0880 2201 3746 5466 6524 8204 9858 |
| 0984 2127 3705 5392 6873 8973 9890 | 0981 2390 3835 5602 6551 8399 9871 |
| 1006 2159 3739 5529 6881 9002 9984 | 1058 2396 3850 5799 6678 8472 9964 |
| 1155 2162 3864 5637 7044 9071 | 1062 2402 4097 5831 6814 8483 |
| 1211 2189 3912 5663 7057 9110 | 1130 2514 4360 5841 6986 8568 |
| 1245 2277 3933 5685 7172 9300 | 1193 2516 4399 6041 7009 8680 |
| 1278 2704 4010 5952 7207 9392 | 1233 2939 4494 6068 7017 8753 |
| 1327 2777 4084 5962 7214 9418 | 1270 3449 4598 6099 7126 8897 |

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:16/09/23

| SWARNALAXMI SERIES Dr No:204 | DAY - LION SERIES Dr No:63 |
|---|---|
| 1st Prize Rs.50000/- 153142 | 1st Prize Rs.50000/- 417134 |
| 2nd Prize Rs.7000/- 75789 | 2nd Prize Rs.7000/- 52973 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18224 29266 31321 31948 42723 | 17566 28287 28935 39521 41770 |
| 53409 64528 75406 86524 97306 | 63404 74595 85258 85556 96487 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0756 1543 2416 3732 5079 6917 7545 | 0133 1312 2623 3001 4116 4170 5612 |
| 7790 8251 8947 | 5898 7529 9975 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0365 0604 1457 4200 4343 4995 5155 | 1046 1499 2669 2777 4574 6758 6778 |
| 5681 8612 9068 | 7211 7785 8612 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1799 3743 5850 6711 7623 8556 | 0042 1297 3030 4073 6229 6834 8316 |
| 0379 1967 3774 5957 6743 7668 8837 | 0180 1311 3041 4147 6285 6919 8324 |
| 0383 2025 3824 6118 6887 7782 8908 | 0190 1533 3121 4191 6298 6960 8655 |
| 0392 2337 3837 6124 6936 7874 9033 | 0201 1565 3187 4382 6327 7003 8698 |
| 0451 2383 4171 6138 7106 8037 9105 | 0416 1744 3266 4593 6371 7045 8906 |
| 0457 2510 4229 6241 7168 8051 9172 | 0528 1821 3287 4696 6405 7140 9369 |
| 0639 2550 4385 6246 7201 8059 9355 | 0541 1857 3423 4739 6457 7141 9541 |
| 0707 2630 4387 6435 7285 8109 9364 | 0655 1977 3431 4755 6458 7187 9664 |
| 0882 2980 4517 6439 7408 8225 9542 | 0681 2008 3550 4771 6528 7497 9667 |
| 1062 3137 4731 6533 7411 8329 9802 | 0768 2538 3560 4816 6562 7635 9723 |
| 1091 3195 4826 6574 7443 8400 | 0893 2897 3624 4898 6578 7640 |
| 1233 3428 5036 6627 7474 8407 | 1079 2901 3665 5084 6706 7767 |
| 1303 3540 5088 6648 7554 8489 | 1190 2928 3695 5141 6771 7968 |
| 1438 3549 5097 6684 7565 8514 | 1261 2988 3747 5225 6790 7976 |
| 1621 3675 5224 6697 7602 8541 | 1276 3012 3910 5710 6828 7980 |

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-9-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 229 పేజీలు : 10+4 వెల : 8.00

भारत सरकार



విశ్వకర్మ జయంతి సందర్భంలో హృదయపూర్వక శుభాకాంక్షలు

## నవభారతావనిలో విశ్వకర్మల నిపుణతలకు గౌరవ సత్కారం

# PM విశ్వకర్మ

## ఆవిష్కరణోత్సవం

## గౌ॥ నరేంద్ర మోదీ, భారత ప్రధానిచే

17వ సెప్టెంబరు, 2023 ఉ॥ 11.30 గం॥లకు యశోభూమి, ద్వారక, న్యూఢిల్లీ

### పథకం యొక్క ప్రయోజనాలు

- విశ్వకర్మ సోదరులు మరియు సోదరీమణులకు రూ.3 లక్షల వరకు కొలేటరల్ ఉచిత రుణ సౌకర్యం
- రూ.15,000 వరకు టూల్ కిట్
- నైపుణ్యాభివృద్ధికి శిక్షణ మరియు ప్రతీ రోజు రూ.500 స్టైపండ్
- పూర్తి ఉత్పత్తులకు నాణ్యతా ధృవీకరణ, బ్రాండింగ్ మరియు వ్యాపార ప్రకటనల వంటి అంశాల మార్కెటింగ్ సహాయం

18 రకాల సంప్రదాయ హస్తకళా నిపుణులు మరియు వివిధ వృత్తి పనుల నిపుణులకు ప్రయోజనాలు కలుగుతాయి




వడ్రంగి | పడవ తయారీదారులు | రక్షణ కవచ తయారీలు | కమ్మరి | గంపలు/చాపలు/చీపుళ్లు తయారీ | నార అల్లికదారులు |
బొమ్మలు & ఆట వస్తువులు తయారీ(సంప్రదాయమైనవి) | కంసాలి | కుమ్మరి | చెప్పులు కుట్టేవారు | పాదరక్షలు/చర్మ కళాకారులు | సుత్తి, సమ్మెట మరియు టూల్ కిట్ తయారీదారులు|
శిల్పులు (శిలలపై చెక్కేవారు) | రాళ్లు కొట్టేవారు | తాపీ పనివారు | మంగలి పనివారు | పుష్పహారాల తయారీవారు | రజకులు | వస్త్రాల కుట్టుపనివారు
| చేపల వలల తయారీవారు |

CBC 25101/13/0002/2324

DD న్యూస్‌పై కార్యక్రమం లైవ్ టెలికాస్ట్ వీక్షించండి

# తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన సెప్టెంబర్ 17


కొత్త ఆయుధాలైతే వచ్చాయిగానీ... వాటిని ఎలా వాడాలో నిజాం సైన్యానికి తెలియ లేదు. శిక్షణ ఇచ్చే సమయంకూడా లేకపోయింది. అప్పటికే భారత సైన్యం ముప్పేట దూసుకు రావటం వల్ల నిజాం సైన్యంస్వల్ప ప్రతిఘట నతో లొంగిపోయింది. 1948 ఆగస్టు 9నటైమ్స్ ఆఫ్ లండన్‌లో వచ్చిన వార్త ప్రకారం హైదరా బాద్ నిజాం రాజు 40వేల సైన్యాన్ని, ఆయు ధాలను సమకూర్చుకుంది. దీంతో నిజాంపై భారత ప్రభుత్వం సైనిక చర్యకుదిగింది. కేంద్ర ప్రభుత్వం నడుం కట్టింది. 1948 సెప్టెంబర్ 13న హైదరాబాద్‌పై పోలీస్ చర్య మొదలైంది. దీనికి ఆపరేషన్ పోలో అని పేరు పెట్టారు. గోడ్డాన్ ప్లాన్ అని కూడా అంటారు. మేజర్ జనరల్ జెఎన్ చౌదరి నాయ కత్వంలో భారత సైన్యం మూడు వైపులనుంచి హైదరాబాద్‌ను ముట్టడించింది. 1948 సెప్టెంబర్ 17న నిజాం



లొంగిపోయాడు. పోలీసు చర్య ఐదు రోజుల్లో ముగిసింది. 1373 మంది రజాకార్లు హతమ య్యారు. మరో 1911 మంది బందీలుగా పట్టు బడ్డారు. హైదరాబాద్ సైన్యంలో 807 మంది చనిపోగా, 1647 మంది పట్టుబట్టారు. భారత సైన్యం10మందిసైనికులను కోల్పోయింది. రజా కార్ల నాయకుడు ఖాసింరజ్వీ అరెస్ట్ అయ్యారు. తర్వాత కొన్నాళ్లు భారతదేశంలో జైలు జీవితం గడిపి, విడుదలయ్యాక పాకిస్థాన్‌వెళ్లి స్థిరపడ్డారు. కొన్నాళ్లకుఅక్కడే అనామకుడిలా మరణించాడు. సెప్టెంబర్ 23న భద్రతాసమితిలో తనఫిర్యాదు ను నిజాం ఉపసంహరించుకున్నాడు. హైదరా బాద్ భారతదేశంలో విలీనం అయినట్లుగా ప్రక టించాడు. మేజర్ జనరల్ జెఎన్‌చౌదరి హైదరా బాద్ సైనిక గవర్నరుగా బాధ్యతలు స్వీకరించి, 1949 చివరి వరకు ఆ పదవిలో ఉన్నాడు.

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

సెప్టెంబర్ 17... తెలంగాణ చరిత్ర కీలక మలుపు తిరి గిన రోజు. శతాబ్దాల బానిస సంకెళ్లను తుంచేసిన ఉద్విగ్న సందర్భం. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడాది అయినా ఇంకా స్వేచ్ఛ కోసం ఎదురుచూస్తున్న జాతి చేసిన పోరాటం ఫలించిన క్షణం. రాజరికం పరిసమాప్తమై ప్రజాస్వామ్యం పరిఢవిల్లిన అద్భుత పరిణామం. సెప్టెంబర్ 17 తెలంగాణ సమాజం నిజాం కబంధ హస్తాల నుంచి విమోచన పొందిన రోజు. ఇదే సమయంలో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిన రోజు కూడా. 1948 సెప్టెంబర్ 17న పోలీస్ చర్యతో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయాడు. దీంతో స్వతంత్ర రాజ్యంగా ఉన్న తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనమైంది. హైదరాబాద్ రాష్ట్రానికి కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలకు సెప్టెంబర్ 17న స్వాతంత్ర్యం వచ్చింది. కాగా, సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచనమా... విలీనమా లేక విద్రోహమా అన్న దానిపై ఇప్పటికీ ఏకాభిప్రాయం లేదు. ఒక్కో రాజకీయ పార్టీ దీన్ని ఒక్కోలా అభివర్ణిస్తున్నాయి. బిజెపి దీన్ని విమోచన దినంగా పాటిస్తుంటే, కాంగ్రెస్ విలీనదినంగా, కమ్యూనిస్టులు విద్రోహం దినగా పాటిస్తున్నారు. రాష్ట్రంలోని అధికార బిఆర్‌ఎస్ దీనిని జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తూ అధికారికంగా జాతీయ జెండాలను ఎగురవేస్తోంది. ఎంఐఎం కూడా జాతీయ సమైక్యదినంగా పాటిస్తూ హైదరా బాద్‌లో ర్యాలీలు నిర్వహించేందుకు సన్నద్ధమైంది. ఈ చరిత్ర ను ఎవరి కోణంలో వారు విశ్లేషిస్తున్నారు. రాజకీయ పార్టీలు ఒక్కో వైఖరి అవలంభిస్తున్నాయి. బిజెపి తొలి నుంచి ఇది విమోచనా దినోత్సవమేనని చెబుతోంది. కొంతమంది కమ్యూ నిస్టులు అతివాద దృక్పథంతో చరిత్రను వామపక్ష పక్షపాత సైద్ధాంతిక ధోరణికి అనుకూలంగా వక్రీకరించాలని ఆరోపి స్తోంది. కమ్యూనిస్టు పార్టీలు ఇప్పటికే అది విద్రోహ దినమే అని వాదిస్తున్నాయి. దేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం కోసం పోరాటం చేసింది కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు స్పష్టం చేశారు. పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని బిజెపి చరిత్రను వక్రీకరిస్తోందని విమర్శించారు. ఇక కాంగ్రెస్, టిజెఎస్ తదితర పార్టీలు మధ్యేమార్గంగా దీన్ని విలీన దినోత్సవంగా పాటిస్తు న్నాయి. అధికార బిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక మొదట్లో సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగానే పార్టీ పరంగా జరి పింది. ఉద్యమ కాలంలో కూడా సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా జరిపింది. అంతకు ముందు ఓ సందర్భంలో విమోచనా దినోత్సవంగా జరుపుతామని కెసిఆర్ ప్రకటిం చారు, కానీ జేఏసీ చర్చల ఫలితంగా విలీనం అనే స్టాండ్ తీసుకున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి బిఆర్‌ఎస్



ప్రభుత్వం సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్యతా దినోత్స వంగా నిర్వహిస్తోంది. హైదరాబాద్ స్టేట్ భారత యూనియన్ లో కలిసిన సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ జాతీయ సమై క్యతా దినంగా పాటించాలని ఈ సారి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్స్ లో నిర్వహించే వేడుకల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. జిల్లా కేంద్రాల్లోకూడా అదే రోజు ఉదయం 9 గంటలకు ఈ వేడుకలను నిర్వహించ నున్నారు. జిల్లా కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ చీఫ్ విప్‌లు, విప్‌లు జాతీయ జెండాలను ఎగురవేయనున్నారు. ఈ కార్యక్ర మానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 1948 సెప్టెంబర్ 17న సువిశాల దేశంలో.తెలంగాణ అంతర్భాగంగా మారిన రోజు అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ గుర్తు చేశారు. రాచరిక పాలన పరిపాలన నుంచి ప్రజాస్వామిక దశలోకి పరివర్తన చెందిన రోజు అని అన్నారు. జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచే సెప్టెంబర్ 17ను సైతం వక్రీకరించి తమ సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవాలనే ఎత్తుగడలను విచ్ఛిన్నకర శక్తులు పాల్పడు తున్నాయని ఆయన ఆరోపించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రెండోసారి నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన వేడులకు సికిం ద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్ సిద్ధ మైంది. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హాజరై మువ్వ న్నెల జెండాను ఎగురవేయ నున్నారు. గతేడాది మొదటి సారి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభు త్వం తరపున అధికారికంగా నిర్వహించిన విషయం తెలి సిందే. సెప్టెంబర్ 17న వచ్చిందంటే చాలు హైదరాబాద్ విమోచనం, విలీనాల వాదన తెరపైకి వస్తుంది. హైదరాబాద్‌ను 13 నెలలపాటు స్వతంత్ర్య భారత్‌లో కలప కుండా ఉంచిన నిజాం రాజు... ఈ ఏడా దంతా ఏం చేశాడు? 1947 ఆగస్టు 15 నుంచి 1948 సెప్టెంబర్ మధ్యం ఏం జరిగింది? అనేది ఆసక్తికరమైన అంశం. ఆపరేషన్ పోలో, ఆపరేషన్ క్యాటర్ పిల్లర్ హైదరా బాద్ సంస్థాన్ని భారత్‌లో విలీనం చేయటానికి భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్‌కు పెట్టిన పేర్లివి. సరిగ్గా 109 గంటల్లో భారత సేన విజయం సాధించింది. అయితే మైదానంలో పోరు కంటే కూడా తెరవెనుక తీవ్రమైన దౌత్య యుద్ధమే జరిగింది. భారత్ చకచకా పావులు కదపకపోయుంటే ఆపరేషన్ పోలో కాస్త సుదీర్ఘంగా సాగేదే! విలైతే హైదరాబాద్‌ను స్వతంత్ర దేశంగా ఉంచటం, లేదంటే పాకిస్థాన్‌లో కలపాలనే ఉద్దేశంతో నిజాంరాజు ఉస్మాన్ మీర్ అలీఖాన్-7 ఎత్తులు వేశారు. బ్రిటీష్ ప్రభుత్వంతో ఉన్నట్లే భారత ప్రభుత్వంతో కూడా యథాతథ స్థితి కొనసాగించేలా ఒప్పందానికి సిద్ధమయ్యాడు. బ్రిటీష్ సైన్యాలు హైదరాబాద్‌లో ఉన్నట్లే భారత సైన్యం హైద రాబాద్‌లో ఉండేందుకు దీనివల్ల వీలవుతుంది. కానీ దీన్ని మజ్లిస్ ఎ ఇత్తెహాదుల్ ముస్లిమీన్(ఇత్తెహాద్), రజాకార్ల అధినేత ఖాసీం రజ్వీ వ్యతిరేకించారు. నిజాం నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళన చేశారు. ఒకరకంగా నిజాంపై రజ్వీ తిరుగుబాటు చేసినంత పని చేశాడు. దీంతో ఒత్తిడికి తలొగ్గిన నిజాం-హైదరాబాద్‌లో భారత సైన్యం ఉండకుండా షరతు విధించి 1947 నవంబర్ 29న భారత గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్‌తో స్టాండ్‌స్టిల్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం ఏడాది పాటు విదేశాంగ, రక్షణ, కమ్యూనికేషన్ వ్యవహారాల్లో తప్పిస్తే హైదరాబాద్‌పై నిజాంకే పూర్తి అధికారాలు ఉంటాయి. ఒప్పందాన్ని నిజాం వెంటనే ఉల్లంఘిం చటం మొదలెట్టాడు. భారత్‌తో సుదీర్ఘ యుద్ధానికి వ్యూహాలు రచించాడు. భారీ స్థాయిలో అయుధాలు సమకూర్చుకోవటా నికి సిద్ధమయ్యాడు. ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జర్మనీ ఇలా అన్ని దేశాలను సంప్రదిం చటం మొదలెట్టాడు. ఇందుకోసం పాకిస్థాన్ ను మధ్యవర్తిగా వాడుకున్నాడు. పాక్‌కు రహస్యంగా కోటీ 50లక్షల పౌండ్ల రుణం ఇచ్చాడు. దీంతో నిజాం తరఫున ఆయుధాల కొనుగోలుకు పాకిస్తాన్ రంగంలోకి దిగింది. 6 లక్షల రైఫిళ్లు, అంతే సంఖ్యలో రివాల్వర్లు, 3లక్షల లైట్ అండ్ హెవీ మెషీన్‌గన్లు ఫ్రాన్స్ నుంచి ఆర్డర్‌చేసింది. ఇవన్నీ హైదరాబాద్ కోసమనే విషయం కామన్వెల్త్ రిలేషన్స్ ఆఫీస్(సీఆర్‌ఓ), యుకే విదేశాంగ శాఖ ద్వారా లండన్‌లో భారత హైకమిషనర్ కృష్ణ మీనన్‌కు తెలిసింది. దీంతో భారత్ దౌత్యపరంగా ఆయా దేశాలపై ఒత్తిడి పెంచి అడ్డుకుంది. చేసేదేమీ లేక నిజాం ఆయుధ వేటలో మరోమార్గం వెతుక్కున్నాడు. అదే ఆస్ట్రే లియా ఏజెంట్ సిడ్నీకాటన్ సాయం. అతనికి పలు దేశాల ప్రభుత్వాలతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. కాటన్‌ను హైదరాబాద్‌కు పిలిపించి తనకు కావాల్సిన ఆయుధాల జాబితా ఇచ్చాడు నిజాం. భారత్ ఎంత అడ్డుకున్నా 1948 ఆగస్టు కల్లా పూర్తిగా కాకున్నా కొన్ని ఆధునిక ఆయుధాలు హైదరాబాద్‌కు వచ్చాయి. ●

# మరో మణిపూర్!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

మరాఠా కోటా ఆందోళనలు మహారాష్ట్రలో మంటలు పుట్టిస్తున్నాయి. ఒక వంక మణిపూర్ దేశమంతా ఆందోళన కలిగిస్తుంటే, ఇప్పుడు మరాఠాలు కూడా అదేదారిలో వెళ్తూ సంచలనం సృష్టిస్తున్నారు. ఒబిసి కోటా కింద రిజర్వేషన్లు కావాలనే ఆందోళనలు నిజానికి చాలా రాష్ట్రాలలోనే సాగు తున్నా, మహారాష్ట్రలో మరాఠాలు సాగి స్తున్న ఉద్యమాలు మరికొంచెం భిన్నం గా కనిపిస్తాయి. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిం చాలంటూ కొద్దివారాలుగా మరాఠాలు సాగిస్తున్న ఆందోళనలు ఉధృతరూపం దాల్చడంతో చివరికి పోలీ సులు లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం చేసే దాకా పరిస్థితి వెళ్లింది. ముఖ్యంగా మనోజ్ జరాంగే అనే యువనేత మూడు వారాలుగా ఆమరణ నిరాహార దీక్ష చేయడం మహారాష్ట్రలోనే గాక దేశవ్యాప్తంగా సంచల నం సృష్టించింది. జాల్నా జిల్లాలోని ఒక గ్రామంలో అతడు ప్రారంభించిన దీక్షకు మొదటఅంతగా మద్దతు లభించకపోయినా, తరువాత రాజకీయ నేతలు తరలి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా కూడా వార్తల్లో భాగమైంది. కాంగ్రెస్, ఎన్సీపి (శరద్‌పవార్) శివసేన (యుబిటి), ఎంఎన్ ఎస్, మరాఠా క్రాంతి మోర్చా, మరికొన్ని పార్టీలు మద్దతు ప్రకటించడంతో ఆందోళన రాజకీయ రంగు పులుముకోంది. మరాఠా కోటా లక్ష్యంగా మనోజ్‌జరాంగే ఉద్యమాన్ని ఉధృతం చేయడంతో మరికొన్ని ప్రాంతాలలో కొందరురాజకీయ నాయకులు కూడా నిరాహారదీక్షలు ప్రారంభించారు. దీనితో ఆందోళన కొత్త టర్న్ తిరిగింది. కొన్ని చోట్ల హింసాత్మకంగా కూడా మారింది. శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం కావడంతో ముఖ్యమంత్రి షిండే స్వయంగా రెండు, మూడుసార్లు విజ్ఞప్తులు చేసి ఆందోళన విరమించవల సిందిగా జరాంగేను కోరారు. ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి హామీఇస్తే తప్ప ఆందోళన విరమించబోనని జరాంగే మొండిపట్టు పట్టడంతో చివరికిముఖ్యమంత్రి గత గురువారం(14, సెప్టెంబర్)జాల్నాకు వెళ్లి సాధ్యమైనంత త్వరగా సమ స్యను పరిష్కరిస్తామంటూ హామీతోజరాంగే అప్పటికి ఆందోళన విరమిస్తున్నట్లు ప్రకటించినా, మరాఠా క్రాంతి మోర్చామాత్రం ఆందోళన విరమించబోమం టూ ప్రకటించింది. మిగిలిన నాయకులతో కూడా ముఖ్యమంత్రి చర్చలు జరపాలనీ, జరాంగేకు ఇచ్చిన హామీ సరిపోదనీ మోర్చా నేతలు ప్రకటించడంతో ఎక్కడి సమస్య అక్కడే మిగిలింది. తమ డిమాండ్లను 30రోజుల్లోగా నెరవేర్చాలని జరాంగే పెట్టిన షరతు తో కూడా మోర్చానేతలు విభేదించారు. అంతగడువు పెడితే ఆందోళన నీరుగారుతుందనీ, అందువల్ల తక్షణ పరిష్కారానికిగాను ముఖ్యమంత్రి తమతో కూడా చర్చ లు జరపాలనీ వారు డిమాండ్ చేస్తున్నారు.



జరాంగే పాటిల్

అఖిల భారత మరాఠా మహాసంఘ్ గత సోమ వారం నాగ్‌పూర్‌లో ఒక సమావేశం నిర్వహించి తమవర్గానికి న్యాయంగా రావలసిన కోటా లభించే దాకా ఉద్యమం ఆగదని స్పష్టంచేసింది. మహాసంఘ్ కు అధ్యక్షుడుగా ఉన్న దిలీప్ జగ్‌తప్ మరో షరతు పెడుతూ, సాధారణ ఎన్నికల్లో తమ మద్దతు లభించా లంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కోటాసమస్య పరిష్కరించాలని ప్రకటించారు. జరాంగే ఆందోళన విరమించినా, తాము విరమించేదిలేదని కూడా ఆయన హెచ్చరించారు. దీనితో షిండేకుకోటా తలనొప్పిమరింత అధికమైంది. మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలలో మరాఠాలు గణనీయమైన సంఖ్యలో 30శాతం ఉండ డం వల్లనే వారు ఈకోటా ఆందోళన ప్రారంభించినట్లు కనిపిస్తుంది. అయితే మరాఠాలను ఒబిసి కేటగిరిలోకి చేర్చాలని వారు డిమాండ్ చేయడం మరికొన్నివర్గాల్లో వ్యతిరేకతనుపెంచుతోంది. ఒబిసి వర్గాలకు ఎలాంటి అన్యాయం జరగకుండా మరాఠాలకు కూడా న్యాయం జరిగేలా తాము చర్యలు తీసుకొంటామని ఉపముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఒక ప్రకటన చేసినా వారు శాంతించలేదనే అనిపిస్తోంది. తమకు కన్బీకుల సర్టిఫి కెట్ ఇచ్చినట్లయితే ఒబిసి కేటగిరిలోకివస్తామనీ, అందు వల్ల ఇకనుంచి అందరికి ఆసర్టిఫికెట్లు ఇవ్వాలనీ మహా సంఘ్‌చేసిన డిమాండ్‌ను ప్రభుత్వం ఇంతవరకు అంగీ కరించకపోవడంతో అదికూడా ఆందోళన ఉధృతంకావ డంతో అప్పటి పృథ్వీరాజ్‌చౌహాన్ ప్రభుత్వం మరాఠా లకు 16శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది. నారాయణ్‌రాణే కమిటీ సిఫారసుల మేరకు పృథ్వీరాజ్ ప్రభుత్వం ఈచర్యతీసుకొన్నా, మరాఠాలలో ఆ ఆనందం ఎక్కువకాలం కనిపించలేకపోయింది. తర్వాత కొందరు సుప్రీంకోర్టుకు అప్పీలు చేయడంతో, 50శాతం రిజర్వేషన్ల కింద మరాఠాలకు ప్రత్యేకకోటా ఇచ్చేఅవకాశం లేదని కోర్టుస్పష్టంచేసింది. పైగా మరా ఠాల జనాభాలెక్కలు కూడా తప్పులతడకగా కనిపిం చాయనీ, అందువల్ల 16శాతం రిజర్వేషన్లు అమలు చేయరాదనీ సుప్రీంకోర్టు తీర్పుచెప్పింది. అలా ఆరిజర్వే షన్లు అప్పటితో ఆగిపోయాయి. ఉద్యోగావకాశాలలో 13శాతం, విద్యారంగంలో 12శాతానికి రిజర్వేషన్లు తగ్గిస్తూ బాంబేహైకోర్టు తర్వాత చెప్పిన తీర్పు కూడా ఆచరణలో విఫలమైంది. ఆ కారణం వల్లనే జరాంగే పాటిల్ నాయకత్వంలో మళ్లీకోటా ఆందోళన ఉధృత మైందిగాని, నాయకులలో ఏకాభిప్రాయం లేకపోవడం తో ఇదికూడా నీరుగారు తోందనే చెప్పాలి. విదర్భ, ఉత్తర మహారాష్ట్ర ప్రాంతాలలో వ్యవసాయదారులలో కున్బీకులం వారుఎక్కువ కావడంతో తమను వారిలో చేర్చాలనికూడా మరాఠాలు డిమాండ్‌చేస్తున్నారు. ఒబిసి కేటగిరిలోకి తెస్తేనే తమకు న్యాయం జరుగుతుందని కూడావారు అంటున్నారు. ఆందోళనలు మరింతఉధృత మైతే మహారాష్ట్ర మరోమణిపూర్ కాగలదనికూడావారు హెచ్చరిస్తున్నారు. అందుకేషిండే ప్రభుత్వం ఆలస్యం చేయకుండా మరాఠాల కోటా సమ స్యను వీలైనంత త్వరగా పరిష్కరించడం అవసరం. ప్రత్యేకవెనుకబడిన తరగతివర్గంలో తమనుచేర్చాలనే వారిడిమాండ్ సము చితమనే అనిపిస్తుంది. కేంద్రప్రభుత్వం కూడా ఈ అంశాన్ని తక్షణ సమస్యగా తీసుకొనవలసి ఉంది. ●

# సునాక్‌పైనే టోరీల ఫోకస్

బ్రిటన్

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో అభి వృద్ధిచెందిన అగ్ర రాజ్యంగా కొనసాగు తున్న బ్రిటన్ ఎన్నికలపై ఇపుడు అన్నిదేశాల్లోనూ ఆసక్తి నెలకొంది. 650 మంది సభ్యులున్న హౌస్‌ఆఫ్ కామన్స్ ను ముందుండి నడిపించేందుకు సామర్థ్యం సత్తా ఉన్న నాయకులకోసం కన్సర్వేటివ్స్ పార్టీలో నిరంతరం అన్వే షణ కొనసాగుతూనే ఉంటుంది. మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ అనంతరంబాధ్యతలు చేపట్టిన 43 ఏళ్ల భారత సంతతి నేత రిషిసునాక్ ఇపుడు మరోసారి ప్రధాని పీఠం ఎక్కేందుకు అవసర మైన వ్యూహాన్ని ఇప్పటికే అమలు చేయడం షురూ చేసారు. ఇందుకు సంబంధించి ప్రత్యర్థి లేబర్‌పార్టీ నాయకుడు కైర్ స్టార్మర్‌ను కట్టడిచేసే వ్యూహంపైనే ఇపుడు కన్సర్వేటివ్స్ ఎంపిలు కొత్తవ్యూహాన్ని రూపొం దిస్తున్నారు. ఆర్థికవ్యవస్థను చక్కబరిచే క్రమంలో రిషిసునాక్ తీసుకున్న నిర్ణయాలు, ద్రవ్యోల్బణం కట్టడివంటి వాటిని చూపించడంతోపాటు మరికొన్ని దేశాలతో సునాక్ ఏర్పరుచుకున్న సంబంధాలను కూడా విదేశాంగ విధానం పేరుతో ముందుకు తెస్తున్నారు. అదేక్రమంలో ఇపుడు ప్రతిపక్షపార్టీ నేత కైర్ స్టార్మర్‌ను అవకాశవాదిగా చిత్రీకరించడం, పబ్లిక్ సర్వీసెస్, ఆర్థిక వ్యవస్థలపై టోరీల రికార్డును ప్రతికూలదిశలో చూపించే యత్నాలు చేస్తున్నారు. అలాగే రిషిసునాక్ తీసుకున్న కొన్ని వివాదాస్పద నిర్ణయాలను ఇపుడు తెరపైకి తెచ్చేందుకు లేబర్ పార్టీనేత చూస్తున్నారు. ట్వంటీ20 పట్ల వెనుకంజ, జైలునిధులగురించిన ప్రశ్నలు లేవనెత్తడం, ఉగ్రవాద నిందితుడిపరారీని ప్రధానంగా విమర్శల జాబితాలో లేబర్‌పార్టీ చేర్చుకుంది. అధికార పార్టీపరంగా టోరీ ఎంపిలు ఈ ప్రశ్నలన్నింటినీ తేలిగ్గా కొట్టిపారేస్తున్నా హౌస్‌ఆఫ్‌కామన్స్‌లో స్టార్మర్‌పై చురకలు విసరడంతో టోరీలకు మద్దతు పెరిగింది. అయితే గతనెలనుంచి చూస్తే లేబర్‌పార్టీ నేతకు ప్రచారంలో 20శాతం పర పతి పెరిగినట్లుగా ఆపార్టీ చెప్పుకుంటోంది. వచ్చే ఏడాది నవంబరులో జరిగే ఎన్నికల్లో ఎదురయ్యే ఓటమి పవనాలను నివారించడంతోపాటు రానున్న పదేళ్లలో బ్రిటన్‌కు అత్యుత్తమ సమర్థత కలిగిననేతను ప్రధానిగా ఎన్నుకోవాలన్న లక్ష్యాన్ని కన్సర్వేటివ్స్ పార్టీలో ప్రధానంగా వినిపించేలా చేయడంలో సునాక్ సఫలీకృతులయ్యారు. విద్యుత్ వాహనాలకు మారడం, కృత్రిమ మేధ పెరుగుదలవంటి సవాళ్లను అధిగమించి మెరుగైన ఎన్నికల సన్నద్ధతకు ప్రణాళికలు టోరీపార్టీ లోనే రూపొందుతున్నాయి. ట్రెజరీశాఖనుసైతం నిర్వ హిస్తున్న ప్రధాని రిషిసునాక్ రెండేళ్ల పదవీకాలంతో సహ ప్రజాసేవలు ఎలాక్షీణించాయో మరిన్ని రిమైం దర్లను తీసుకువచ్చేవిధంగా కనిపిస్తోంది. 1960లోను,



రిషిసునాక్

1970ల కాలంలో జనా ధరణపొందిన కన్సర్వేటివ్స్ ఇటీవలికాలంలో 100 కంటే ఎక్కువ పాఠశాలలను మూసి వేయాలన్న నిర్ణయం సునాక్‌పై అభియోగాల నమోదుకు లేబర్‌పార్టీకి అస్త్రాలు లభించినట్లయింది. ఎన్నికల సన్నద్ధతకోసం అక్టో బరులోనే కన్సర్వేటివ్స్ పార్టీ శిఖరాగ్ర సమావేశం నిర్వహిస్తోంది. ఆ సదస్సులోనే రిషిసునాక్ సమర్థతను మరింతగాపెంచితే వచ్చే పదేళ్ల పాటు టోరీకి తిరుగే ఉండదన్న సన్నద్ధతతోఉన్నారు. ఇందుకు ప్రతిగా లేబర్ పార్టీకూడా ఇటీవలే తమ శిఖరాగ్రసమావేశాలు నిర్వహించింది. కైర్‌స్టార్మర్ సామర్థ్యాన్ని తిరుగులేనిదిగా అంచనావేసారు. మరో పక్క ఎన్నికల్లో సన్నద్ధతకోసం కన్సర్వేటివ్స్ నుంచి ఎక్కువ పోటీని నివారించే వ్యూహంలో కూడా ఎంపి లున్నారు. ఆదిశగా ఓవైపు ప్రయత్నాలతోపాటు మరో వైపు రిషిసునాక్ చేపట్టిన అత్యుత్తమ కార్యాచరణను కూడా ఈసందర్భంగా ప్రస్తావనకు తీసుకువస్తున్నారు. అంతేకాకుండా రాజకీయ అవకాశవాదాన్ని లేబర్‌పార్టీ లో అత్యంత ఎక్కువ నెలకొన్నదని అధికారంకోసం తహతహలాడుతున్నారన్న వాదనను కూడా బలంగా తెరపైకి తెస్తున్నారు. వాస్తవానికి బ్రెగ్జిట్ అమలుకు వచ్చిన తర్వాతనుంచి బ్రిటన్‌లో కన్సర్వేటివ్స్‌కు రాజకీయ సంక్షోభం ఎదురయింది. డేవిడ్‌కేమరూన్, థెరిస్సామే, బోరిస్ జాన్సన్, లిజ్‌ట్రస్ వంటి వారు ప్రధానులుగా పనిచేసి అతి స్వల్పకాలంలోనే తెరమ రుగయ్యారు. వారిపై నెలకొన్న విశ్వాసం సన్నగిల్ల డమే ఇందుకు కారణం. రిషిసునాక్ బాధ్యతలు చేపట్టి నప్పటి నుంచి ఆర్థిక సంస్కరణలవైపు మొగ్గుచూపిం చారు. అంతేకాకుండా ట్రెజరీ మంత్రిగా కూడా పని చేసిన అనుభవంతో కరోనా కాలంలో ఆయన ప్రవేశ పెట్టిన కార్యాచరణ బ్రిటన్‌ప్రజల్లో నమ్మకాన్ని పెంచిం ది. అలాగే ఉక్రెయిన్‌పట్ల బ్రిటన్ అనుసరించిన వైఖరి తోపాటు యుద్ధమోడుతున్న ఆదేశంలోసునాక్ ఆదేశం లో స్వయంగా పర్యటించి ధైర్యాన్ని నింపే చర్యలు చేపట్టారు. అలాగే బ్రెగ్జిట్ అనంతరం బ్రిటన్‌కు సొంత ఆర్థిక విధానం, సొంత వాణిజ్యవిధానం, స్వీయ విదే శాంగ విధానాలు అవలంబించాలి. తొలినాళ్లలో ఒడి దొడుకులకు లోనయిన పౌండ్ ఇపుడిపుడే సర్దుబాటు కువస్తోంది. డాలర్‌తో చెలామణీ క్రమేపీ పటిష్టం అవు తోంది. యూరోకూటమినుంచి వేరుపడినతర్వాత ఇక బ్రిటన్‌కు పౌండ్ ఒక్కటే కరెన్సీగా మారిందనడంలో సందేహంలేదు. వీటికితోడు ఉపాధిని పెంచేందుకు పారిశ్రామికరంగం వృద్ధికి దోహదంచేసే కార్యాచరణలు అమలుకావాల్సి ఉంటుంది. మరీముఖ్యంగా యూరోపి యన్ కూటమి దేశాలతో నెలకొల్పే సంబంధాలు ఇపు డు బ్రిటన్‌కు కీలకం అయ్యాయి. ఆర్థికసంస్కరణల అమలుపట్ల సునాక్ అవలంభించిన వైఖరి విపక్షాలకు అక్కడ మింగుడుపడటంలేదు. ఈకోణంనుంచి చూస్తే పిన్నవయసులోనే ప్రధానిపదవిని చేపట్టిన సునాక్ మరో పదేళ్లపాటు బ్రిటన్ ఆర్థికవ్యవస్థను శక్తివంతం చేయగలరన్న విశ్వాసం కన్సర్వేటివ్స్‌లో ఉంది. అయితే ప్రధాని అభ్యర్థిగా ఎంపికకు సుదీర్ఘ కార్యా చరణ టోరీల్లో ఉంది. ముందు పార్టీపరంగా నెగ్గకు రావడంతోపాటు వచ్చే నవంబరులో జరిగే ఎన్నికల్లో నెగ్గడం అనేది సునాక్‌కు ముందున్న అగ్నిపరీక్ష అని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# జమిలి ఎన్నికలు సాధ్యమేనా?

**టి.శేషు**

భారతదేశం లాంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో అత్యధిక జనాభా కలిగిన దేశంలో లోక్‌సభకి రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు సాధ్య మేనా? ఒకవేళ సాధ్యమైతే వచ్చే లాభనష్టాలు ఏమిటనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుంది. సెప్టెంబర్ 18 నుండి జరగబోయే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో జమిలి ఎన్నికల బిల్లు (ఒకే దేశం ఒకే ఎన్నికల విధానం) ప్రవేశపెడుతున్నారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మరొకసారి జమిలి ఎన్నికలు తెరపైకి వచ్చాయి. 1951 నుండి 1967 వరకు జరిగిన నాలుగు లోక్ సభ ఎన్నికలలో లోక్‌సభకి రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. కానీ 1967తర్వాత కొత్త రాష్ట్రాల ఏర్పాటు కొన్ని రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించడం వలన 1968లో హర్యానా 1969లో బెంగాల్, బీహార్ రాష్ట్రాల శాసనసభలు రద్దు కావడం వలన 1971లో 5వ లోక్‌సభ ఎన్నికల నుండి జమిలి ఎన్నికల ప్రక్రియకు బ్రేక్ పడిందనే చెప్పాలి. తరువాత అనేక సందర్భాలలో జమిలి ఎన్నికల ప్రస్తావన వచ్చినప్పటికీ ఎన్నికల సంస్కరణలపై 1999లో లా కమిషన్ ఇచ్చిన రిపోర్టులో జమిలి ఎన్నికలపై సానుకూలత వ్యక్తం అయినప్పటికీ దేశంలో జమిలి ఎన్నికలు కార్యరూపం దాల్చలేదు. కేంద్రంలో బిజెపి సారథ్యం లోని ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత 2016లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జమిలి ఎన్నికల ప్రతిపాదన తెరపైకి తెచ్చా రు. మరలా బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 2019లో జమిలి ఎన్నికల నిర్వహణపై చర్చించడానికి దేశంలోని రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశా నికి హాజరైన 21 పార్టీలలో తృణమూల్ కాంగ్రెస్ నేషనలిస్ట్ కాంగ్రెస్ సిపిఎం, సిపిఐ కాంగ్రెస్‌లతోపాటు మరికొన్ని ప్రాంతీయ పార్టీలు జమిలి ఎన్నికల ప్రతిపాదనను వ్యతిరేకించాయి. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యా సాధ్యాలపై అధ్యయనం చేయడానికి సూచనలు చేయడానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో ఎనిమిది మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. జమిలి ఎన్నికల నిర్వహణ అంత సులభం కాదనే అభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే ముందుగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయాలి. అలాగే పార్లమెంటు ఉభయసభలలో జమిలి ఎన్ని కల బిల్లు రెండు బై మూడు వంతు సభ్యుల మెజారిటీతో ఆమోదం పొందాలి. అలాగే దేశంలోని సగం రాష్ట్రాలు అంటే 14 రాష్ట్రాలు జమిలి ఎన్నికలకు ఆమోదం తెలపడంతోపాటు భారత రాజ్యాంగంలోని ఐదు ఆర్టికల్స్‌కి 356, 324, 83, 172/1, 83/2 సవరణలు చేయాల్సి ఉంటుంది. 2025 నుండి 2028 వరకు కాల పరి మితి ఉన్న 17 రాష్ట్రాలు తమ కాలపరి మితిని వదులుకోవడానికి సిద్ధపడతాయా? అధికారాన్ని వదులుకోవడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం ఒప్పించగలుగుతుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే బిజెపికి రాజ్యసభలో 38 శాతం బలం మాత్రమే ఉన్నదికాబట్టి జమిలి ఎన్నికల బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందటం అంత తేలికైన విషయం కాదనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. దేశ వ్యాప్తంగా లోక్‌సభ రాష్ట్రాల శాసనసభలకి ఎన్నికలు జరపడానికి 40 లక్షల ఇవిఎంలను సమకూర్చాల్సి ఉంటుంది. ఒకే ఓటర్ లిస్టు తయారు చేయించాలి. అన్నింటికంటే మించి ఒకేసారి ఎన్నికల నిర్వహణకి కేంద్ర బలగాలను సిబ్బందిని సమకూర్చగలు గుతారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. 17వ లోక్‌సభ ఎన్నికలను ఏడు విడతలుగా ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికలను ఎనిమిది విడతలుగా, బెంగాల్ శాసనసభ ఎన్నికలను ఏడు విడతలుగా నిర్వహించిన విషయాన్ని మర్చిపోవద్దు. రాష్ట్రాల శాసనసభ ఎన్నికలనే విడతల వారీగా నిర్వహిస్తుంటే దేశమొత్తం ఒకేసారి ఎన్నికల నిర్వహణ సాధ్యతపైన సందేహాలురాకమానవు.



జమిలి ఎన్నికలను సమర్థించే వారు చేస్తున్న వాదన ఏమిటంటే ఒకేసారి ఎన్నికలను నిర్వహించడం వలన ఎన్నికల నిర్వహణ వ్యయాన్ని తగ్గించవచ్చని అభిప్రాయపడుతున్నారు. 17వ లోక్ సభ ఎన్నికల నిర్వహణ వ్యయం కేవలం 10000 కోట్ల రూపా యలే కానీ బ్యాంకులకు పారిశ్రామికవేత్తలు ఎగవేసిన రుణాలు పది లక్షల కోట్లు. అలాగే ఒక్కొక్క రాష్ట్రాల ఎన్నికల నిర్వహణకు చేస్తున్న వ్యయం 250నుండి 500కోట్ల రూపాయలు మాత్రమే. కాబట్టి ఎన్నికల నిర్వహణ వ్యయాన్ని భారంగా పరిగణించాల్సిన అవసరం లేదు. అదే విధంగా ఎన్నికల కోడ్ వలన ప్రభుత్వాలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించలేకపోతున్నాయనే భావన కూడా వినిపిస్తుంది. ఈ వాదన కూడా సహేతుకమైనది కాదు. ఎందుకంటే కోడ్ కేవలం రెండు నెలలకు మాత్రమే పరిమితం. కోడ్ ఉన్న సందర్భంలో కొత్త పథకాలు ప్రకటించకూడదు. కానీ పాత వాటిని నిరభ్యంతరంగా కొనసాగించవచ్చు. జమిలి ఎన్నికల తర్వాత లోక్‌సభలో కానీ రాష్ట్రాల శాసనసభలో కానీ అధికారపక్షం మెజార్టీ కోల్పోతే ఎన్నికలు నిర్వ హించకుండా ఎలా ఉంటారనే ప్రశ్నకు సరైన సమాధానం రావడం లేదు. కాల పరిమితికి ముందే ప్రభుత్వాలు పడిపోతే ప్రత్యామ్నా యం ఏమిటి అనే ప్రశ్నకు కూడా సరైన సమాధానాలు దొరకటం లేదు. బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎందుకు జమిలి ఎన్ని కల ప్రతిపాదనను ముందుకు తెస్తుంది అనే విషయాలపై కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతు న్నాయి. బిజెపి జమిలి ఎన్నికల వైపు మొగ్గటానికి కర్ణాటక ఎన్నికల ఫలితాలు కూడా ఒక కారణమనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో బిజెపి దారుణమైన ఓటమిని చవిచూసింది. కానీ మోడీ ప్రచారం చేసిన ప్రాంతాలలో ముఖ్యంగా బెంగళూరులో బిజెపి తన బలాన్ని నిలబెట్టుకుంది. కాబట్టి దేశవ్యాప్తంగా మోడీకి సరితూగే బలమైన నాయకులు ప్రతిపక్షంలో కనపడటం లేదు. కాబట్టి మోడీ చరిష్మాను వాడుకొని దేశవ్యాప్తంగా ఒకేసారి జరిగే జమిలి ఎన్నికలలో గెలవాలని బిజెపి రాజకీయ ఎత్తుగడగా కనిపిస్తుంది. అదే విధంగా 28 పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బలపడకముందే జమిలి ఎన్నికలకు వెళ్లాలనేది బిజెపి ప్రయత్నంగా కనిపిస్తుంది. 2024లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ మిజోరం, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, శాసన సభ ఎన్నికలలో ఒక్క రాజస్థాన్‌లో తప్ప మిగతా నాలుగు రాష్ట్రాలలో బిజెపికి ప్రతికూల ఫలితాలు వచ్చే అవకాశం ఉందని జాతీయ సర్వే సంస్థలు చెబుతున్నాయి. కాబట్టి ఆ ప్రతికూల ఫలితాల ప్రభావం లోక్‌సభ ఎన్నికలపై కూడా పడితే బిజెపి మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించే అవకాశం ఉండదు. కాబట్టి బిజెపి జమిలి ఎన్నికల ప్రతిపాదన ముందుకు తెస్తుందనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల అభి ప్రాయాలు వెల్లడికి ఎన్నికలే వేదికలు కాబట్టి జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని సమాఖ్య విధానాన్ని దెబ్బతిస్తాయనే వాదన కూడా తెరపైకి వస్తుంది. జమిలి ఎన్నికల ప్రచారంలో జాతీయ అంశాల నడుమ ప్రాంతీయ అంశాలు మరుగునపడ తాయని ప్రాంతీయ పార్టీలకు నష్టం చేస్తాయని కేంద్రం మరింత బలంగా తయారై రాష్ట్రాల హక్కులు హరించబడుతాయనే వాద నలు కూడా వినపడుతున్నాయి. ఒకేదేశం ఒకే ఎన్నిక భావన వినటానికి బాగున్నప్పటికీ ఆచరణలో భారతదేశం లాంటి ఎక్కువ జనాభా ఉన్న దేశాలకు రాష్ట్రాల సమాఖ్య ఉన్న దేశాలలో సత్ఫ లితాలు ఇవ్వవనే అభిప్రాయం కలుగుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయానికి విలువ ఎక్కువ. ఆ అభిప్రాయం ఎన్నికలలోనే వెల్లడవుతుంది. కాబట్టి జమిలి ఎన్నికల కంటే భారతదేశానికి ఎన్నికల సంస్కరణలు ముఖ్యమనే వాదన కూడా ఉంది. ఎన్ని కలను డబ్బు, మద్యం, కులం, మతం లాంటి ప్రలోభాలే ప్రభా వితం చేస్తున్నాయి. కాబట్టి ఎన్నికలను పారదర్శకంగా నిర్వ హించి మంచి ప్రజాప్రతినిధులను ప్రభుత్వాలను ఎన్నుకోవడం ముఖ్యం. కాబట్టి ముందు ప్రభుత్వం పారదర్శక ఎన్నికల కోసం ఎన్నికల సంస్కరణల కోసం కృషి చేస్తే బాగుంటుందనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. ●

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
WWW.VAARTHA.COM
17-9-2023 ఆదివారం
సంపుటి : 29 సంచిక : 229
పేజీలు : 10+4 వెల : 8.00
హైదరాబాద్
: fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
epaper.vaartha.com

# ‘జమిలి’కి ఒప్పుకోం



శనివారం హైదరాబాద్‌లో జరిగిన సిడబ్ల్యుసి సమావేశంలో ఖర్గే, సోనియా, రాహుల్, వేణుగోపాల్, ఆంటోనీ, అంబికా సోని తదితరులు

**ఒకే దేశం-ఒకే ఎన్నికతో రాష్ట్రహక్కులు హరించడమే**

**తూర్పునుంచి పశ్చిమ దిశగా భారత్ జోడో యాత్ర-2**

**సనాతన ధర్మానికి వ్యతిరేకం కాదు, వివాదాలకు వెళ్లం**

**సిడబ్ల్యుసి నిర్ణయాలను వెల్లడించిన చిదంబరం, జైరామ్ రమేష్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** ‘ఒకే దేశం- ఒకే ఎన్నిక(జమిలి)తో రాష్ట్రాల హక్కుల అణిచివేసి హరించడమే అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి. చిదంబరం తెలిపారు. హైదరాబాద్ సిడబ్ల్యుసి వేదిక నుంచి విలేఖరులతో మాట్లాడుతూ ‘ఒకే దేశం ఒకే ఎన్నిక ’ను కాంగ్రెస్ నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తుందని ఆయన ఖరాఖండిగా చెప్పారు. సమాఖ్య స్ఫూర్తి పై దాడి అని ఆయన అన్నారు. జమిలి ఎన్నికలు ఒక ఎండమావి అని ఆయన సూత్రీకరించారు. ఒకే దేశం ఒకే ఎన్నికల నిర్వహణ కోసం ≫7


నార్లాపూర్ వద్ద స్విచాన్ చేసి నీరు విడుదలైన వెంటనే జలహారతి ఇస్తున్న సిఎం కెసిర్

# బిరబిరా కృష్ణమ్మ

పాలమూరులో ‘జలోత్సవం’

**నా జన్మధన్యమైంది.. మనసు పులకించింది: సిఎం కెసిఆర్**

నార్లాపూర్ వద్ద మహా బాహుబలి మోటార్ స్విచాన్‌చేసి జాతికి అంకితం చేసిన ముఖ్యమంత్రి

## కృష్ణాజలాల్లో మా వాటా తేల్చండి

**ఉమ్మడి పాలమూరులో 20లక్షల ఎకరాలకు నీరందాలి**

**కొల్లాపూర్ సభలో సిఎం కెసిఆర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో / నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:** పాలమూరు బీజేపీ నాయకులకు సిగ్గు,శరం ఉంటే 10ఏండ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు కదా తెలంగాణ నీటి వాటా ఎందుకు తేల్చరో చెప్పాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని కోరాలని, ఢిల్లీల్లో ఉద్యమం చేయాలని సీఎం కే చంద్రశేఖరరావు హితువుపలికారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని నార్లాపూర్ వద్ద మొదటి మోటార్ స్విచ్ ≫7

## ప్రతిపక్షాలపై బిజెపి ప్రతీకారచర్య 7లో

ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే


శనివారం హైదరాబాద్‌లో తుమ్మలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఖర్గే

## తుమ్మలకు కాంగ్రెస్ తీర్థం

**ఏకవాక్యంతో బిఆర్ఎస్‌కు రాజీనామా లేఖ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా రాజకీయాలను శాసించే మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో శనివారం చేరినారు. ఆయన తుమ్మలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీకి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఈ సందర్భగా ఏకవాక్యంలో రాజీనామా లేఖను పంపినారు. ‘ఇన్నాళ్ళు సహకరించినందుకు ధన్యవాదాలు, నా రాజీనామాను ఆమోదంచగలరని బిఆర్ఎస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తుమ్మల నాగేశ్వరావు చేరిక సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దిరామయ్య, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సిఎల్‌పినేత భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


## హైదరాబాద్‌కు అమిత్‌షా రాక

పివి సింధు, బిజెపి నేతల భేటీ 7లో

## టీచర్ల పదోన్నతులపై హైకోర్టు స్టే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్16:** రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయుల పదోన్నతులపై ఈనెల 19 వరకు హైకోర్టు స్టే విధించింది. రంగారెడ్డి జిల్లా ప్రాథమిక సీనియారిటీపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పలువురు స్కూల్ అసిస్టెంట్లు,ఎస్జీటీలు వేసిన పిటీషన్లపై... మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. జీవో 317 ద్వారా ఇతర జిల్లాల టీచర్లను రంగారెడ్డి జిల్లా కేటాయించారని పిటీషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది డి.బాలకిషన్‌రావు వాదించారు.

జిల్లా కేడర్ సంఖ్యకు మించి టీచర్లను కేటాయించారని, దానివల్ల స్థానిక ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతోందని ఆయన హైకోర్టుకు తెలిపారు. ప్రాథమిక సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలకు తగిన సమయం ఇవ్వకుండానే పదోన్నతులకు సిద్దమవుతున్నారని వివరించారు. అయితే అభ్యంతరాలను పరిశీలించిన తర్వాతే తుదిసీనియారిటీ జాబితాను రూపొందిస్తామని ప్రభుత్వం తరఫు న్యాయవాది.. ధర్మాసనానికి విన్నవించారు. తుది సీనియారిటీ ≫7




**నేడు ఆదివారం అనుబంధం బదులుగా వినాయక వ్రతకల్పం ప్రత్యేక సంచిక అందుకోండి**

-సర్క్యులేషన్ మేనేజర్



# కాంగ్రెస్ అగ్రనాయకత్వానికి స్వాగత సందోహం

- కళారూపాల ప్రదర్శనలతో స్వాగతం.. నృత్యం చేసిన ఎమ్మెల్యే సీతక్క
- హైదరాబాద్‌లో బసచేసిన కాంగ్రెస్ అగ్రనాయకత్వం.. 2 రోజులు ఇక్కడే
- సిడబ్ల్యుసి సభ్యుల ముందు భారత్ జోడోయాత్ర చిత్రప్రదర్శన





సభాస్థలి వద్ద భట్టితో కలచాలనం చేస్తున్న రాహుల్‌గాంధీ .. సిడబ్ల్యుసి సమావేశానికి హాజరైన కర్ణాటక సిఎం సిద్దరామయ్య, ప్రియాంకగాంధీ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలలో పాల్గొనేందుకు శనివారం వచ్చిన కాంగ్రెస్ అగ్రనాయకత్వంకు తెలంగాణలో విమానశ్రయం నుంచి మొదలు కొని తాజ్‌కృష్ణా హోటల్ వరకు అపూర్వస్వాగతం లభించింది. సిడబ్ల్యుసి సమావేశాల్లో పాల్గొనేందుకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ శనివారం ఉదయం11.43 నిమిషాలకు ఢిల్లీ విమానశ్రయానికి చేరుకుని హైదరాబాద్‌కు ప్రయాణం అయ్యారు. ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానశ్రయానికి వచ్చిన పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే తో సహా ముఖ్య నేతలను టిపిసిసి అధ్యక్షుడు రేవంతర్‌రెడ్డి పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. రేవంత్ వెంట సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే సీనియర్ నేతలు అగ్రనేతలను సాదరంగా ఆహ్వానించారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి తాజ్‌కృష్ణ వరకు దారిపొడుగునా కాంగ్రెస్ పార్టీ భారీ ప్లెక్సీలు కటౌట్‌లు ఏర్పాటు చేసి స్వాగతం పలికారు, కాంగ్రెస్ జెండాలతో వీధులను అలంకరించారు. తాజ్‌కృష్ణా హోటల్ వద్ద తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా బతుకమ్మ బోనాలు డోల్‌వాయిద్యాలతో స్వాగత కార్యక్రమాలు నిర్వహించారు. గిరిజనలు సోనియా, రాహుల్,ప్రియాంక హోటల్‌లోకి చేరుకోగానే తాజ్‌హోటల్ కారిడార్‌లో గిరిజన సాంప్రదాయాలతో కూడిన నృత్యాలు డోల్ వాయిద్యాలతో కొమ్ములు వూదుతూ సందడి చేశారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క చేసిన నృత్యంను తిలకించి సోనియాగాంధీ, ప్రియాంక, రాహుల్ సంభ్రమాశ్చర్యాలలో మునిగిపోయారు. ముంచెత్తినారు. హోటల్ తాజ్‌కృష్ణలో భారత్‌జోడో యాత్ర చిత్రాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, చత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి భూపేశ్‌భగేల్, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గహ్లోత్ ఉపముఖ్యమంత్రి సచిన్‌పైలట్, సీనియర్ నాయకులు చిదంబరం,వీరప్ప మొయిలీ తాజ్ హోటల్‌కు సిడబ్లుసి సమావేశాల్లో హాజరుకావడానికి వచ్చారు. రెండు రోజుల పాటు ఈ సమావేశాలు జరుగుతాయి. అఃలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో బిఆర్ఎస్ నుంచి రాజీనామా చేసిన మాజీ మంత్రి ఖమ్మం జిల్లా నాయకులు తుమ్మల నాగేశ్వరావు కాంగ్రెస్‌పార్టీలో చేరినారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడి కూడా ఆ కార్యక్రమంలో వున్నారు. శని వారం మధ్యాహ్నం సిడబ్ల్యుసి సభ్యులకు టిపిసిసి ఇచ్చిన విందు అనంతరం సమావేశం మొదలైంది. మణిపూర్ ఘర్షణలు ఇండియా కూటమితో సీట్ల సర్దుబాటు అంశంతో పాటు వివిధ రాష్ట్రాల రాజకీయ సామాజిక పరిస్థితులు చర్చజరుగతున్నది. మల్లి కార్జునఖర్గే సిడబ్ల్యుసి సమావేశాలను ప్రారంభిస్తూ బిజెపి ప్రతిపక్షాలపై ప్రతికారచర్యలకు దిగుతోందని ఆవేదన చెందారు. ఇండియా కూటమి సమావేశాలు విజవంతం కావడంతో బిజెపి కలత చెందుతుందని ఖర్గే అన్నారు.

**జర్నలిస్టులను బ్లాక్ చేయం.. విద్వేషం నింపేవారికి దూరం : సిడబ్ల్యుసి మెంబర్ పవన్‌ఖేర్**

కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామిక విలువలు కలిగిన పార్టీ.. ఏ జర్నలిస్టును బ్లాక్ చేయం అని సిడబ్ల్యుసి మెంబర్ పవన్ ఖేర్ అన్నారు. తాము చేసింది తప్పు అని భావించి సరి దిద్దుకున్నవాళ్లను అక్కున చేర్చుకుంటాం. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కూడా అత్యధికంగా ఉంటుంది. కాంగ్రెస్ అధ్యక్షుడిని కూడా ఎన్నికల ద్వారానే ఎన్ను కుంటుంది. ఇండియా ప్రజలంతా హైదరాబాద్ వైపు చూస్తున్నారని సిడబ్ల్యుసి మెంబర్ పవన్‌ఖేర్ అన్నారు. తాజ్‌కృష్ణా వద్ద సిడబ్ల్యుసి సమావేశానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ తాము ఏ జర్నలిస్టును బ్లాక్ చేయలేదని, విద్వేషం నింపేవాళ్లను దూరం పెట్టాలనుకున్నామని అన్నారు. రాహుల్ పాదయాత్రతో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది. కేంద్రంతో కాంగ్రెస్ ఎలా పోరాడుతోందో ఎమ్మెల్సీ కవితకు తెలియదా? ఆమె ఇంటికి ఎందుకు ఇడి వచ్చింది? అన్ని కుంభకోణాలపై చర్చించేందుకు కవితకు ధైర్యం వుందా అని ఆయన ప్రశ్నించారు.

## కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు

# భారీగా ఏర్పాట్లు

### వారం రోజులుగా కొనసాగుతున్న పనులు

### ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్న టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

### దేదీప్యమానంగా సభావేదిక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్ సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రేస్ పార్టీ అధ్వర్యంలో అదివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో ఈ నెల 17 అదివారం జరిగే కాంగ్రేస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు తెలంగాణ కాంగ్రేస్ కమిటి అధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. వారం రోజులుగా కొనసాగుతున్న సభ ఏర్పాట్లు శనివారం సాయంత్రం వరకు దాదాపుగా పూర్తి చేస్తున్నారు. విద్యుత్ దీపాలు,సభవేదికను అతిభారీగా నిర్మించారు. టిపిసిసి అధ్యక్ష్యుడు ఎప్పటికప్పుడు ఈ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.ముందుగా టిపిసిసి విజయభేరి సభ నగరం లోని జింఖాన మైదానంలో నిర్వహిస్తారని అందరు అనుకున్నప్పటికి కాంగ్రేస్ పార్టీకి జింఖాన పేరెడ్ మైదానంలో అనుమతులు రానందునా స్థానికంగా నగర శివారు ప్రాంతమైన రంగారెడ్డి జిల్లా పరిధిలోని తుక్కుగూడ ఫ్యాబ్ సిటీ పక్కన గల మైదానంలో నిర్వహించడానికి టిపిసిసి నాయకులు నిర్ణయిం చారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సభ స్థలికి కొద్ది దూరంలోనే కాంగ్రేస్ పార్టీ కూడా భారీ మొత్తంలో సభ ఏర్పాట్లు చేస్తుంది. ఈ విజయబేరి సభకు తెలంగాణ వ్యాప్తంగా 10 లక్షల మందిని తరలించడానికి టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి జిల్లా నుంచి లక్ష నుంచి 50 వేల మంది ప్రజలను సమీకరించాలని పార్టీ జిల్లా స్థాయి నాయకత్వానికి దిశ నిర్దేశం చేశారు.తెలంగాణలో అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులతోపాటు నియోజకవర్గాల ఇంచార్జీలకు అదేశాలు జారీచేశారు. స్థానికంగా కొన్ని నియోజకవర్గాలకు ప్రత్యేకంగా ఇంఛార్జీలను కూడ నియమించారు. మండలాలు నియోజకవర్గాల ఇంచార్జీలపై ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయి నాయకులును ప్రత్యేక పరిశీలకులు నియమించి జన సమీకరణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. రాష్ట్ర రాజధాని శివారు ప్రాంతాలైన రంగారెడ్డి, మేడ్చెల్, నల్లొండ, మహబూబ్‌నగర్,వికారాబాద్ జిల్లాల నుంచి భారీగా జనసమీకరణకు శ్రీకారం చుట్టారు.శనివారం జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల పార్టీ అధ్యక్షులతోపాటు సీనియర్ నాయకులు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రేస్ పార్టీ విజయబేరి సభ స్థలికి జిల్లాల వారిగా ఎన్ని గంటలకు వాహనాలు బయలు దేరాలే అనే వాటిపై చర్చలు చేపట్టారు. ప్రజలను తీసుక రావడంతోపాటు తిరిగి ఆయా గ్రామాలకు పట్టణాలకు చేర్చడం వరకు తగిన భద్రత పరంగా కూడా తగిన జాగ్రతలు చేపట్టాలనే అదేశాలను కూడా టిపిసిసి కింది స్థాయి క్యాడర్‌కు సుచనలు చేశారు.ఎక్కడ ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు.ఇప్పటికే రా ష్ట్రకాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాంగ్రేస్ పార్టీ నాయకుడు బట్టి విక్రమార్కతో పాటు ఎఐసిసి నాయకులు కెసి వేణుగోపాలు, రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే.రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ నాయకులు వి మన్మంత్‌రావు, మల్లు రవి, అంజన్‌కుమార్ యాదవ్, మహేశ్వరం నియోజకవర్గం నాయకులు కూడా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.



సభా వేదిక కోసం శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

## విజయభేరి సభతో కెసిఆర్ మైండ్ బ్లాక్ అవుతుంది

### తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

### రాష్ట్ర కాంగ్రెస్ స్టార్ కాంపెయినర్ ఎంపి కోమటిరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** విజయభేరి సభతో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మైండ్ బ్లాక్ అవుతుందని తెలంగాణ కాంగ్రెస్ స్టార్ కాంపైనర్ భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి జోస్యం చెప్పారు.శనివారం కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంటి వద్ద జిట్టాబాలకృష్ణారెడ్డి కాంగ్రె పార్టీలో చేరినారు. అనంతరం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. తుక్కుగూడలో లక్షల మందితో విజయభేరి సభ జరుగుతుందని ఆయన చెప్పారు. ఎన్నికల హామిలను అమలు చేసేది ఒకే ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం రైతులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అన్నారు.

## తరతరాల ఎదురుచూపులు ఫలించాయి

### పాలమూరు ప్రాజెక్టు ప్రారంభంపై మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**దశాబ్దాలుగా సాగునీటి కోసం కలలుగంటున్న పాలమూరు ఉమ్మడి జిల్లా ప్రజల చిరకాల వాంఛ సాకారం అయిందని మంత్రి కెటిఆర్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద నిర్మించిన పాలమూరు ప్రాజెక్టును సిఎంకెసిఆర్ ప్రారంభిం చారు. ఈ ఈ నేపథ్యంలో మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. తరతరాల ఎదురు చూపులు ఫలించే వేళ, పల్లేర్లు మొలిచిన పాలమూరులో పాలమను రగల జలహేల, వలసల వలపోతల గడ్డపైన ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం ఆవిష్కృతం కానుందదన్నారు. కరువుకరాల నృత్యం చేసిన భూముల్లో కృష్ణమ్మ జలతాండవం చేయనుందంటూ ట్వీట్‌లో పేర్కొన్నారు.

### బిజెపి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా

## కన్వీనర్లు, జాయింట్ కన్వీనర్ల నియామకం

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కన్వినర్లు, జాయింట్ కన్వినర్లను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నియమించారు. ఈమేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కొన్ని నియోజకవర్గాలలో కన్వినర్లు, మరికొన్ని నియజక వర్గాలలో కన్వినర్లు, జాయింట్ కన్వినర్లను నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేశారు.

## వాస్తు పండితుడి ఇంట్లో చోరీ

### నాలుగు కోట్ల నగదు.. 450 గ్రాముల బంగారం

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), సెప్టెంబరు 16, ప్రభాతవార్త :** ఓ ప్రముఖ వాస్తు పండి తుడు ఇంట్లో దొంగలు పడి రూ.3.93కోట్ల నగదు, 450 గ్రాముల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఇల్లు కొనుక్కునేందుకు పరుపు కింద దాచుకున్న నగదు, బంగారాన్ని చోరికి గురిఅయిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి గూడ సారథి స్టూడియో వెనకాల ప్రాంతంలో ఓ మూడు అంతస్థుల భవనంలో పెంట్‌హౌస్‌లో వాస్తు శాస్త్ర నిపుణులు విఎస్ఎన్ చౌదరి అద్దెకుంటున్నారు. గత 25ఏళ్ళుగా ఆయన అక్కడే ఉంటున్నారు. అయితే ఆరు నెలల క్రితం ఆఇంటి యజమాని వీరిని ఇళ్ళు కాళీ చేయమని కోరారు. దీనితో ఆయన సొంత ఇళ్ళు కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు అందుకోసం రూ.3.93కోట్ల నగదు, 450గ్రాముల బంగారు కడ్డీలను ఇంట్లో పరుపు కింద మూడు సూట్ కేసులలో దాచిపెట్టారు. ఈనెల 12న ఉదయం పనిమీద బయటికి వెళ్ళిన ఆయన రాత్రి 11గంటలకు ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటి బయట గోడలు దెబ్బతిని ఉండటం, బయటి వైపు తలుపులు పగలకొట్టి ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడిఉండటంతో చోరీ జరిగినట్టు గుర్తించారు. ఇంట్లోకి వెళ్ళి చూడగా దాచిన సొమ్ము, బంగారం కనబడక పోవడంతో వెంటనే ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని చుట్టు ప్రక్కల సిసికెమెరాలను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో

# బిసి, మహిళా బిల్లును ప్రవేశపెట్టాలి

- బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :** ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బీసీ, మహిళా బిల్లును ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వం నిబ్బద్ధతను చాటుకోవాలని బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. దేశంలో అత్యధిక జనాబా ఉన్న బీసీలకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లేకపోవడం అప్రజాస్వామికమన్నారు. మహిళా బిల్లులో బీసీ మహిళా సబ్ కోటా విధించి పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందేలా మోది ప్రభుత్వం నిర్మాణాత్మకమైన కృషి చేయాలని కోరారు. బీసీ బిల్లు, మహిళా బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని సీఎం కేసీఆర్ ప్రధాన మంత్రికి లేఖ రాయడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం దేశమంతా విస్తరింపజేయాలని డిమాండ్ చేశారు. కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో శనివారం జాతీయ బీసీదల్ ఆద్వర్యంలో బీసీ ప్రతినిధుల మహా సభ నిర్వహించారు. ఈ సంభకు వివిధ రాష్ట్రాల బీసీ సంఘాల నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను విస్మరిస్తే కేంద్రంపై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. 30ఏళ్లుగా పాలకులు మహిళా బిల్లుపై నాన్చుడు దోరణి అవలబిస్తుం దన్నారు. ఇప్పటికైనా బిల్లును ఆమోదించి మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలన్నారు.

జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ బీసీ మహిళా బిల్లు చారిత్రాత్మక అవసరం అన్నారు. అన్ని రాష్ట్రాల సీఎంలు కేసీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని బీసీ మహిళా బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

## లక్ష వినాయక మట్టి విగ్రహాల పంపిణీలో హెచ్ఎండిఎ

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** పర్యా వరణ హితం కోసం గత ఆరు సంవత్సరాలుగా హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎం డిఏ) తన వంతు బాధ్యతను నిర్వహిస్తోంది. 2017 నుండి ప్రతి ఏటా లక్ష మట్టి వినాయక ప్రతిమలను హెచ్ఎండిఏ ఉచి తంగా ప్రజానీకానికి పంపిణీ చేస్తున్నది. గురువారం నుండి 17వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు జంట నగరాలలోని 40 కేంద్రాల ద్వారా హెచ్ఎం డిఏ వినాయక మట్టి ప్రతిమలను పంపిణి చేస్తోంది. శనివారం 'వార్త' తెలుగు జాతీయ దినపత్రిక కార్యాలయంలో సంస్థ సిబ్బందికి ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణి చేశారు.




వార్త తెలుగు జాతీయ దినపత్రిక కార్యాలయంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన హెచ్ఎండిఏ

## కరీంనగర్-వరంగల్ హైవే పనులు ఎంతవరకు వచ్చాయ్?

### జాతీయ రహదారుల విభాగం, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో బండి సంజయ్ సమావేశం

### విస్తరణ పనులను వేగవంతం చేయాలని వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** కరీంనగర్-వరంగల్(ఎన్‌హెచ్-563) జాతీయ రహదారి విస్తరణ పనుల ప్రగతిపై కరీంనగర్ ఎంపి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ సమీక్షించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎన్‌హెచ్ విభాగం అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి జాతీయ రహదారుల అథారిటీ పిడి మాధవి, మోహనచారి, కమలేష్, త్రిపాఠి, నిర్మాణ సంస్థ ప్రతినిధులు హాజరు అయ్యారు. జాతీయ రహదారి పనుల విస్తరణ పనులు ఎంత వరకు వచ్చాయనే వివరాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంపై ఆరా తీశారు. నిర్ణీత వ్యవధిలోనే విస్తరణ పనులను పూర్తి చేయాలన్నారు. దీని కోసం అవసరమైన సహాయ సహకారం అందిస్తామని హామి ఇచ్చారు. కాగా ప్రధాని మోడీ తెలంగాణ పర్యటన సందర్భంగా గత జూలై 8న కరీంనగర్ జాతీయ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించే పనులకు శంకుస్థాపన చేయగా, 68 కిలోమీటర్ల మార్గాన్ని రూ.2146 కోట్లను వెచ్చించి కేంద్రం నిర్మిస్తుందని, పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు.



అస్వస్థతకు గురైన విద్యార్థినులు

### బిసి గురుకుల బాలికల పాఠశాలలో వార్డెన్ నిర్లక్ష్యం

## కలుషిత ఆహారంతో 30 మంది విద్యార్థినులకు అస్వస్థత

### వారిలో 9 మంది ఏరియా ఆసుపత్రికి తరలింపు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని బిసి గురుకుల బాలికల పాఠశాలలో కలుషిత ఆహారం కలకలం రేపింది. వాంతులు, విరేచనాలతో సుమారు 30మందికిపైగా విద్యార్థినులు అనారోగ్యానికి గురయ్యారు. ఆహారం కలుషితం కావడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని ఆరోపణలున్నాయి. శనివారం ఉదయం విద్యార్థినులకు అల్పాహారంగా పులిహోర ఇచ్చారు. ఆ పులిహోర తిన్న కాసేపటికి విద్యార్థినులకు వాంతులు, విరోచనాలు ప్రారంభం కావడంతో సిబ్బంది వెంటనే వారిని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో 9మంది పరిస్థితి విషమించడంతో వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థినులకు అందిస్తున్న ఆహారంలో పురుగులు, బొద్దింకలు, బొంత పురుగులు వస్తున్నాయని హాస్టల్ వార్డెన్ సరితకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని విద్యార్థినులు కన్నీరు పెట్టుకున్నారు. జిల్లా అధికారులు హాస్టల్‌ను సందర్శించి పరిస్థితిని తెలుసుకొని మిగితా విద్యార్థి నులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. హాస్టల్లో మెనూ ప్రకారం ఆహారం ఇవ్వడం లేదని ఆరోపణలున్నాయి. ఉన్నతస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరుతున్నారు.

# ఎన్నికల కోసమే పాలమూరు ప్రచారం

### 30వేల ఎకరాల అసైన్డ్ భూములు కబ్జా

### 119 స్థానాల్లో ఒంటరిగా పోటీ

### బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి, తాండూరు:** ఎన్నికల కోసమే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఆర్భాటంగా సిఎం ప్రారంభించారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శిం చారు. తన ఫామ్‌హౌస్ సస్యశామలం చేసేందుకు కాళేశ్వర్ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసిన సిఎం కెసిఆర్.. 8 యేళ్లు గడిచినా పాలమూరు ప్రాజెక్టు ఇంకా పూర్తి చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తర తెలంగాణపై మమకారం చూపుతూ దక్షిణ తెలంగాణపై వివక్ష ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. శనివారం తాండూరులో మీడియాతో ఆయన మాట్లాడారు. పాలమూరు ప్రాజెక్టు నాగర్‌కర్నూల్ జిల్లాకే పరిమితమైందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు నీళ్లు వచ్చేందుకు ఇంకా ఎంతకాలం పడుతుందని ప్రశ్నించారు. 90 టీఎంసీల సామర్థ్యం మాత్రమే గల ఈ ప్రాజెక్టుకు 55 వేలకోట్లు అంచనాలు తెచ్చి కాంట్రాక్టర్‌లను మేపేందకు తెరలేపారని ఆరోపించారు. 20 గ్రామాలు ముప్పునకు గురవుతున్నా భూనిర్వాసితులకు ఇప్పటివరకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదని మండిపడ్డారు.

కేసీఆర్ తన ఫాంహౌస్‌కు నీరు పారాలనే రూ.19వేల80కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేయించారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌లో పాలమూరు-రంగారెడ్డికి ఎందుకు నిధులు కేటాయించ లేదన్నారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం కొనసాగుతుందని ఆరోపించారు. ప్రతిపక్షపార్టీల నేతలు, జర్నలిస్టులు, అధికా రుల ఫోన్‌లను ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ 30వేల ఎకరాల అసైండ్ భూములను కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన ప్రభుత్వం లాక్కుందని అన్నారు. ఈ భూములను బహిరంగ వేలం వేసి కోట్లాది రూపాయలకు విక్రయిస్తున్నారన్నారు. నకిలీ యూనివర్సిటీలపై చర్యలకు ప్రభుత్వం వెనుకంజ వేస్తున్నదని అన్నారు. విద్యాశాఖ మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని, ఫేక్ యూనివర్శిటీలపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో రాష్ట్రంలో డ్రగ్స్, మద్యం మాఫియా కొనసాగుతుందని అన్నారు. సిఐని తిట్టిన మహేందర్‌రెడ్డికి బంపర్ ఆఫర్ కింద మంత్రి పదవి ఇవ్వడం శోచనీయమన్నారు. అటు మంత్రి మహేందర్‌రెడ్డి, ఇటు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తాండూరు ప్రాంతాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, డ్రగ్స్ హబ్‌గా మారిందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో బ ఇఎస్పీ ఒంటరిగానే 119 స్థానాల్లో పోటీ చేస్తుందని ఉంటామని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్

# సాగర్ ఆయకట్టు కింద క్రాప్ హాలిడే

## డెడ్ స్టోరేజ్‌తో రైతుల నిర్ణయం

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజనులో ఆశించిన స్థాయిలో వర్షాలు లేక దాని ప్రభావం సాగుపై పడింది. ప్రధానంగా కృష్ణా నదికి వరదలు రాకపోవడంతో తెలంగాణలోని నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ పరిధిలో సాగుకు తీవ్ర అవాంతరాలు ఏర్పడ్డాయి. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్ స్టోరేజీకి చేరడంతో దాని పరిధిలోని ఆయకట్టు రైతులు పంట పండించకుండా క్రాప్ హాలిడేను ప్రకటించారు. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ కింద నల్లగొండ, సూర్యాపేట్, భువనగిరి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలోని సుమారు 10.40 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించాల్సి ఉంది. అయితే కృష్ణా బేసిన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పాటు, ఎగువ నుండి వరద నీరు సైతం రాకపోవడంతో నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లో నీరు డెడ్ స్టోరేజీకి చేరింది. కాగా ఎనిమిది సంవత్సరాలుగా ప్రతీ సీజనులో నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని పంటల భూములకు రెండు పంటలకు నీటిని విడుదల చేస్తున్నారు. గత సంవత్సరం జూలై 28వ తేదీన ఎడమ కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది అగస్టు, సెప్టెంబరు నెలల్లో తుపానులు, వాయుగుండాల ప్రభావంతో సాగర్‌లోకి నీరు చేరితే మొదటి జోన్ కైనా సాగు నీటిని విడుదల చేయవచ్చని అధికారులు భావించారు. కానీ ఎగువ ప్రాంతాల నుండి చుక్క నీరు నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి చేర లేదు. దీంతో ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో దాదాపు 4.10 లక్షల ఎకరాలు పడావు పడ్డాయి. ఇందులో నల్లగొండ, సూర్యాపేట్ జిల్లాల్లో 2.10 లక్షల ఎకరాలు, ఖమ్మం జిల్లాలో మరో 2 లక్షల ఎకరాల భూముల్లో ఏ పంటలూ సాగు కాలేదు. అగస్టు మొదటి వారం నుండే సాగర్ ఆయకట్టులో డేంజర్ బెల్స్ మోగడం ప్రారంభమయ్యాయి. అగస్టు నెల నాటికి 6.62 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేయలేదు. అప్పటికే వరి నారు మళ్లు వేసిన రైతులు సాగర్ నుండి నీటి విడుదల కోసం పడిగాపులు కాశారు. అయితే కృష్ణా బేసిన్‌లో వానలు పడకపోవడం, శ్రీశైలం రిజర్వాయర్ నుండి వరద నీరు రాకపోవడంతో సాగర్‌లో అనుకున్న స్థాయిలో నీరు చేర లేదు. దీంతో రైతులు క్రాప్ హాలిడ్‌ను ప్రకటించారు.

# బిజెపికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలి

## కాంగ్రెస్ శ్రేణులకు సోనియా పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త :** బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమితో కలిసి ఐక్యంగా పోరాడాలని మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ అన్నారు. శనివారం తాజ్‌కృష్ణ హోటల్ జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికలు, ఇండియా కూటమిలో సీట్ల సర్ధుబాటు అంశంలో అంతర్గత సమావేశంలో నిర్ణయించుకుందామని తెలిపారు. పార్లమెంటు సమావేశంలో తాను సూచించిన తొమ్మిది అంశాలపై ప్రధాని ముందుగా పరిగణ తీసుకొని చర్చ జరుపాలని ఆమె కోరారు. దేశంలో సమాఖ్య స్ఫూర్తి పూర్తిగా దెబ్బతింటుందని ఇది దేశ సమగ్రతకు ఇబ్బంది కలిగించుతుందని అన్నారు. కాశ్మీర్‌లో పరిస్థితులు దుర్భరంగా మారినాయని అన్నారు. ఎన్నికల సంస్కరణ పేరుతో దేశంలో కేంద్రీకరణ రాజకీయాలకు ఆజ్యంపోస్తున్నారని రాష్ట్రాల హక్కులు హరించడం సరికాదని అన్నారు.

# అంగన్వాడీలపై వేధింపులు ఆపాలి

## జాయింట్ యాక్షన్ కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** సమ్మెలో పాల్గొంటున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లపై వేధింపులు ఆపాలని జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో సమగ్ర శిశు అభివృద్ధి సంస్థల ముందు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకురాలు జ్యోతి మాట్లాడుతూ చట్టబద్ధంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులపై విరమింప చేసేందుకు అధికారులు ఫోన్లు చేసి వేధింపులు, వత్తిళ్లకు గురిచేస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇతర శాఖల ఉద్యోగులతో అంగన్వాడీ సెంటర్ల తాళాలను పగలగొట్టి తెరిపిస్తున్నారని ఆరోపించారు. తమ సమస్యలను పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేకనే అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లడం జరిగిందని స్పష్టం చేశారు.



నార్లాపూర్ వద్ద స్విచాన్ చేసి నీరు విడుదల చేస్తున్న సిఎం కెసిఆర్



సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్



నార్లాపూర్ సభకు అశేష సంఖ్యలో హాజరైన ప్రజలు

# కృష్ణాజలాల్లో మా వాటా తేల్చండి

>> ఆన్ చేసి పైలాన్ ఆవిష్కరించి ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. అనంతరం డెలివరీ సిస్టర్న్ వద్ద కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలశాలలో కృష్ణాజలాలను తీసుకొని మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు ఎమ్మెల్యేలకు అందజేశారు. అనంతరం కొల్లాపూర్ -సింగోటం క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి తన ప్రసంగించారు. కృష్ణా నదిలో నీటి వాటా తేల్చమని తానే స్వయంగా లేఖ రాసినా ప్రధాని ఎందుకు తేల్చడం లేదో చెప్పాలన్నారు. కృష్ణా ట్రిబ్యునల్‌కు నీళ్ల పంచమని ఒక లేఖ రాస్తే సరిపోతుందని, పదేండ్లుగా మోడీ స్పందించడంలేదన్నారు. నీటి వాటా తేల్చాలని సుప్రీం కోర్టును తానను ఆశ్రయించానని కేంద్రం సంప్రదింపులకు పలిచి మళ్లీ ఎటూ తేల్చకుండా ఏడాదిగా నాన్చుతున్నారన్నారు. పాలమూరుకు ఇప్పటికే జరిగిన మోసంచాలన్నారు. బీఆర్ఎస్ నీళ్ల కోసం పోరాటం చేస్తుంటే బీజేపీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో ఇక్కడి నేతలు ప్రశ్నించాలన్నారు. పాలమూరుది 70ఏండ్ల గోస అని ఇక్కడి పరిస్థితులు తలుచుకుంటే తన కండ్లల్లో రక్తం వచ్చేదని బాధను వ్యక్తం చేశారు. పాలమూరులో గంజి కేంద్రాలు వెలిశాయని, దత్తత తీసుకుంటే కూడా పాలమూరు గోస తీరలేదన్నారు. 'సువర్ణ అక్షరాలతో లిఃంచాల్సిన రోజు ఇది.. పాలమూరు బిడ్డ అంటే హైదరాబాద్‌లో అడ్డా కూలి అని పేరు పడింది. మరి ఇప్పుడు ఇతర రాష్ట్రాలైన రాజస్థాన్,మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రా, ఒరిస్సా నుంచి మన వద్దకు వలస వస్తున్నారు..ఇంత మార్పు ఎలా సాధ్యమైంది..ఒక్కసారి ఆలోచించాలి.. పాలమూరు వజ్రపు తునక..ఉమ్మడి పాలమూరు జిల్లాలో 20లక్షల ఎకరాలకు సాగునీరివ్వడే నా లక్ష్యం..ఇచ్చి తీరుతాం..ఇది నా శపథం..ు అని సీఎం అన్నారు.

ఉద్యమ సమయంలో పాలమూరు జిల్లాలో అనేక పర్యటనలు చేసినప్పుడు కన్నీళ్లు పెట్టుకున్నట్లు గుర్తుచేశారు. అలంపూర్ ప్రాంతంలో పర్యటించినప్పుడే తాను మాట ఇచ్చానని, మన నీళ్లు, నిధులు, హక్కులు సాధించుకుంటామని చెప్పారు. పాలమూరు ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ సాధించానని ఇది ఒక చరిత్ర అని జిల్లాకు ఆ కీర్తి ఎప్పుడూ ఉంటుందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలోనే మూడు పెద్ద ప్రాజెక్టులు, కాళేశ్వరం, సీతారామ ఎత్తిపోతల, పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల అనుకున్నట్లు చెప్పారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా కాళేశ్వరం పనులు పూర్తయ్యాయని, సీతారామ ఎత్తిపోతల పనులు చకచక సాగుతున్నాయన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకం కూడా నాలుగు నెలల కిందటే పూర్తయ్యేదని, ఇక్కడి ఇంటిదొంగలు, చేతకాని దద్దమ్మలు కేసులు వేయడంతో ప్రాజెక్టు ఆలస్యమైందన్నారు.

1975లో బచావత్ ట్రిబ్యునల్ తీర్పు సమయంలో తెలంగాణ నుంచి ఒక్క నాయుడు నీళ్ల కావాలని అడగలేదని చాలా బాధాకరమైన సందర్భమన్నారు. ఈ ప్రాంతం ఆంధ్రాలో కలువకుంటే బాగుపడుతుంటే అని స్వయంగా సుప్రీం కోర్టు జడ్జి బచావత్ అన్నారని గుర్తుచేశారు. జూరాల ప్రాజెక్టు కూడా తాము సూచించిన చోటే కట్టాలని రికార్డుల్లో ఉన్నా పట్టించుకోలేదన్నారు. అది కూడా 1981 వరకు ఎవరూ తట్టెడు మన్ను కూడా తీయలే అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బిడ్డ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంజయ్య పునాదిరాయి వేశారన్నారు. 2001లో గులాబీ జెండా ఎగిరాక మహబూబ్‌నగర్ మీటింగ్‌లో కేసీఆర్ గర్జిస్తే ప్రాజెక్టు పనులు పూర్తి చేశారని చెప్పారు. సమైక్య రాష్ట్రంలోనే సమగ్రాభివృద్ధి అని చెప్పిన అప్పటి సీఎం చంద్రబాబు పాలమూరును దత్తత తీసుకుని, ఎందుకు జూరాల నింపలే అని చాలా సభలో నిలదీశానిని గుర్తుచేశారు.

ఆర్డీఎస్ 1954లో ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడకముందే ప్రారంభించారని గుర్తుచేశారు. తాను మొదటగా అలంపూర్‌లో జోగుళాంబ అమ్మవారికి దండ పెట్టి పాదయాత్ర ప్రారంభించానని, గద్వాల తేరుమైదానం కొనసాగించానని చెప్పారు. ఆర్డీఎస్ తూములు మూసివేయాలని చెబితే అప్పటి కర్నూల్ నాయకుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కేసీఆర్ ఒత్తిడికి తలొగ్గి రాజోళిబండ తూములు మూసేస్తే బాంబులు పెట్టి బద్దలు కొడతామని బెదిరించారని చెప్పారు. తాను అదేరోజు రాత్రి రాజోళి అనే గ్రామలో నిద్రచేసి మరుసటి రోజు ఉదయం కేసీ కెనాల్‌కు నీళ్లిచ్చే సుంకేసుల బరాజ్ వద్ద ఉండి సవాల్ విసరానని, ఆర్డీఎస్ తూములు బద్దలు కొడితే తాను నిలబడ్డ సుంకేసుల బరాజ్ 100బాంబులు పెట్టి పేల్చేస్తామని చెప్పానన్నారు. అప్పుడు ప్రజలు కూడా తనకు మద్దతు తెలిపారని, తెలంగాణకు నీళ్ల తెచ్చే మొనగాడు ఒకడు వచ్చాడని సంతోషపడ్డారని గుర్తుచేశారు.

ఇంటి దొంగలు మనకు ప్రాణ గండమయ్యారని, ఈ జిల్లాలో పుట్టిన దద్దమ్మలు, సన్నాసులే ప్రాజెక్టులు అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఆనాడు నోరు తెరిచ ఎవరు అడగలే అని నాటి ముఖ్యమంత్రులను చూసి జిల్లా నాయకులు ఒక్క మాట కూడా ఎత్తలేదన్నారు. పాలమూరు పర్యటనలో తానే స్వయంగా ప్రాజెక్టుల విషయమై అడిగితే నీళ్ల కిందకున్నాయి..మనం గడ్డ మీద ఉన్నం నీళ్లొస్తయి అని చెప్పారన్నారు. మరి నేడు ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. నాటి పాలకులకు మెదడు మోకాళ్లలో ఉందని అందుకే నీళ్లివ్వడం చేతకాలేదన్నారు. పాలమూరు ప్రాజెక్టు వద్ద నీళ్ల పొంగు చేస్తూ ఒళ్లు పులకరించిందన్నారు. తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన రోజు ఎంత సంతోషం అయ్యిందో ఇప్పుడు అంతసంతోషం అయ్యిందన్నారు. ఇందుకే కదా మన రాష్ట్ర మనకు కావాలని కొట్లాడింది అని, మన నీళ్లు మనకే వస్తాయని, మన హక్కులు మనకు ఉంటాయని,మన నిధులు మనకే ఉంటాయన్నారు. ఇప్పుడు ఒక్క పంపు మాత్రమే పూర్తయిందని, మిగతా కాలువలు, పంపులు పూర్తి చేసి మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, వికారాబాద్, తాండూరు, చేవేళ్ల, నల్గొంగ, డిండి, మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు ఈ పథకం ద్వారా కూడా వందశాతం నీళ్లిస్తామన్నారు. తమకు కులం, మతం, ప్రాంతం బేధాలే లేవని యావత్ తెలంగాణ తనకు సమానమేనన్నారు.

తెలంగాణ వచ్చాక ప్రాజెక్టులు ఎక్కడా కట్టాలో, ఎక్కడ భూములు ఎక్కడ పోకుండా, గుట్టలు ఉండే ప్రాంతాలు చూసి రూపకల్పన చేశామన్నారు. కర్వెన గుట్టల మీద తాను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి మూడు రోజులు తిరిగి భూములు తక్కువ పోయేలా చర్యలు తీసుకున్నామన్నారు. పాలమూరు జిల్లా నాయకులే కేసులు వేస్తే పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు ఉరుకులు పరుగులు తీసి పూర్తి చేశామని, కేఎల్ఐ పెండింగ్ పెడ్తే అదీ పూర్తి చేశామన్నారు. నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను కూడా పూర్తి చేసి సాగునీరందిచామన్నారు. మాకు ఒకరి నీళ్ల వద్దని, ఒకరి సొమ్ము వద్దని, నీళ్ల వాటా తేల్చాలని కేంద్రాన్ని కోరారు.

ఎన్నికలు రాగానే ఆగం కావొద్దు..

ఎలక్షన్ రాగానే ప్రజలు ఆగం కావొద్దని విజ్ఞప్తి చేశారు. వలస పోయిన నాడు ఎవరైనా పట్టించుకున్నారా..ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఆగమైతే గోస పడ్తామన్నారు. 50 ఏండ్ల కాంగ్రెస్, 16ఏండ్ల తెలుగుదేశం పాలనలో ఉమ్మడి పాలమూరుకు ఒక్క మెడికల్ కళాశాల వచ్చిందా.. ఇప్పుడు 5 మెడికల్ కళాశాల మంజూరు చేశామన్నారు. రైతుబంధు, రైతు భీమా, 24గంటల ఉచిత కరెంట్, పెన్షన్లు ఎన్నో పథకాలు అమలు చేసుకుంటున్నామన్నారు. నీళ్ల మీద యుద్ధం చేశామని, మిషన్‌భగీరథతో తాండాలకు కూడా, గూడెంలకు కూడా నీళ్లిచ్చామన్నారు. ఇంటింటికీ నీళ్లిచ్చే రాష్ట్రం భారతదేశంలోనే ఎక్కడా లేదన్నారు. ఏడాది 10వేల మంది వైద్యులను తయారు చేస్తామన్నారు. దేశంలోనే ఎక్కడా లేదన్నారు. స్కూల్ ఫీజుకు అయ్యేంత డబ్బులు కడితే నేడు ఎంబీబీఎస్ చేసే పరిస్థితి దాకా మార్పు తెచ్చుకున్నామన్నారు. పాలమూరు రంగారెడ్డి పోతల పథకంతో చేపలు కూడా బాగా వృద్ధి చెందుతాయని, చేపల మీద హక్కు ముదిరాజ్‌లకే ఉంటుందన్నారు. అనంతరం కొల్లాపూర్‌కు వరాలు కురిపించారు. కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, నీటి పారుదల శాఖ కార్యదర్శి రజత్‌కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి స్మితా సభర్వాల్, విప్ గువ్వల బాలరాజు, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, మర్రి జనార్ధన్‌రెడ్డి, అబ్రహాం, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఎస్ రాజేందర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, బాల్క సుమన్, జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, కలెక్టర్ ఉదయ్ కుమార్, ఎంపీలు రాములు, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ శాంతికుమారి,డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.



శనివారం హైదరాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తున్న ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ తదితరులు

# ప్రతిపక్షాలపై బిజెపి ప్రతికార చర్య

## చైనా దురాక్రమణలపై స్పందించని మోడీ ప్రభుత్వం

### సిడబ్ల్యుసి సమావేశంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే

**హైదరాబాద్, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:** 'ఒకే దేశం- ఒకే ఎన్నిక " సమాఖ్యస్ఫూర్తికి భంగం కలిగిస్తుందని రాజ్యాంగ విరుద్దమని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం హోటల్ తాజ్‌కృష్ణలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమి విజవంతం కావడంతో బిజెపి కలత చెంది ప్రతిపక్ష పార్టీలపై ప్రతికారచర్యలకు దిగుతోన్నదని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ స్వయం ప్రతిపత్తిని కూడా తగ్గించేందుకు జరుగుతున్న కుట్రను అడ్డుకోవాలని మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశంలోని అనేక సమస్యలను పరిష్కరించకుండా ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఒక దేశం ఒక ఎన్నిక నినాదాలతో ప్రత్యేక పార్లమెంటు సమావేశాలతో బిజెపి విన్యాసాలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.త్వరలో జరుగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు అధికార పార్టీ ఉద్దేశాల గురించి ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా రాజ్యాంగమౌళిక స్వరూపం కాపాడుకొనేందుకు కీలక పాత్రను పోషించేందుకు సన్నద్దమైందని అయన తెలిపారు. భారద దేశం ఆర్థిక పరిస్థితి తీవ్రప్రమాదపుటంచులో వుందని దేశంలో రికార్డు స్థాయిలో నిరుద్యోగం పెరుగుతోన్నదని ఆయన ఆవేదన చెందారు. ఆత్మనిర్భర్‌భారత్, ఐదు ట్రిలియన్ ఎకానామి, న్యూ ఇండియా 2022, అమృత్‌కాల్, 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వంటి నినాదాలు బూటకమైన పడికట్టు పదాలు అన్నారు. మరోవైపు చైనా దురాక్రమణ భారత సరిహద్దులో నానాటికి పెరిగిపోతున్నా కేంద్రం సరైన రీతిలో స్పందించడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. 2020 జూన్ 19న అఃల పక్ష సమావేశంలో ప్రధానమంత్రి మోడి మాట్లాడుతూ దేశం భూమి ఇంచుకూడా పరాధీనం కాలేదని చెప్పడం బాధకరం అని అన్నారు.ఆనాటి నుంచి చైనా ఆక్రమణలు నానాటికి పెరిగి పోతున్నాయని ఆయన అన్నారు.మణిపూర్‌లో అధికారంలో వుండి హింసను అరికట్టి శాంతి స్థాపించడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మణిపూర్‌లో హింసకు బలై మరణించిన మూడు వందలకు పైగా ప్రజలకు నివాళ్ళు అర్పించాల్సిన అవసరం వుందని ఆయన బాధతప్త హృదయంతో అన్నారు. భారదదేశ లౌకిప్రతిష్టను మోడీహయాంలో పూర్తిగా దెబ్బతిన్నదని మల్లికార్జున ఖార్గే ఆవేదన వ్యక్తం చేశారు.త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహంపై ఆదివారం అంతర్గత సమావేశంలో నిర్ణయాలు తీసుకుందామని ఆయన తెలిపారు.

# 'జమిలి'కి ఒప్పుకోం

>> అనేక రాజ్యాంగ సవరణలు చేయాల్సివుంటుందని ఇందుకు తగిన సంఖ్యాబలం అధికార పక్షంకు లేదని ఆయన వెల్లడించారు. దేశంలో సమాఖ్య స్ఫూర్తి ఒక క్రమపద్దతిలో బలహీన పరిచే కుట్రలు జరుగుతున్నాయని రాష్ట్రాల అధికారలకు బాధ్యతలకు అడ్డకులు కల్పించి వాటి ఆదాయమార్గా లను ధ్వంసంచేసి వికేంద్రీకరణ నుంచి కేంద్రీకరణవైపు తీసుకెళ్ళడానికి బిజెపి ఎత్తుగడ వేస్తున్నదని ఆరోపించారు. రాజ్యాంగలో పొందు పరిచిన సమాఖ్య స్ఫూర్తికి పెనుసవాలు ఉందని దేశంలోప్రజాస్వామ్యం ప్రమాదపుటంచులో వుందని అన్నారు. చిదంబరం సిడబ్ల్యుసి ముసాయిదా తీర్మాణాలపై జరుగుతున్న చర్చల సారాంశం వివరిస్తూ భారత్ జోడో యాత్ర -2 తూర్పు భారత దేశం నుంచి పశ్చిమ దిశగా రాహూల్ గాంధీ చేయాలనే అభ్యర్థన వచ్చిందని ఆ విషయం పరిశీలనలో వుందని చిదంబరం తెలిపారు. బిజెపి కేంద్రప్రభుత్వం కర్ణాటకలో బియ్యం పంపిణీకి సంబందించిన వాగ్ధానం అమలు కాకుండా ఎఫ్‌సిఐ ద్వారా అడ్డంకులు కల్పిస్తున్నదని ఆరోపించారు. కాశ్మీర్‌లో పరిస్థితులు నానాటికి దిగజారిపోతున్నాయని ఆవేదన చెందారు. చైనా దళాలు భారతభూభాగాల్లో తిష్టవేసి వెనక్కి పోవడంలేదని ఆవేదన చెందారు. 2020 జూన్ 19న మోదీ వ్యాఖ్యలతో చైనా మరింత రెచ్చిపోతున్నదని ఆయన వ్యాఖ్యానించారు. ద్రవ్యోల్భణం,నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి దేశ వృద్దిరేటు తగ్గిపోయిందని ఆయన తెలిపారు. ఏడునెలలుగా ఎగుమతులు భారీగా తగ్గిపోయి తీవ్ర ఆర్థిక సంక్షోభం నెలకొనే పరిస్థితులు దాపురిస్తున్నాయని ఆయన ఆవేదన చెందారు. ఇండియా కూటమి బలోపేతం చేయడానికి చర్చ జరిగిందని తెలిపారు. సీట్ల సర్దుబాటు అంశం కూడా ఆలోచనలు చేశామని తెలిపారు. ఐదు రాష్ట్రాలలో జరుగబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌కు అనుకూల వాతావర్ణం వుందని ఆయన తెలిపారు. సనాతన ధర్మంపై ఏలాంటి చర్చ జరగలేదని చిదంబరం తెలిపారు. ఎలాంటి వివాదాల జోలికి కాంగ్రెస్ వెళ్ళడానికి సిద్ధంగాలేదని మేం అన్ని మతాలను గౌరవిస్తాం అని ఆయన సమాధానం ఇచ్చారు.

**సిడబ్ల్యుసిలో మూడు సంతాప తీర్మాణాలు**

సిడబ్యుసిలో కేరళకాంగ్రెస్ నేత ఉమెన్‌చండీ మృతికి సంతాపంగా తీర్మాణం చేయడంతో పాటు మణిపూర్ హిమాచల్ ప్రదేశ్ లో చనిపోయిన సాధారణ ప్రజలకు సంతాపంతెలియజేస్తూ తీర్మాణాలు చేశారు. హిమాచల్ ప్రదేశ్ ప్రకృతి విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని సిడబ్ల్యుసి తీర్మాణం చేసింది. మణిపూర్ జాతుల వైషమ్యాలతో మృతి చెందిన వందలాది మంది సాధారణ పౌరుల మృతి బాధకరమని కాంగ్రెస్ అభిప్రాయపడింది. మే నెల నుంచి నేటికి మణిపూర్‌లో తీవ్రంగా జాతివైషమ్యాలతో రాజ్యాంగ సంక్షోభంలో వుందని ఆవేదన చిదంబరం వ్యక్తం చేశారు. మణిపూర్‌కు ప్రధానమంత్రి వచ్చేందుకు కనీసం కొన్ని గంటలు కూడా సమయం దొరకడంలేదని ఎద్దేవచేశారు.



శనివారం హైదరాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశం అనంతరం మీడియాతో చిదంబరం, జైరాంరమేష్

## వారం - వర్జ్యం

17-9-2023 ఆదివారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
విదియ ఉ.11.09; హస్త ఉ.10.02
వర్జ్యం: సా.6.43-8.28
దుర్ముహూర్తం: సా.4.29-5.18
శుభ సమయం: ఉ.7.30-8.30
రాహుకాలం: సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఉద్యోగులు హోదాలు పొందుతారు.

**వృషభం:** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. వ్యవహారాలు సకాలంలో పూర్తి.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు. రుణ వత్తిడులు తొలగి ఊరట చెందుతారు.

**కర్కాటకం:** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**సింహం:** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు.

**కన్య:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. ఆదాయం తగ్గుతుంది.

**తుల:** చిన్ననాటి మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విరోధాలు తొలగుతాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. కొత్త విషయాలు తెలుసుకుంటారు.

**మకరం:** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**కుంభం:** దూర ప్రయాణాలు లాభిస్తాయి. వివాదాలకు దూరంగా ఉండండి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# హైకోర్టు స్టే

>> జాబితా ఇవ్వకుండా పదోన్నతులు ఇవ్వబోమని పేర్కొన్నారు. పూర్తి వివరాలు సమర్పించేందుకు ఈనెల 19 వరకు సమయం ఇవ్వాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు. పూర్తి వివరాలను సమర్పించాలని విద్యాశాఖ కార్యదర్శి,పాఠశాల విద్యా డైరెక్టర్,రంగారెడ్డి జిల్లా డీఈవోలకు నోటీసులు జారీ చేసిన ధర్మాసనం... విచారణను ఈనెల 19 వరకు వాయిదా వేసింది. అప్పటి వరకు ప్రాథమిక సీనియార్టీ జాబితా ఆధారంగా పదోన్నతులు ఇవ్వొద్దని అధికారులను హైకోర్టు ఆదేశించింది.

# 1.25 కోట్ల ఎకరాల్లో వానాకాలం సాగు

**హైదరాబాద్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో ఈ ఏడాది వానాకాలం సీజనులో పంటల సాగు సాధారణ లక్ష్యాన్ని అధికమించింది. ఏకంగా 1,25,05,641 ఎకరాల్లో వివిధ పంటలను రైతులు సాగు చేశారు. గత ఏడాది కంటే ఈ సారి దాదాపు 6 లక్షల ఎకరాల మేర తగ్గిందని తెలిపింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ దీనికి సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి నివేదించింది. రాష్ట్రంలో మొక్కజొన్న, జొన్న, సజ్జలు, రాగులు, పప్పు దినుసులు, సోయాబీన్, పత్తి పంటల సాగు సమయం ముగియగా, మరికొద్ది రోజులు వరి నాట్లు, కొన్ని మెట్ట పంటలు కొనసాగుతాయని నివేదికలో వెల్లడించింది. రాష్ట్రంలో వరి 49,86,634 ఎకరాల సగటుకుగాను 127.46 శాతం మేర 63,55,986 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. అలాగే పత్తి 45,00,475 ఎకరాల్లో వేశారు. రాష్ట్రంలోని 18 జిల్లాలు 100 శాతానికి పైగా సాటు లక్ష్యాన్ని అధిగమించాయి.



శనివారం హైదరాబాద్‌లో కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన పివి సింధు

# హైదరాబాద్‌కు అమిత్‌షా రాక

## పివి సింధు, బిజెపి నేతల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్16:** హైదరాబాద్ విమోచన దినోత్సవంలో పాల్గొనేందుకు బిజెపి అగ్ర నేత,కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా శనివారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో దిగిన ఆయనకు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపీలు బండి సంజయ్, అర్వింద్, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి ఇతర బిజెపి నేతలు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్టు నుంచి జూబ్లీహిల్స్‌లోని గాయత్రిహిల్స్ సిఆర్‌పిఎఫ్ హెడ్ క్వార్టర్స్‌కు బయల్దేరారు. రాత్రికి సిఆర్‌పిఎఫ్ హెడ్ క్వార్టర్స్‌లో బస చేశారు. కాగా, సిఆర్‌పిఎఫ్ ఆఫీసర్స్ మెస్‌లోనే అమిత్‌షాతో ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ మేరకు అమిత్‌షా ట్వీట్ చేశారు. సింధు క్రీడా ప్రతిభను చూసి దేశం గర్విస్తోందన్నారు. ఆమె నిబద్దత,కృషి అంకితభావం యువతరానికి స్ఫూర్తి అని అమిత్‌షా కొనియాడారు. తర్వాత తెలంగాణలోని బిజెపి ముఖ్య నేతలను తన వద్దకు పిలుపించుకున్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి,తరుణ్‌చుగ్ తదితరులు పాల్గొన్నారు. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. తెలంగాణ బిజెపి సోషల్ మీడియా పనితీరుపై అమిత్‌షాకు ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రజెంటేషన్ చేసినట్లు సమాచారం.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
నిట్ నం.47/EE/R&B/ABD/2023-24/594 తేదీ:16.09.2023
హైదరాబాద్ మరియు సికింద్రాబాద్‌లలో గణేష్ నిమజ్జన సందర్భంలో వాటర్ ప్రూఫ్ పండాల్ ఏర్పాటు (నార్త్ జోన్) ప్రిఫ్యాబ్రికేటెడ్ స్ట్రక్చరల్ (సౌత్ ఈస్ట్ జోన్) వేదిక ఏర్పాటు (సౌత్ జోన్). పనుల సంఖ్య-3. 3 పనులకు మొత్తం ధర: రూ.23,62,471/-. తదుపరి వివరాలుhttps://www.tender.terlangana.gov.in// ఫోన్ నం.:9440818113.
సం/-.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR.No.1668-DP/CL/Advt/1/2023-24, తేదీ: 16.09.2023

# 23 సైనిక స్కూళ్లకు రక్షణమంత్రి ఆమోదం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** రక్షణశాఖపరిధిలో కొత్త 23 సైనిక్‌స్కూళ్లను ఏర్పాటుచేసేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆమోదం తెలిపారు. ఈ స్కూళ్లు సంబంధిత విద్యాశాఖ బోర్డులపరిధిలోపనిచేస్తాయి. అలాగే సైనిక్ స్కూళ్ల సొసైటీ గొడుగుకిందకే వస్తాయని రక్షణశాఖ వివరించింది. సైనిక్‌స్కూళ్లకు అమలుచేస్తున్న నియమనిబంధనలే వీటికి సైతం వర్తింపచేస్తామని తెలిపారు. ఈసారి కొత్త సైనికస్కూళ్లను భాగస్వామ్యపద్దతిలో ఏర్పాటుచేస్తారు. ఇందుకు సొసైటీ మార్గదర్శకాలు జారీచేస్తాయని తెలింది. ఆరవ తరగతినుంచి ఈ స్కూళ్లు విద్యాబోధనచేస్తాయి. ఇందుకు సంబంధించి 19 కొత్త సైనికస్కూళ్లతో సొసైటీ ఎంఒయు చేసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇప్పటికే దేశంలో మరో 100 కొత్త సైనికస్కూళ్లను ఏర్పాటుచేయాలని నాణ్యతాప్రమాణాలతోకూడిన విద్యాబోధనతో విద్యార్థులను జాతీయ విద్యావిధానం పోటీకి తట్టుకునే రీతిలో తయారుచేయాలనినిర్ణయించినట్లు రక్షణ మంత్రి తెలిపారు. కెరీర్ అవకాశాలు, సాయుధదళాల్లో ఉద్యోగలు లభించడం వంటి అన్ని అవకాశాలపైనా ఈ సైనికస్కూళ్లలో బోధన ఉంటుందని రక్షణశాఖ ప్రకటించింది. అలాగే ప్రైవేటు రంగంకూడా ప్రభుత్వంతోకలిసి జాతినిర్మాణంలో పాలుపంచుకునేందుకు అవకాశం కలురగుతోంది. సైనిక స్కూళ్ల బోధనాంశాలతోపాటు అదనంగా అకడమిక్‌ప్లస్ బోధనాంశాలను కూడా విద్యార్థులకు ఈస్కూళ్లలో బోధిస్తారు. ఇప్పటికే సైనిక్‌స్కూల్స్ సొసైటీ పరిధిలో భాగస్వామ్యపద్దతిలోనడుస్తున్న స్కూళ్లు 33వరకూ ఉన్నాయి. ఇపుడు కొత్తస్కూళ్లకు ఆమోదం తెలపడంతో వీటి సంఖ్య 55కి పెరుగుతుందని రక్షణశాఖ చెపుతోంది.

## కొవిడ్ కన్నా నిఫా డేంజర్: ఐసిఎంఆర్

**తిరువనంతపురం, సెప్టెంబరు 16:** కేరళలో నిఫా వైరస్ కేసులు పెరుగుతుండడంపై భారత వైద్య పరిశోధనా మండలి (ఐసిఎంఆర్) ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ ఈ వైరస్‌తో మరణాల రేటు ఎక్కువని హెచ్చరించింది. ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి కంటే కూడా నిఫా వైరస్ ఎక్కువ డేంజరని ఐసిఎంఆర్ చీఫ్ డాక్టర్ రాజీవ్ బాహి పేర్కొన్నారు. కరోనాతో మరణాల రేటు కేవలం 3శాతం మాత్రమే, నిఫా వైరస్‌తో మరణాల రేటు 40 నుంచి 70శాతం ఉంటుందని చెప్పారు. ఈ క్రమంలోనే కేరళలో వైరస్ కేసులు పెరగడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వైరస్‌ను ఎదుర్కోవడానికి వ్యాక్సిన్ తయారు చేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. బాధితుల చికిత్సలో ఉపయోగించే మోనోక్లోనల్ యాంటీబాడీ డోసులను ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మందుతో నిఫా బాధితులు కోలుకుంటారని, విదేశాలలో 14 మంది నిఫా బాధితులు కోలుకున్నారని వివరించారు. కేరళలోని కోజికోడ్‌లో వైరస్ కేసులు పెరుగుతుండడంతో అధికారులు నియంత్రణ చర్యలు చేపట్టారు. వైరస్ బారినపడి చనిపోయిన వారి గ్రామంతో పాటు చుట్టుపక్కల తొమ్మిది గ్రామాల్లో కంటైన్‌మెంట్ ప్రకటించారు. జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. వైరస్ వ్యాప్తి చెందకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు జిల్లా అధికారులు వివరించారు.

## చంద్రబాబు అరెస్టు, భద్రతా లోపాలపై ఎన్ఎస్జి హోంశాఖకు నివేదిక

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 16:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుపై ఆయనకు భద్రతా విధులునిర్వర్తించిన నేషనల్‌సెక్యూరిటీగార్డ్స్ తన నివేదికను హోంశాఖకు అందచేసింది. భద్రతాపరంగా సెక్యూరిటీలోపాలను కూడా ఇందులో ప్రస్తావించినట్లు సమాచారం. చంద్రబాబును అరెస్టుచేసి రాజమండ్రి జైలుకు తరలించిన సమయంలో భద్రతాలోపాలు ఉన్నాయని, ఆయన భద్రతను



విస్మరించిందని ఎన్ఎస్‌జీ వివ రించింది. మాజీసిఎం చంద్రబాబుకు ఎన్ఎస్జీ భద్రత ఉన్న సంగతి తెలి సిందే. జైలులో టిడిపి నేత చంద్ర బాబుకు ప్రాణహాని ఉందని కూడా టిడిపి సీనియర్‌నాయకుడొకరు హెచ్చ రించారు. ఈసందర్భంగా ఎన్ఎస్జీ అధి కారులు అందించిన నివేదికలో కొన్ని సెక్యూరిటీ లోపాలు ఉన్నాయని, అరెస్టు, రిమాండ్‌పరంగా జైలులో ఉంచిన విధానంమొత్తం లోపభూయిష్టంగా ఉందని వివరించింది. ఈనెల 8వ తేదీ రాత్రి ఒంటిగంటనుంచి సెప్టెంబరు పదవిరకూ ఈ అరెస్టుప్రక్రియ కొనసాగిందని, ఎసిబి కోర్టు రిమాండ్, జైలులో సెక్యూరిటీ వంటి అంశాలను ఎన్ఎస్‌జి తన నివేదికలోప్రస్తావించింది. ఈనెల తొమ్మిదవ తేదీ ఉదయం ఆరుగంటలకు ఎపిసిఐడి ఎన్ఎస్జీ భద్రత ఉన్న చంద్రబాబును అరెస్టుచేసి రోడ్డుమార్గంలో విజయవాడకు తరలించారని, ఆ తర్వాత సిఐడి నాయుడిని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, పదవ తేదీ ఎసిబి కోర్టుకు మధ్యాహ్నం 3.30 గంటలకు హాజరుపరిచినట్లు తెలిపారు. నాయుడిని ఎక్కువ సమయం కోర్టు హాలు బయటనే ఉంచారని, ఆసమయంలో సెక్యూరిటీ పటిష్టంగా లేదని వివరించింది. అదేరోజురాత్రి 9.29 గంటలకు బాబును రాజమహేంద్రవరం సెంట్రల్‌జైలుకు తరలించారని, వర్షంలోనే తీసుకువెళ్లారని ఎన్ఎస్జీ నివేదికలో పొందుపరిచారు. జైలు ఆవరణలోకి వెళ్లేసమయంలోనే భద్రతా లోపాలు కనిపించాయని ఎన్ఎస్‌జీ నివేదికలో వెల్లడిస్తూ కమిటీ సమగ్రనివేదికను కేంద్ర హోంశాఖకు, ఎన్ఎస్‌జీ కేంద్రకార్యాలయానికి అందించినట్లు తెలింది.



# సమితి సర్వప్రతినిధుల సభకు ముగ్గురు దేశాధినేతలు గైర్హాజర్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** ఐక్యరాజ్యసమితి ఈనెల 18వ తేదీ నిర్వహించనున్న సర్వప్రతినిధుల సభకు ప్రధాని మోడీతో పాటు రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు గైర్హాజరవుతున్నారు. రానున్న సమావేశాల్లో రెండు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ఉక్రెయిన్ రష్యా యుద్ధం ఒకటి గ్లోబల్‌సౌత్ ఎదు ర్కొంటున్న సమస్యలు సవాళ్లపైనా చర్చించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. కొన్ని దేశాలు ఈ ఉక్రెయిన్ రష్యా యుద్ధం తమ దేశాలపై ఆందోళనకరమైన ప్రభావం చూపిస్తోందని భావిస్తున్నాయి. అలాగే ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ తాను వ్యక్తిగతంగా న్యూయార్క్‌కు మరోసారి వెళ్లనున్నానని, ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధుల సభలో ఈనెల 19వ తేదీన, భద్రతా మండలిలో ఈనెల 20వ తేదీ ప్రసంగించ నున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గెయి లావ్రోవ్ ఈ సదస్సుకు హాజరుకానున్నారు. అయితే ఇద్దరూ ముఖాముః ఎదురవడం అనేది తక్కువేనని తెలుస్తోంది. వారు మాట్లాడుతున్న సమయంలో వీరు ఛాంబర్‌కు బయట ఉంటారని తెలుస్తోంది. భారత విదేశాంగమంత్రి జైశంకర్ ఈ సమావేశాలకు ఈనెల 26వ తేదీ హాజరవుతారు. రష్యా పరంగా విదేశాంగమంత్రి లావ్రోవ్, చైనాపరంగా ఉపాధ్యక్షుడు హ్యాన్‌ఝెంగ్ హాజరవుతారని తెలుస్తోంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధమే ఈ సమావేశంలోప్రధానంగా చర్చకు రానున్నట్లు సమాచారం. అంతేకాకుండా గ్లోబల్‌సౌత్‌కు ఎదురవుతున్న సవాళ్లు, సమస్యలపై మాట్లాడేందుకు ఈసారి ఒక ప్రత్యేకగ్రూప్ కూడా సమితి సమావేశాల్లో ఆవిర్భవిస్తోంది. 2022 లో జరిగిన సర్వప్రతినిధుల సభలో ఉక్రెయిన్ రష్యా యుద్ధం ఉక్రెయిన్ ఆందోళనలను కొంతమేర తక్కువ స్థాయిలోనే చర్చించారు. వీటికంటే సుస్థిర లక్ష్యాల సాధన, 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించాలన్న తపన పెరుగుతున్న పేదరికం, వాతావరణ పరిరక్షణ వంటి వాటికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ఈసారి కూడా వాటికే అధికప్రాధాన్యం ఉండవచ్చని అంచనా. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రగతిని సమీక్షించేందుకుసాధారణ సభ అధ్యక్షుడు ట్రినిడాడ్ టొబాగో అధ్యక్షుడు డెన్నిస్‌ఫ్రాన్సిస్ ఈసారిప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని తెలుస్తోంది. అదికూడా ఈనెల 18,19 తేదీల్లోనే ఉంటుందని తెలుస్తోంది. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఈ సారి సభలోప్రారంభోపన్యాసంచేస్తారు. బైడెన్ తన ప్రసంగంలో భద్రతామండలిలో సంస్కరణలను ప్రస్తావిస్తారా లేదా అన్నది చూడాలి. భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించడంపైనా బైడెన్ ఇప్పటికే హామీ ఇచ్చారు. వీటితో పాటు నల్లసముద్రం ఆహార ఉత్పత్తుల కార్యాచరణ కూడా చర్చల్లోకి రావచ్చు. ఈ సదస్సు కోసమే జెలెన్స్కీ సదస్సుకు హాజరవుతారని చెపుతున్నారు. కాప్20 సదస్సుకు అనుబంధంగా వాతావరణ మార్పులపైనా ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. ఈ కీలక సమావేశాలకు ఈ మూడుదేశాల అధినేతలు ఈసారి హాజరుకావడంలేదు. వారి ప్రతినిదులను మాత్రమే పంపిస్తున్నారు.



## బారాముల్లా ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతం

**శ్రీనగర్, సెప్టెంబరు 16:** రాష్ట్రంలోని బారాముల్లా జిల్లాలో ఉన్న వాస్తవాధీనరేఖవెంబడి భారత్‌లోకి చొరబడేందుకు యత్నిస్తున్న ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఉత్తరకాశ్మీర్‌జిల్లాలోని ఊరిసెక్టార్‌లో హత్లాంగా ప్రాంతంలో ఈ ఆపరేషన్ కొనసాగింది. ఆర్మీ, జెకె పోలీస్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు సంయుక్త ఆపరేషన్‌లో ఈ చొరబాటు కుట్రలను తిప్పికొట్టినట్లు తెలిపారు. ముగ్గురు ఉగ్ర వాదులు భారత్‌వైపు చొరబడేందుకు విఫలయత్నం చేసారని, వీరికదలికలపై వెంటనే దళాలకు సమాచారం అందించినట్లు చినార్‌కార్ప్స్ విభాగం వెల్లడించింది.

ఇద్దరు ఉగ్రవాదుల మృతదేహాలను గుర్తించామని, పాకిస్థానీ పోస్టునుంచి ఇటు వైపు కాల్పులు వచ్చాయని మూడో ఉగ్రవాది మృతదేహం స్వాధీనంచేసుకునేందుకువెళుతున్న తరుణంలోనే పాకిస్తాన్ పోస్టునుంచి కాల్పులు వచ్చినట్లు చినార్‌కార్ప్స్ విభాగం వెల్లడించింది.

## ప్రమాదకరమైన కుక్కలపై నిషేధం విధించాం: రిషి సునాక్



**లండన్, సెప్టెంబరు 16:** ఒక దేశ ప్రధానే కుక్కల గురించి మాట్లాడంటే ఆ దేశంలో కుక్కల బెడద ఎంత ఉందో అర్ధం చేసుకోవచ్చు. బ్రిటన్‌లో కొద్ది రోజులుగా కుక్క కాట్లు పెరిగిపోతున్నాయి. దీనిపై ఆ దేశ ప్రధాని రిషి సునాక్ స్పందించారు. ప్రమాదకరమైన శున జాతిపై నిషేధం విధించామని చెప్పారు. యుకెలో అమెరికన్ ఎక్స్ఎల్ బుల్లి కుక్కలు ప్రమాదకరంగా మారాయని, వీటిపై నిషేధం విధించామని ఆయన ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఎక్స్‌లో పోస్టు చేశారు. తన విడియోలో ఈ జాతి కుక్కలు ప్ర మాకరమైనవి అని ప్రధాని అన్నారు. 'ప్రమాదకరమైన కుక్కల చట్టం ప్రకారం ప్రభుత్వం ఈ జాతిని నిషేధిస్తుంది. సంవత్సరం చివరి నాటికి కొత్త చట్టాలు అమల్లోకి వస్తాయని' ఆయన తెలిపారు. కుక్కలు దాడిచేసిన విడియోలు కూడా పోస్ట్ చేశారు. చిన్న పిల్లలపై ఈ కుక్కలు ఎక్కువగా దాడి చేస్తున్నాయని అన్నారు. అతని విడియోపై నెటిజన్లు స్పందించడానికి ఎక్కువ పసమయం పట్టలేదు. వీరిలో చాలా మంది ఈ ప్రకటనపై తమ అసంతృప్తిని వ్యక్తంచేశారు.' అమెరికన్ ఎక్స్ఎల్ బుల్లి కుక్క మా కమ్యూనిటీలకు ప్రమాదకరమని స్పష్టమైంది. ఈ జాతిని నిర్వచించడానికి, నిషేధించడానికి నేను అత్యవసర పనిని ఆదేశించాను. తద్వారా మేము ఈ హింసాత్మక దాడులను ముగించి ప్రజలను సురక్షితంగా ఉంచగలము' అని రిషి సునాక్ విడియోని ఎక్స్‌లో షేర్ చేస్తూ రాశారు. ఇటీవల సమాజంలో జరుగుతున్న దాడుల దృష్ట్యా ఈ జాతిని నిషేధించాలని విడియోలో మాట్లాడాడు. ఈ విడియో షేర్ చేయబడినప్పటి నుంచి విడియో 1.2 మిలియన్లకుపైగా వ్యూస్‌తో వైరల్‌గా మారింది. ప్రధాని నిర్ణయాన్ని కొందరు ఖండిస్తే, మరికొందరు జాతికి అనుకూలంగా మాట్లాడారు. చాలా మంది సమస్య యజమానులది, జాతి కాదు అని వాదించారు. ప్రస్తుతం యుపిలో నాలుగు కుక్క జాతులు నిషేధించారు. వాటిలో జపనీస్ టోసాస్, ఫిలా బ్రసిలీరోస్, డోగో అర్జెంటినోస్, పిట్ బుల్ టెర్రియర్లు. ఎవరైనా నిషేధిత కుక్క జాతిని కలిగి ఉన్నారని తేలితే వారికి అపరిమిత జరిమానాతో పాటు ఆరు నెలల వరకు జైలు శిక్ష విధించబడుతుంది.

## భావప్రకటనా స్వేచ్ఛ విద్వేషపూరితంగా మారకూడదు కీలక వ్యాఖ్యలు చేసిన మద్రాస్ హైకోర్టు



**చెన్నై, సెప్టెంబరు 16:** తమిళనాడు మంత్రి, డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ క్రమంలో మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భావప్రకటనా స్వేచ్ఛ అనేది విద్వేషపూరితంఆ మారకూడదని పేర్కొంది. అపోజిషన్ టు సనాతన అనే అంశంపై విద్యార్థులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేయాలంటూ ఓ కళాశాల జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీని విచారణలో భాగంగా జస్టిస్‌ఎన్.శేషసాయి సనాతన ధర్మం అంశం చుట్టూ జరుగుతోన్న చర్చపై ఆందోళన వ్యక్తం చేశారు. అంటరానితనం సహించలేనిది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 అంటరానితనాన్ని నిర్మూలించినట్లు ప్రకటించినందున ఇక దేశంలో దానికి స్థానం లేదు.

అలాగే భావవ్యక్తీకరణ స్వేచ్ఛ ప్రాథమిక హక్కు కాకపోతే భావప్రకటనా స్వేచ్ఛ అనేది విద్వేషపూరితంగా మారకూడదు. మరీ ముఖ్యంగా మతానికి సంబంధించిన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు.

# బెట్టింగ్ యాప్ స్కామ్.. బాలీవుడ్‌లో కలకలం!


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** దేశంలో బెట్టింగ్ యాప్ మాటున జరుగుతున్న స్కామ్ ఒకటి వెలుగుచూసింది. మహదేవ్ బెట్టింగ్ యాప్ ముసుగులో హవాలా మార్గంలో సొమ్ము తరలి స్తున్నట్లు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ గుర్తిం చింది. రూ.417 కోట్ల విలువైన ఆస్తులను ఇడి సీజ్ చేసింది. ఈ కేసులో బాలీవుడ్‌కు చెందిన పలువురి పేర్లు తాజాగా వెలుగుచూడడం కలకలం రేపుతోంది. మహదేవ్ బెట్టింగ్ యాప్ నిర్వాహకుల్లో ఒకరి పెళ్లికి వీరు హాజరవడమే ఇందుకు కారణం. దీంతో వారికి ఇడి సమన్లు జారీ చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. సౌరభ్ చంద్రఖర్, రవి ఉప్పల్ దుబాయ్ కేంద్రంగా దేశంలో మహదేవ్ బెట్టింగ్ యాప్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ముసుగులో మనీలాండరింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఇడి గుర్తించింది. ఈ నెట్‌వర్క్‌తో



సంబంధం ఉన్న కోల్‌కతా, భోపాల్, ముంబయి వంటి తదితర నగరాల్లో సోదాలు నిర్వహించింది. మనీ లాండరింగ్‌కు సంబంధించి కొన్ని ఆధారాలు సంపాదించింది. మొత్తం రూ.417 కోట్ల ఆస్తులను ఇడి సీజ్ చేసింది. బెట్టింగ్ యాప్ ద్వారా వచ్చే మొత్తాన్ని ఆఫ్‌షోర్ ఖాతాలకు తరలించేందుకు హవాలా మార్గాన్ని అనుసరిస్తున్నట్లు ఇడి వెల్లడించింది. కొత్త యూజర్లను ఆకట్టుకోవడానికి ఈ బెట్టింగ్ యాప్ పెద్ద ఎత్తున ప్రకటన కోసం ఖర్చు చేసినట్లు తెలిపింది. మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లలో ఒకరైన సౌరభ్ చంద్రకర్ వివాహం ఈ ఏడాది ఫిబ్రవరిలో యుఎఇలో జరిగింది. ఇందుకోసం రూ.200 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది. బాలీవుడ్ సెలబ్రిటీలను ఆహ్వానించినట్లు ఇడి గుర్తించింది. ఈ వివాహ వేడుకకు బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్, సన్నీలియోని, నేహాకక్కర్, అతిఫ్ అస్లమ్, రహత్ ఫతేహ్ అలీఖాన్, అలీ అస్గర్, విశాల్ దద్లానీ తదితరులు హాజరయ్యారు. వీరి కోసం ఓ ప్రైవేట్ జెట్‌ను సైతం ఏర్పాటు చేసినట్లు ఆంగ్లమీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమం కోసం ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీకి రూ.112 కోట్లు హవాలా మార్గంలో నిర్వాహకులు చెల్లించినట్లు ఇడి గుర్తించింది. ఒక్క హోటల్ గదుల కోసమే రూ.42 కోట్లు వెచ్చించినట్లు తెలిసింది. మరో నిర్వాహకుడు రవి ఉప్పల్ నిర్వహించిన మరో పార్టీకి బాలీవుడ్ సెలబ్రిటీలు హాజరైనట్లు తెలిసింది. ఈ క్రమంలో హవాలా మార్గంలో వచ్చిన సొమ్మును బాలీవుడ్ సెలబ్రిటీలకు ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు చెల్లింపులు చేసినట్లు తెలిసింది. దీంతో బాలీవుడ్ సెలబ్రిటీలకు ఇడి సమన్లు ఇచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తున్నాయి.

## కెనడాలో విద్యార్థిపై దాడి ఖండించిన భారత్

**ఒట్టావా, సెప్టెంబరు 16:** కెనడాలో సిక్కు విద్యార్థిపై జరిగిన దాడిని వాంకోవర్‌లోని భారత దౌత్యకార్యాలయం తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరింది. బస్సు దిగి వెళ్లిపోతున్న 17 యేళ్ల సిక్కు విద్యార్థిపై మరో టీనేజర్ పెప్పర్ స్ప్రేను



చల్లాడు. ఐదు రోజుల క్రితం ఈ ఘటన జరిగిందని కథనాలు వెలు వడ్డా యి. ఈ ఘటనకు ముందు బాధితుడు. ఇతర విద్యార్థుల మధ్య వాగ్వాదం జరిగినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. దీనిపై దౌత్యకార్యాలయం స్పందిస్తూ, ఘటనపై దర్యాప్తు జరిపి, కారకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరింది. అలాగే ఈ ఘటనపై కెలౌనా సిటీ కౌన్సిలర్ మోహినీ సింగ్ మీడియాతో మాట్లాడారు.' చదువుపరంగా ఆ పిల్లాడు చురుగ్గా ఉంటాడు. ప్రస్తుతం అతడు షాక్‌లోకి వెళ్లిపోయాడు. ఇండో-కెనడియన్ కమ్యూనిటీ ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తంచేసింది' అని అన్నారు. ఇదిలా ఉండగా, ఈ యేడాది ఈ తరహాలో జరిగిన రెండో ఘటన ఇది. మార్చి నెలలో భారత సిక్కు విద్యార్థి గగన్‌దీప్ సింగ్ దాడికి గురయ్యాడు.

## మహారాష్ట్రలో ఒకే ఆసుపత్రిలో 179 మంది చిన్నారులు మృతి!

**ముంబయి, సెప్టెంబరు 16:** మహారాష్ట్రలోని నందూర్బర్ జిల్లా సివిల్ ఆసుపత్రిలో మూడు నెలల్లో 179 మంది చిన్నారులు మరణాలు నమోదు కావడం కలకలం రేపుతోంది. ప్రభుత్వ డేటా ప్రకారం జులైలో 75 మంది, ఆగస్టులో 86, సెప్టెంబరు ఇప్పటి వరకు 18 మరణాలు నమోదయ్యాయి. ఈ మరణాలకు పోషకాహారలోపమే ప్రధాన కారణంగా భావిస్తున్నారు. నందూర్బర్ జిల్లా మెడికల్ ఆఫీసర్ సావన్ కుమార్ మాట్లాడుతూ డేటాను పరిశీలిస్తే జులైలో 75, ఆగస్టులో 86, సెప్టెంబరులో 18 మంది చిన్నారులు చనిపోయారు. ఈ మరణాలకు ప్రధాన కారణాలు బరువు తక్కువతో పుట్టడం, బర్త్ అసెక్సియా, సెప్సిస్, శ్వాసకోశ వ్యాధులు అని తెలిపారు. మొత్తం మరణాల్లో అప్పుడే పుట్టిన శిశువు నుంచి నాలుగు వారాల్లోపువారు 71 శాతం ఉన్నారు. నందూర్బర్ జిల్లాలోని రెండు తాలూకాల్లోనే కనీసం 60 శాతం మరణాలు నమోదయ్యాయి. గ్రామాలకు యేడాది మొత్తం కనెక్టివిటీ లేకపోవడం, రోడ్ల సమస్య, అంబులెన్స్ ఈ ప్రాంతాల్లోకి వెళ్లలేకపోవడమే మరణాలకు ప్రధాన కారణం. నెట్‌వర్క్ కనెక్టివిటీ సమస్య వల్ల రోగికి సంబంధించిన సమాచారం ఆలస్యంగా అందుతుంది. రోగి ఆసుపత్రికి చేరుకోవడంలో జాప్యం జరుగుతోంది. చాలా మంది మహిళలకు రక్తహీనత ఉంటుంది. దీని ఫలితంగా ప్రసవ సమయంలో సమ్యలు వస్తాయి అని చీఫ్ మెడికల్ ఆఫీసర్ అన్నారు. సమస్య పరిష్కారం గురించి చీఫ్ మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ మరణాల సంఖ్యను తగ్గించడానికి మేము మిషన్ లక్ష్యపేరుతో 84 రోజుల కార్యాచరణ ప్రారంభించాం. ఈ మిషన్‌లో భాగంగా ఎఎన్‌సిని 42 రోజులు, పిఎన్‌సిని 42 రోజులపాటు ప్రతిరోజు సందర్శించి పర్యవేక్షిస్తాం ఈ కార్యాచరణతో మరణాల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తాం. ఫలితాలు రెండు మూడు నెలల్లో కనిపిస్తాయి అని ఆయన వ్యాఖ్యానించారు.

## రైల్వేలో స్వచ్ఛత పక్షోత్సవం ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** పరిశుభ్రత భారతావని కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం అవుదామని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ అన్నారు. స్వచ్ఛ రైలు-స్వచ్ఛభారత్ తొమ్మిదవ వార్షికోత్సవం స్థానిక రైల్వేస్టేషన్ ప్రాంగణంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ నెల 16 నుంచి అక్టోబర్ 02 వరకు జరిగే



స్వచ్ఛతా పక్షోత్సవంలో పర్యావరణ, గృహ సంరక్ష విభాగం సీనియర్ డివిజనల్ మేనేజర్ శీతల్ బన్సల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఆర్ఎం మనీష్ అగర్వాల్ రైల్వే సిబ్బందిచే స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. పక్షోత్సవ కార్యక్రమంలో తొలిరోజు జరిగిన స్వచ్ఛత అవగాహన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే తాము వినిపించే పరిసర ప్రాంతాలను నిత్యం శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. పరిసరాల పరిశుభ్రత సమతుల్యంగా ఉన్నప్పుడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం పరిసర ప్రాంతాలను శుభ్ర పరిచే శ్రమదాన, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎంలు కె.సూర్యనారాయణ, సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి గజలక్ష్మి, సీనియర్ డిఎంఇసి అండ్ డబ్ల్యూ శీతల్ బన్సల్, సీనియర్ డిపిఓ జయశంకర్‌చౌహాన్, సీనియర్ డిసిఎం మనోజ్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబు, సీనియర్ డిఎంఇ మంగాచార్యులు, రైల్వే విద్యుత్ విభాగం సీనియర్ డివిజన్ ఇంజినీర్లు సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, సూర్యనారాయణ, సీనియర్ డిఇఎన్ కో-ఆర్డినేషన్ అక్కిరెడ్డి, సీనియర్ డిఓఎం డాక్టర్ శ్రావణ్‌కుమార్, డిఎస్‌సి మురళీకృష్ణ, ప్రత్యేక పనుల విభాగం ఎడిఇన్ రామస్వామి, రైల్వే ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బి.మధుసూదనరావు, పిఆర్ఐ మురళీధర, స్టేషన్ మేనేజర్ జార్జ్ డానియల్, సీనియర్ డిఇఎన్ హెచ్ఎం కార్యాలయం సీనియర్ సెక్షన్ ఇంజినీర్లు శివారెడ్డి, నీలకంఠ ప్రసాద్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, స ఈనియర్ సబార్డినేట్లు, సిబ్బంది, రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో రైల్వే పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సొంత పార్టీకే షాక్ ఇచ్చిన చత్తీస్‌గఢ్ డిప్యూటి సిఎం

**రాయ్‌పూర్, సెప్టెంబరు 16:** ఛత్తీస్‌ఘర్ కాంగ్రెస్ రాజకీయాల్లో ఒక్కసారిగా పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ నేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి టిఎస్ దేవ్‌సింగ్ ఒక్కసారిగా ప్లేటు మార్సేఆరు. ఆయన ప్రధాని నరేంద్ర మోడీపై ప్రశంసల వర్షం కురిపించారు. తమ రాష్ట్రానికి ప్రధాని మోడీ ఎన్నో ఇచ్చారంటూ పొగడ్తలతో ముంచెత్తారు. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో క్రిటికల్‌కేర్ బ్లాక్‌లకు ప్రధాని శంకుస్థాపన చేసారు. ఒక లక్ష సికిల్‌సెల్ కౌన్సెలింగ్‌కార్డులను పంపిణీచేయడంతోపాటు అనేక ఇతర భారీ ప్రాజెక్టులనుప్రకటించారు. అంతకుముందు తమ రాష్ట్రానికి వచ్చిన ప్రధానిమోడీని స్వాగతించిన టిఎస్ దేవ్‌సింగ్ మోడీతోకలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మార్గదర్శకత్వంలో మేం రాష్ట్ర అభివృద్ధికోసం పనిచేస్తున్నామని, మోడి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పట్ల ఎప్పుడూ వివక్షచూపించలేదని అన్నారు. ఇపుడు కూడాప్రధానిమోడీ రాష్ట్రానికి ఏదో ఇచ్చేందుకే వచ్చారని, ఇప్పటికే ఆయన రాష్ట్రానికి ఎన్నో ఇచ్చారని, ఎన్నో భారీ ప్రాజెక్టులకు శంకు స్థాపనలు చేసారని అన్నారు. భవిష్యత్తులో కూడా మరెన్నో ప్రాజెక్టులు ఇస్తారని ఆశిస్తున్నట్లు దేవ్‌సింగ్ చెప్పారు. అయితే 2018లో కాంగ్రెస్ విజయం సాధించాక సీఎం పీఠం కోసం భూపేష్ భాగెల్, టిఎస్‌దేవ్‌ల మధ్య గట్టిపోటీ ఏర్పడింద.ఇ చివరికి హైకమాండ్ బాఘెల్‌కే బాద్యతలు అప్పగించింది. అప్పటి నుంచే దేవ్ పరోక్షంగా తన అసంతృప్తిని వ్యక్తంచేస్తూ వచ్చారు. కాంగ్రెస్‌కు విధేయమతగా ఉన్నందుకు గాను పార్టీ అధిష్టానం ఆయనకు డిప్యూటి సిఎంగా నియమించింది.

ఇపుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిఎస్‌దేవ్ ప్రధానిపై ప్రశంసలు కురిపించడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ దెబ్బతో కాంగ్రెస్ పార్టీ ఇరకాటంలో పడింది. చూస్తుంటే ఎన్నికలపుడు టిఎస్‌దేవ్ ఊహించని ట్విస్ట్ ఇవ్వబోతున్నట్లు కనిపిస్తోందని ఛత్తీస్‌ఘర్ కాంగ్రెస్‌నేతలు పేర్కొంటున్నారు.

## బెంగాల్‌లో బిసిసిఐ మాజీ చీఫ్ గంగూలీ ఉక్కుపరిశ్రమ ఏర్పాటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:** క్రికెట్‌తోపాటు పారిశ్రామికరంగంలో కూడా బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్‌గంగూలీ దూసుకుపోతున్నారు. పశ్చిమబెంగాల్‌లో మూడవ స్టీల్‌ఫ్యాక్టరీని ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. 2007లోనే ఒక చిన్న స్టీల్‌ఫ్యాక్టరీని ప్రారంభించామని, ఐదారునెలల్లో మెదినిపూర్‌లోని సల్బోనిలో మరో కనఒత్త స్టీల్‌పరిశ్రమను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.



రాష్ట్రఅభివృద్ధికిప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందని, అంతేకాకుండా 55 ఏళ్లకిందట మా తాతయ్య ప్రారంభించిన వ్యాపారానికి రాష్ట్రప్రభుత్వం ఎంతో మద్దతుగా నిలిచిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం గంగూలీ పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తోపాటే స్పెయిన్‌పర్యటనలో ఉన్నారు. ఇన్వెస్టర్లను ఆహ్వానించేందుకు వివిధ దేశాలు పర్యటిస్తున్న బెంగాల్ సీఎం బృందంలో ఇపుడు గంగూలీ కూడా ఉన్నారు. అలాగే సోషల్‌మీడియా ఎక్స్‌వేదికగా బెంగాల్ సంస్థల్లో స్పానిష్‌బాషను ప్రవేశపెడుతున్నట్లు పోస్టులు పెట్టారు. అయితే బెనర్జీ పర్యటనను ప్రతిపక్ష బిజెపి విమర్శించింది. కేవలం వెకేషన్‌కోసమే ఆమె స్పెయిన్‌కువెళ్లారని దెప్పిపొడిచింది.

## దేశంలో కరోనా తాజా కేసులు - 72

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 72 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,107కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,65,524మంది కోలుకోగా 554 మంది దేశంలోనిఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,029కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.దేశంలో కరోనా బారినపడి కోలుకుంటున్న రికవరీ రేటు 98.82 శాతంగా ఉంది.

# ఆన్‌లైన్‌లో గణపతి పూజా సామగ్రి

చవితినాడు పూజ ఒకెత్తయితే.. కావాల్సిన ప్రతి సమకూర్చుకోవడం మరొకెత్తు. అన్నీ ఒకచోట దొరకవు. పత్రిలో కొన్ని మనకు పరిచయం ఉండదు. ఇక ఉద్యోగినులైతే ఆ రోజే అన్నీ సమకూర్చుకోవాలి. అది ఇంకా శ్రమ. ఈ చిక్కులను దూరం చేస్తూ కొన్ని సంస్థలు ఆన్‌లైన్ సాయమందిస్తున్నాయి. ఇంటికే కావాల్సిన సామగ్రినంతా తెచ్చిస్తున్నాయిలా.



◆ వినాయక పూజ పరమార్థం ప్రకృతి ద్వారా మనకు మేలు చేసుకోవడమే. అలాంటప్పుడు రసాయనాలతో కూడుకున్నవి వాడటం వల్ల ప్రయోజనం ఏముంటుంది? అందుకే సేంద్రియ కుంకుమ, పసుపులతోపాటు 21 రకాల పత్రి, ప్రతిమను వస్త్ర సంచిలో ఇస్తున్నా 'గణేష్ పూజా కిట్' వాళ్లు. దీనికి కొంత మొత్తం కూడా తీసుకుంటారు. వడపప్పు, బెల్లం, లడ్డూ ప్రసాదాన్నీ అందిస్తున్నారు. వీటిని గ్రామాల నుంచి సేకరించి, అక్కడి వారికి ఆదాయం కల్పించడం వీరి ఉద్దేశమట. తెలంగాణ, ఆంధ్రాతోపాటు కర్ణాటక మహారాష్ట్రాకూ డెవలివరీ చేస్తున్నారు.

◆ ఆరాధ్య ఇన్' వాళ్లే పూజకు సంబంధించిన 30 రకాల వస్తువులతోపాటు పత్రి, గణపతి ప్రతిమనూ అందిస్తున్నారు. ప్రసాదం, పూలు, పండ్లు వరకూ తెచ్చుకుంటే నిశ్చింతగా పూజ చేసుకోవచ్చు. వీరి సేవలు ఆంధ్రా, తెలంగాణాల్లో ఉన్నాయి.

◆ పత్రి స్వయంగా తెచ్చుకుంటేనే మాకు సంతృప్తి అనుకునేవారికి 'తాంబూలం' 'పిలిగ్రిమెయిడ్, మై పూజా బాక్స్, ఇ-పూజా స్టోర్ వంటివి సాయపడతాయి. వ్రత కల్ప పుస్తకం, స్వామి వారికి పంచె, కండువా, పాలవెల్లి దగ్గర్నుంచి పూజకు సంబంధించిన వస్తువులన్నీ పంపుతారు. ఈ కామర్స్ వేదికలూ ఈ సేవలను అందిస్తున్నాయి. కొన్ని సంస్థలు కిట్‌లతోపాటు తాజాపూలు, పండ్లనూ సరఫరా చేస్తున్నాయి. ఈ చవితికి ఆన్‌లైన్ సేవలను అందుకొని హడావుడి లేకుండా ప్రశాంతంగా పూజను చేసుకోండి. ప్రయత్నించండి మరి! అలాగే అవి పరిచయం లేని సంస్థలైతే ఒకటికి రెండుసార్లు చెక్‌చేసుకోవడం మర్చిపోవద్దు. ❑

# మహిళా సాధికారత కోసం ..

**మహిళా సాధికారత కోసం తన కెరియర్‌ను వదులుకున్నారు ఈమె. దేశవ్యాప్తంగా వేలాదిమందికి పుట్టగొడుగుల పెంపకంలో శిక్షణనిచ్చి ఆర్థికస్వావలంబన కల్పించారు. 'మష్రూం లేడీ ఆఫ్‌ఉత్తరాఖండ్'గా పేరు తెచ్చుకున్న డాక్టర్ హిరేషా వర్మం మనోగతమిది.**

నాన్న సైన్యంలో కమాండెంట్. దీంతో దేశ సరిహద్దు ప్రాంతాల్లోనే నా బాల్యమంతా గడిచింది. నాసిక్‌లో డిగ్రీ, చెన్నై నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హెచ్‌ఆర్‌లో హ్యూమన్ రిసోర్స్‌లో మాస్టర్స్ చదివా. దూరవిద్యలో ఎంబిఎ తర్వాత టాటా టెలికాంలో రెండేళ్లు ఉద్యోగం చేశా. ఆ అనుభవంతో 'హంజెన్ టెక్నాలజీస్' 2010లో హంజెన్ కన్సల్టెంట్స్ ప్రాకంభించా. ఉత్తరాఖండ్‌ను 2013లో వరద ముంచెత్తింది. సహాయక చర్యల్లో పాల్గొనడానికి ఓ ఎన్జీవోతో కలిసి.. దుస్తులు ఆహారం, నిత్యావసర వస్తువులూ అందించా. మగవాళ్లు పట్టణాలకు వలస వెళ్లడంతో పిల్లలు, మహిళలే అక్కడెక్కువ కనిపించారు. నిరక్షరాస్యతతో వారెవరికీ ఉపాధిలేదు. అడవి నుంచి కట్టెలు తెచ్చి అమ్మి పిల్లలను పోషిస్తుంటారు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాతా వారే గుర్తొచ్చేవారు. నావంతు సాయమేదైనా చేయాలనిపించింది.

**శిక్షణ ఇచ్చి.....** ఆ పర్వత ప్రాంతాల్లో పుట్టగొడుగుల పెంపకం విజయవంతం అవుతుందని తెలిసింది. అందులోనే వారికి శిక్షణనిస్తే మంచిదనిపించి అధ్యయనం ప్రారంభించా. నిపుణులను కలుసుకున్నా. సోలాన్‌లోని ఐసిఏఆర్-డైరెక్టరేట్ ఆఫ్ మష్రూమ్ రిసెర్చ్ (డిఎమ్మార్) సెంటర్‌లో శిక్షణ తీసుకున్నా. ప్రభుత్వ శిక్షణా తరగతుల్లో చేరి మెలకువలు తెలుసుకొన్నా. మా క్వార్టర్స్‌లోని చిన్న గదిలో ఆయిస్టర్ పుట్టగొడుగులు పెంచా. ఆ తర్వాత ఉత్తరాఖండ్‌కెళ్లి మహిళలను కలుసుకొని వీటి పెంపకం ద్వారా ఉపాధి పొందొచ్చంటే ఎవరూ నమ్మలేదు. వాటి వల్ల కలిగే లాభాలను వివరించా. ఉచిత శిక్షణనిచ్చి, దానికి కావాల్సినవన్నీ అందించా. మొదట అయిదుగురు, ఆ తర్వాత 10 మంది వచ్చారు. ఇప్పుడా సంఖ్య 5 వేలకు చేరింది. వారు పండించేవాటిని మార్కెటింగ్ చేయడానికి 2015లో 'హన్ ఆగ్రో కేర్' ప్రారంభించా. రూ.60 లక్షల బ్యాంకు రుణంతో యూనిట్‌నీ మొదలుపెట్టా.



**తెలంగాణాలోనూ...** చైనా వెళ్లి ఈ సాగు గురించి మరింత తెలుసుకొన్నా, డీఎమ్మార్ సహకారంతో హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్మూ-కశ్మీర్, మహారాష్ట్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వేలమంది మహిళలకు శిక్షణనిప్పించి ఆర్థిక స్వావలంబన పొందేలా చేస్తున్నా. హైదరాబాద్ మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వైజాగ్ భారతీయ ఇంజినీరింగ్ సైన్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ సహకారంతో మహిళలకు శిక్షణ ఇప్పిస్తున్నా. ఈ సాగుకుకావాల్సిన సేంద్రియ ఎరువును ప్రభుత్వమే అందించేది. కొవిడ్‌లో పంపిణీ ఆగింది. దీంతో సొంతంగా ఎరువు తయారీ నేర్పించా. ఇది కూడా వారికి ఉపాధి మార్గమైంది. అలగే ఆర్డర్లు లేక పండించిన పుట్టగొడుగులు వృథా కాకుండా పచ్చళ్లు అప్పడాలు, కుకీస్ వంటివాటి తయారీలో శిక్షణనిచ్చా. చైనా, ఇండోనేషియాల నుంచి మెడిసినల్ మష్రూమ్‌లు వనకు దిగుమతి అవుతుంటాయి. వీటి పెంపకాన్ని నేర్చుకొని శిక్షణనిచ్చా. మిగతవాటికన్నా వీటి ధర 5వ రెట్లు ఎక్కువ. గతంలో ఉపాధి లేనివారంతా నెలకిప్పుడు రూ.15 వేల ఆదాయం పొందుతున్నారు. విదేశాలకూ ఎగుమతి చేస్తున్నాం. అలాగే 'హన్ ఆగ్రో కేర్ టర్నోవర్ రూ.3 కోట్లు. ఎంటర్‌ప్రైజింగ్ ఉమెన్ ఆంధ్ర ప్రెన్యూర్, 'మష్రూం లేడీ ఆఫ్ ఉత్తరాఖండ్ వంటి 50కిపైగా అవార్డులను అందుకోవడం గర్వంగానూ ఉంది. ❑



# ఆడ,మగ తేడాలెందుకు?

**పిల్లలను ఆడ, మగ తేడా లేకుండా** పెంచాలంటున్నారు నిపుణులు. ప్రస్తుతం ఇద్దరికీ సమానంగానే చదువు చెప్పించడం, ఉద్యోగర్హతలను అందించడంలో తల్లిదండ్రులు ముందడుగు వేస్తున్నారు. అయినా.. 'జెండర్ న్యూట్రల్ లైఫ్ స్కిల్స్'ను ఇంటి పనుల వంటివాటితో చిన్నప్పుడే పిల్లలకు నేర్పించాలని చెబుతున్నారు. అన్నం తిన్న కంచం నుంచి తాగిన కాఫీ కప్పు వరకు ఇంట్లో అక్క లేదా చెల్లి కడగాల్సిందే. ఆడపిల్లలా నీకెందుకురా ఆ పనులు అంటూ అబ్బాయిలను మందలించే అలవాట్లు ప్రస్తుతం



కాస్తంత తగ్గాయి. అయినా ఎవరి పని వాళ్లు చేసుకోవడాన్ని బాల్యం నుంచే అలవరచడం మంచిది. ఇంట్లో ప్రతి పనినీ చేసే విధానాన్ని పిల్లలకు అలవరచాలి. అవసరం అయితే పనుల్ని విభజించి కొన్ని పనులు ఒక వారం ఒకరికి, తర్వాత మరొకరికి కేటాయించాలి. ఫలానా పని అమ్మాయిలదే అని కాకుండా ఏ పనైనా ఎవరైనా చేయొచ్చు అనే ఆలోచనాధోరణి చిన్నప్పటి నుంచే ఆడ, మగ ఇద్దరికీ అలవాటవ్వాలి. ఆడపిల్లలు, మగపిల్లలనే తేడా లేకుండా సమానంగా పనులు నేర్పించగలిగితే వారిలో పెడధోరణి కనిపించదు.

**వంటింట్లో...** మగపిల్లలను కూరగాయలు తరగమని, ఆడపిల్లలను వారికి సాయం చేయమని చెప్పాలి. లేదా ఇద్దరినీ కలిసి వంట చేయడం నేర్చుకోమనాలి. దీంతో సమానత్వమే కాదు, పోషక విలువల గురించీ తెలుసుకుంటారు. ఆహారంపై అవగాహన తెచ్చుకుంటారు. రోజూ కనీసం అరగంటైనా వంటింట్లో పిల్లలకు అవకాశ మివ్వాలి. దాని కోసం చదువు, క్రీడల సమయాన్ని సమన్వయం చేసుకోవడం నేర్పిస్తే చాలు. వంటలో కావాల్సిన నైపుణ్యాలూ వస్తాయి.

**ఆర్థికపరమైన...** ఇంటికయ్యే ఖర్చుల నుంచి వారి చదువుల వరకు పిల్లలకు అన్నీ చెప్పాలి. ఒక నెలకు.. వారినే ప్రణాళిక వేయమనాలి. సలహాలు మాత్రమే ఇస్తూ గమనించాలి. వారిలో ఎవరు చురుకుగా నిర్ణయాలు తీసుకుంటున్నారో, తేలికగా సమస్యలను పరిష్కరిస్తున్నారో.. గుర్తించి, మిగతా వారికి ఆ నైపుణ్యాలను అవతలివారి నుంచి నేర్పించాలి. ప్రతి అంశంప్రతి ఒక్కరికీ తెలియాల్సిన అవసరం ఉందని చెప్పాలి. ఇవన్నీ వారిలో ఆర్థికప్రణాళికపై అవగాహనను పెంచుతాయి.సమానంగా బాధ్యతలు నిర్వర్తించే తీరు అలవడుతుంది.

**మర్యాదలో..** తల్లిదండ్రులు ఒకరికొకరు గౌరవ, మర్యాదలిచ్చుకోవాలి. తల్లిని తండ్రి అగౌరవ పరచడం, మాటలతో వేధించడం వంటివన్నీ పిల్లల మనసులో ముద్రపడతాయి. ఆడపిల్లంటే గౌరవం ఉండక్కర్లేదు అనే భావం మగపిల్లల మనసులో పేరుకుపోయే ప్రమాదం ఉంది. ఆ తర్వాత వాళ్లు కూడా తల్లినే కాదు. బయటి అమ్మాయిలను కూడా అగౌరవపరచడానికి వెనుకాడరు. అలాకాకుండా పెద్దవాళ్ల మంచి ప్రవర్తన ప్లిలకు పాఠాలుగా మారితే, వారు శారీరక, మానసిక వికాసం పొందుతారు. మంచి వ్యక్తులుగా ఎదుగుతారు. ❑

## చెలి చిట్కా

వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘనపదార్థా లను మానేసి, కేవలం ద్రవపదా ర్థాలను మాత్రమే తీసుకోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినాలు వెలుపలికి పోతాయి.❑

# అటుకుల ప్రసాదాలు


## అటుకుల కేసరి..



**కావలసినవి :** అటుకులు, చక్కెర- కప్పు చొప్పున, నెయ్యి- అర కప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్-అర కప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకులు వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి, కొద్దిగా నీళ్లు పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియబెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపాలి. అంతే కేసరి.

## బెల్లం మిఠాయి..



**కావలసినవి :** అటుకులు-2 కప్పులు, కొబ్బరి తురుము-కప్పు, బెల్లం-పావుకిలో, నెయ్యి-కప్పు, యాలకుల పొడి-అర చెంచా, నువ్వులు-అరకప్పు, జీడిపప్పు,క కిస్మిస్-అరకప్పు.

**తయారీ :** జీడిపపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి.. అందులో కొబ్బరి తురుము, జీడిపప్పు, కిస్మిస్ వేయాలి. కాస్త ఉడకనిచ్చి, అటుకులు, మిగిలిన నెయ్యి వేయాలి. రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, కలియతిప్పి, దించేసరి. అటుకులు, కొబ్బరి బెల్లంతో రుచికరమైన కొబ్బరి మిఠాయి తయారైపోతుంది.

## మోదకం...



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, నెయ్యి-కప్పు, బెల్లం-పావు, యాలకుల పొడి- అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు, నచ్చిన ఫుడ్ కలర్ - కొద్దిగా.

**తయారీ :** కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి అటుకులు వేయించుకోవాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి-అందులో అటుకుల పొడి, యాలకుల పొడి, జీడిపప్పు, కిస్మిస్, ఫుడ్‌కలర్ వేసి కలపాలి. ఆ మిశ్రమంతో మోదకాలు చుట్టుకోవాలి. ఇవి రుచీ, ఆరోగ్యం కూడా.

## లడ్డు



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, పంచదార-కప్పు, కొబ్బరితురుము-అర కప్పు, యాలకుల పొడి- అర చెంచా, నెయ్యి-తగినంత, జీడిపప్పు, కిస్మిస్- అరకప్పు.

**తయారీ :** కడాయిలో కాస్త నెయ్యి వేసి అటుకులు వేయించాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి ఇంకాస్త వేయించాలి. చల్లారాక గ్రైండ్ చేసి.. ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో జీడిపప్పు, కిస్మిస్, పంచదార పొడి, నెయ్యి వేయాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలియతిప్పి.. చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. ఇంకా తియ్యగా కావాలనుకుంటే.. మిక్స్‌డ్ ఫ్రైట్ జామ్ కొద్దిగా కలపవచ్చు. ఇవి వారం పాటు తాజాగా ఉంటాయి.

## తియ్యటి అటుకులు...




**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, కొబ్బరి పాలు-రెండు కప్పులు, పంచదార-కప్పు, ఆకుపచ్చ ఫుడ్ కలర్-కొద్దిగా.

**తయారీ :** ముందుగా కొబ్బరిని గ్రైండ్ చేసి, అందులోంచి కొబ్బరి పాలు తీయాలి. సన్న సెగ మీద ఈ పాలు మరిగిస్తూ అందులో పంచదార వేయాలి. అది కరిగాక అటుకులు, ఫుడ్ కలర్ వేసికలియతిప్పికొద్దిగా ఉడికించి దించేయాలి. ఈ తియ్యటి అటుకుల పైన కాస్త కొబ్బరి కోరు చల్లితే.. రుచి పెరగడమే కాకుండా, మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. ❑

# దేవుడు మెచ్చుకునే గుణాలు..

'యెహోవా పర్వతమునకు ఎక్కదగిన వాడె వడు? ఆయన పరిశుద్ధ స్థలములో నిలువదగినవాడెవడు? వ్యర్థమైనదానియందు మనస్సు పెట్టకయు కపటముగా ప్రమాణము చేయకయు నిర్దోషమైన చేతులును శుద్ధమైన హృదయమును కలిగి యుండువాడే' (కీర్తన 24:3,4). అవును దేవుడి మందిరంలో నివసించడం అంటే ఆషామాషి కాదు. ఎంతో పరిశుద్ధత, శుద్ధమైన మనసు ఉండాలి. మనం అనేకసార్లు వ్యర్థమైన వాటి గురించి ఆలోచిస్తూ, దానిగురించి మాట్లాడుతూ అమూల్యమైన సమయాన్ని వ్యర్థం చేస్తుంటాం. 'మీరు పరులజోలికి పోక, మీ సొంతకార్యములను జరుపుకొనుటయందును మీ చేతులతో పనిచేయుటయందును ఆశకలిగి యుండవలెననియు, మిమ్మును హెచ్చరించుచున్నాము' (1 థెస్స 4:12). చాలాసార్లు మనమంతా ఈ వాక్యం విషయంలో తప్పిపోయిన వారమే. మనకు సంబంధం లేని విషయాల గురించి, ఇతరుల పనుల్లో జోక్యం చేసుకుని, వారికి నష్టం చేసేవారుగా మనం ప్రవర్తిస్తుండవచ్చు. ఇది పాపమని కూడా మనకు తెలియదు. ఇది దేవుడి దృష్టికి సరైంది కాదని మనకు తెలిసినప్పుడు తప్పకుండా దేవుడి వద్ద క్షమాపణలు వేడుకుని, అలాంటి తప్పులను మళ్లీ చేయకుండా జాగ్రత్తపడాలి. రెండవది శుద్ధమైన మనసు, హృదయం కలిగి ఉండాలి. 'హృదయము అన్నిటికంటె మోసకరమైనది, అది ఘోరమైన వ్యాధికలది, దాని గ్రహింపగలవాడెవడు?' (యిర్మియా 17:9). మన మనసు ఎంతో చెడ్డది. ఈ హృదయం నుంచే 'దురాలోచ నలును జారత్వములును, దొంగతనములును, నరహత్యలును వ్యభిచారములును లోభములును చెడుతనములును కృత్రిమమును కామవికారమును మత్సరమును దేవదూషణయు అహంభావమును అవివేకమును వచ్చును. ఈ చెడ్డవన్నియు లోపలినుండియే బయలువెళ్లి, మనుష్యుని అపవిత్రపరచును' (మార్కు 7:21-23). ఈ మాటలు స్వయంగా యేసుప్రభువే చెప్పాడు. కాబట్టి ఏ చెడు పనులు చేయాలన్నా మొదట మనసులో ఆ భావం పుడుతుంది. కాబట్టి మన చేతులను, హృదయాన్ని, పెదవులను జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఈ శరీరంలో జీవిస్తున్నాం కాబట్టి చెడ్డతలంపులు, పాపను మాటలు, కొన్నిసార్లు చేయకూడని పనులను చేస్తుంటాం. కాబట్టి వీటన్నింటి నుండి విడుదల ఇవ్వమని దేవుడిని వేడుకోవాలి. దేవుడి వాక్యాన్ని చదవడం, దాన్ని ధ్యానించడం, ప్రార్థన చేయడం వంటివన్నీ తరచుగా చేస్తున్నప్పుడే సులభంగా చిక్కులుపెట్టే పాపపు పనుల నుండి దూరంగా ఉండగలం. ప్రతివారు తమ సొంత ప్రవర్తనను ప్రతిరోజు పరిశీలించు కోవాలి. దేవుడికి ఆయాసకరమైన పనులు చేసినప్పుడు, లేదా దేవుడు మెచ్చని మాటలు మాట్లాడినప్పుడు శుద్ధమనసుతో క్షమించమని వేడుకోవాలి. కాబట్టి దేవుడు మెచ్చే జీవితాన్ని కలిగి ఉండేందుకు ప్రయాసపడదాం.



అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# మచ్చల్ని సహజంగా..

సౌందర్య పోషణలో భాగంగా చాలామంది హెయిర్ డైలు వేసుకోవడం కామన్. అయితే కొన్ని సందర్భాల్లో అవి చర్మానికి అంటుకొని అక్కడ మచ్చలాగా ఏర్పడుతుంది. ఇక ఎంత రుద్దినా ఓ పట్టాన వదలవు. అయితే ఇలాంటి మచ్చల్ని తొలగించుకోవడానికి ఇంట్లోనే కొన్ని సహజసిద్ధమైన చిట్కాలున్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందాం..



◆ వెనిగర్‌లో ముంచిన కాటన్ బాల్‌తో మచ్చ పడిన చోట రుద్దడం వల్ల అక్కడి మృత చర్మం తొలగిపోయి, మచ్చ పడిన ప్రదేశం తిరిగి కాంతివంత మవుతుంది.

◆ నిమ్మ కాయను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక ముక్కను తీసుకొని దాంతో మచ్చ పడిన చోట నెమ్మదిగా రుద్దాలి. కాసేపు అలాగే ఉంచిన తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.

◆ దుస్తులపై పడిన మరకల్ని తొలగించడానికి మనం డిటర్జెంట్ ఉపయోగి స్తుంటాం. అయితే దీంతో చర్మంపై పడిన డై మచ్చల్ని కూడా పోగొట్టచ్చు. ఇందుకోసం కాస్త డిటర్జెంట్‌ని మచ్చ పడిన చోట రాసి చేతివేళ్లతో నెమ్మదిగా రుద్దాలి. ఆపై గోరువెచ్చటి నీటిలో ముంచిన కాటన్ క్లాత్‌తో ఆ ప్రదేశాన్ని సబ్బుపోయే దాకా శుభ్రం చేస్తే సరిపోతుంది.

◆ బేబీ ఆయిల్‌తో పాటు కొన్ని ఎసెన్షి యల్ నూనెలు కూడా డై మచ్చను తొలగించడంలో సహాయపడతాయి. వీటిలో ఏదైనా కాస్త నూనెను తీసుకొని దాన్ని మచ్చపై అప్లై చేసి చేతి ముని వేళ్లతో రుద్దాలి. కొంతసేపటి తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ఒకవేళ ఈ చిట్కాలను రాత్రి పడుకునే ముందు పాటించి నట్లయితే ఆ ప్రదేశాన్ని ఒక కాటన్ వస్త్రంతో చుట్టేస్తే సరిపోతుంది.❑



# ఆసియాకప్ ఫైనల్‌కు 'తీక్షణ' దూరం

**కొలంబో:** టీమిండియాతోఫైనల్‌కు ముందు శ్రీలంకకు షాక్ తగిలింది. లంక స్టార్ స్పిన్నర్ మహీశ తీక్షణ జట్టుకు దూరం అయ్యాడు. ఆసియాకప్ సూపర్‌ఫోర్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో తీక్షణ గాయపడ్డాడు. ఫీల్డింగ్‌చేస్తున్న సమయంలో తొడకండరాలు పట్టేసినా బౌలింగ్ కొనసాగించి తన స్పెల్ పూర్తిచేసాడు. మెరుగైన ఎకానమీతో ఒక వికెట్‌కూడా తీసాడు. అయితే స్కానింగ్ అనంతరం గాయం తీవ్రమైనదిగా గుర్తించినట్లు శ్రీలంక క్రికెట్‌బోర్డు వెల్లడించింద.ఇ అందువల్లనే ఆతడు ఫైనల్‌కు దూరం అయ్యాడు. మహీశతీక్షణ స్థానంలో సహన్ అరాచిగేను జట్టులోకి తీసుకుంటున్నట్లు వెల్లడించింది. తీక్షణను హైపర్‌ఫార్మెన్స్ సెంటర్‌కు పంపిస్తున్నట్లు క్రికెట్‌బోర్డు తెలిపింది. 27 ఏళ్ల అరాచిగే బ్యాటింగ్ ఆల్‌రౌండర్, లెఫ్ట్‌హ్యాండర్. రైట్ ఆర్మ్ ఆఫ్‌బ్రేక్‌బౌలర్. జింబాబ్వేలో వన్డే వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్ సందర్భంగా వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో లంక తరపున అరంగేట్రంచేసాడు. తొలి మ్యాచ్‌లోనే ఐదు ఓవర్లు బౌలింగ్‌చేసి 18 పరుగులు ఇచ్చి వికెట్‌తీసాడు. ఆతడికి బ్యాటింగ్‌చేసే అవకాశం రాలేదు. ఇక క్వాలిఫయర్స్ ఫైనల్‌లో నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో సహన్ చెలరేగిపోయాడు.

# ఫినిషర్ ఆటతీరుపైనే అంతా సస్పెన్స్

**కొలంబో:** బంతితోనూ బ్యాట్‌తోనూ సమానంగా రాణించే అతికొద్దిమందిలో రవీంద్ర జడేజా ఒకడు. ఎడమ,చేతి వాటం బ్యాట్స్‌మాన్ కావడం ఆతడికి కలిసొస్తోంది. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కువచ్చే జడేజాది ఫినిషర్‌రోల్.చకానీ ఏడాదికాలంగా జడేజా బ్యాటింగ్ ఆందోళనకు గురిచేస్తోంది. భారత్ తరపున వన్డేల్లో 200 వికెట్లు తీయడంతో రెండువే లపరుగులుచేసిన రెండో ఆటగాడు జడేజా మాత్రమే. గతంలో కపిల్‌దేవ్‌మాత్రమే ఈరికార్డుసాధించాడు. కానీ ఇటీవలికాలంలో బౌలింగ్‌లో పర్వాలేదనిపించిన జడేజా బ్యాటింగ్‌లోమాత్రం ఇబ్బందిపడుతున్నాడు. ఇలా పేలవమైన ఫామ్‌లో ఉన్న జడేజా వరల్డ్‌కప్‌లో ఏడోస్థానంలో బ్యాటింగ్‌చేయనుండటం ఫ్యాన్స్‌కు ఆందోలన కలిగిస్తోంది.జడేజా బ్యాటింగ్‌ఫామ్ భారత్‌కు సమస్యగా మారిందని దినేశ్‌కార్తీక్ అన్నాడు. వాస్తవానికి జడేజా కంటే అక్షర్‌పటేల్ మెరుగ్గా ఉన్నాడు.2022నుంచి ఆరోస్థానం కంటే దిగువన బ్యాటింగ్‌చేసిన వివరాలను పరిశీలిస్తే అక్షర్‌పటేల్ 12 ఇన్నింగ్స్‌లో 37.12 సగటుతో 109.59 స్ట్రైకరేట్‌తో 297 పరుగులుచేసాడు. 271 బ ంతులు ఆడిన అక్షర్ 16 సిక్స్‌లు 13 ఫోర్లుచేసాడు. ఇదే సమయంలోజడేజా పది ఇన్నింగ్స్ ఆడి 22.576 సగటుతో 56.22 స్ట్రైకరేట్‌తో 158 పరుగులుచేసాడు. 281 బంతులు ఆడిని జడేజా ఒకసిక్స్, తొమ్మిది ఫోర్లుమాత్రమే. ఆసియాకప్‌లో బంగ్లామ్యాచ్‌లో జడేజా విఫలం అయ్యాడు. దీనివల్లనే భారత్ విజయావకాశాలు దెబ్బతీసింది. కేవలం ఏడబు పరుగులుమాత్రమే చేసాడు. ఆ తర్వాత వచ్చిన అక్షర్ 44 బంతుల్లో 42 పరుగులుచేసాడు. జడేజాకంటే అక్షర్‌ను ముందుగా బ్యాటింగ్‌కు పంపి ఉంటే ఫలితం మరోలా ఉండేదని ఫ్యాన్స్ అంటున్నారు. బ్యాటింగ్‌లో పేలవంగా ఉన్నా బంతితోమాత్రం చెలరేగుతున్నాడు. ప్రపంచస్థాయి మేటి ఫీల్డర్‌కూడా. పెద్దమ్యాచ్‌ల్లో రాణించే సత్తా ఉంది. ఐపిఎల్‌లో ఆతడు ఇదే ప్రూవ్‌చేసుకున్నాడు. అందువల్లనే వరుసవెంబడి ఆతడికి అవకాశాలొస్తున్నాయి. మెగా టోర్నీలో ఇపుడు జడేజా మెరిస్తేనే భారత్ మురిసిపోతుంది.







# ఆసియా కప్ టైటిల్‌పోరుకు టీమిండియా రెడీ

## భారత్ శ్రీలంకల మధ్య పోటాపోటీ ఫైనల్

**కొలంబో:** ఆసియాకప్ టైటిల్‌పోరుకు రెండు జట్లు సిద్ధం అయ్యాయి. ఫైనల్ మ్యాచ్‌లో భారత్‌ను ఢీకొట్టేందుకు శ్రీలంక సిద్ధంగా ఉంది. ఈ క్రమంలోనే శ్రీలంక కెప్టెన్ దసున్ షనక మాట్లాడుతూ తమ టీమ్ సరైన సమయానికి ఫామ్‌లోకి వచ్చిందని ధీమా వ్యక్తంచేసాడు. పాక్‌జట్టుపై థ్రిల్లింగ్ విక్టరీసాధించిన ఈ టీమ్ భారత్‌పైనా అదేప్రదర్శనకు సిద్ధం అవుతోంది. బంగ్లాపై ఓటమితో కాన్ఫిడెన్స్ దెబ్బతిన్న టీమిండియా ఈ మ్యాచ్‌గెలిచి ప్రపంచకప్‌ముందు తాము కూడా ఫామ్‌లో ఉన్నామని చెప్పాలనిచూస్తోంది. బంగ్లాపై ప్రధానప్లేయర్లు అందరికీ విశ్రాంతి ఇచ్చిన భ్భారత్ శ్రీలంకపై మళ్లీఫుల్‌టీమ్‌తో బరిలోకి దిగుతోంది. ఈమ్యాచ్‌లో కూడా భారత్‌ఫేవరేట్ అని చెప్పవచ్చు. ఈమ్యాచ్‌కు టీమిండియా ప్రధాన సమస్య అక్షర్‌పటేల్.చబంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లోగాయపడిన ఆతడు ఆసియాకప్ ఫైనల్ ఆడటం అనుమానంగా ఉంది. స్పిన్నర్లు మంచి ప్రభావంచూపుతున్న ప్రేమదాస స్టేడియంలో అక్షర్‌లేకపోవడం భారత్‌కు సమస్యే. ఆతని స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను శ్రీలంక పిలిపించారు. జడేజా కుల్దీప్‌తోపాటు జట్టులోమరోస్పిన్నర్ అవసరమనుకుంటే వాషింగ్టన్‌కు ఛాన్స్ ఉంటుంది. కెఎల్‌రాహుల్, ఇషాన్ కిషన్‌లలో ఒకరినే ఆడించి శ్రేయస్‌కు ఛాన్స్ ఇస్తారా అన్నది చూడాలి. మెడికల్‌టీమ్ అంచనాలప్రకారం శ్రేయస్ అయ్యర్‌కు రెస్ట్ బెటర్ అని తెలుస్తోంది. ఇక తుదిజట్టుపరంగాచూస్తే రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, కెఎల్ రాహుల్, షాన్‌కిషన్, హార్దిక్ పాండ్యా, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్/ వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్, జస్‌ప్రీత్‌బుమ్రాలు ఉంటారని తెలుస్తోంది.

# ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌కు వాషింగ్టన్‌సుందర్





**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 ఫైన ల్‌కు ముందు భారత్‌కు షాక్ తగిలింది. టీమిండియా ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్‌శుక్రవారం బంగ్లాదేశ్ మ్యాచ్ సందర్భంగా గాయపడ్డాడు. గాయంతోనే బ్యాటింగ్‌చేసిన అక్షర్ ఫైనల్‌మ్యాచ్‌నాటికి ఫిట్‌గా రావడంపై అనుమానాలుండటంతో ఆతడిస్థానం భర్తీకి బబిసిసిఐ మరో స్పిన్ ఆల్‌రౌండర్‌ను పిలిపించింది. అక్షర్‌పటేల్ స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకోవాలని బిసిసిఐ భావిస్తోంది. ఈనేపథ్యంలోప్రస్తుతం భారత్‌లో ఉన్న వాషింగ్టన్‌సుందర్‌ను శ్రీలంకకు రప్పించనున్నట్లు తెలుస్తోంది. ఆదివారం ఫైనల్‌మ్యాచ్ జరుగుతున్నందున హుటాహుటిన కొలంబో బయలుదేరి వెళ్లాడు. ప్రస్తుతం బెంగళూరుఎన్సీయేలో శిక్షణలో ఉన్నాడు. 23నుంచి ఏసియన్‌గేమ్స్‌లో పాల్గొంటున్న రుతురాజ్‌గైక్వాడ్ జట్టులోసుందర్‌సభ్యుడుగా ఉన్నాడు. స్పిన్‌బౌలింగ్ వేస్తూ ఎడమచేతి వాటం బ్యాటింగ్‌చేసే సుందర్‌సేవలను ఆసియాకప్ ఫైనల్‌లో ఉపయోగించుకోవాలని టీమిండియా భావిస్తోంది. ఫైనల్ జరిగే కొలంబో స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. గాయపడ్డ అక్షర్‌స్థానంలో ఆల్‌రౌండర్ సుందర్‌కు తుదిజట్టులోకి తీసుకోవచ్చని, ఆసియాకప్ ఫైనల్ ఆడినతర్వాత మళ్లీ బెంగళూరు ఎన్సీయేలో చేరతడాడు. ఏసియన్‌గేమ్స్‌కు టీమ్‌తోపాటు చైనా వెళతాడు.





# వరల్డ్‌టూర్‌చేసిన వన్డే వరల్డ్‌కప్‌ట్రోఫీ చెన్నైకి రాక

**చెన్నై:** వన్డే వరల్డ్‌కప్‌కు రోజులు సమీపిస్తున్నాయి. ప్రపంచక్రికెట్‌ఫ్యాన్స్ అందరూ మెగా టోర్నీకోసం చూస్తున్నారు. ఈ క్రమంలోప్రపంచం మొత్తం తిరిగి వచ్చిన వనల్డ్‌కప్‌ట్రోఫీని చెన్నైకి తీసుకువచ్చారు. ప్రపంచకప్ మ్యాచ్‌లు జరిగే నగరాల్లో ఈ ట్రోఫీని ప్రదర్శనకు ఉంచుతారు. ఇక్కడ ఈట్రెఓఫీని తమిళనాడు సీఎం స్టాలిన్ ఆవిష్కరించారు. ప్రపంచకప్‌ట్రోఫీతో ఆయన కలిసి ఉన్న ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. స్టాలిన్ మాట్లాడుతూ ఈసారి ప్రపంచకప్‌ను భారత్ గెలుస్తుందని ధీమా ప్రకటించారు. మొత్తం భారత్‌లోనే జరకుగుతున్నదని, ఇలా జరగడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి అన్నారు. గతంలో వరల్డ్ కప్ ఆతిథ్య బాధ్యతలను భారత్ ఇతరదేశాలతో పంచుకుంది. కానీ ఈసారి పూర్తిగా దేశంలోనే ఈటోర్నీ మొత్తం జరుగుతుంది. అక్టోబరు ఐదునుంచి మెగా టోర్నీ మొదలవుతోంది. గుజరాత్ నరేంద్రమోడీ స్టేడియంలో మొదటిమ్యాచ్ జరుగుతుంది. గతంలో చివరి మ్యాచ్ ఫైనలిస్టులు అయిన ఇంగ్లండ్,న్యూజిలాండ్‌లమధ్యజరిగే మ్యాచ్‌తోనే మెగాటోర్నీ షురూ అవుతుంది. ఇక భారత్ జట్టు తమ తొలిమ్యాచ్‌ను ఆసీస్‌తో ఢీకొంటుంది.అక్టోబరు 8న చెన్నైలోని చేపాక్ స్టేడియంలో ఈమ్యాచ్‌జరుగుతుంది. భారత్ పాక్ మ్యాచ్ మాత్రం అక్టోబరు 14న మోడీ స్టేడియం వేదికగా జరుగుతున్నది.

# వన్డే వరల్డ్‌కప్‌కు ట్రావిస్ హెడ్ డౌటే!

**జోహాన్స్‌బర్గ్:** ప్రపంచకప్‌కు ముందు ఆసీస్ టీమ్‌కు షాక్ తగిలింది. వికెట్‌కీపర్‌ట్రావిస్ హెడ్‌కు గాయం అయింది. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న నాలుగో వన్డేలో గెరాల్డ్ కోయెట్జీ విసిరన బంతి బలంగా తాకడంతో ఆసీస్ ఓపెనర్ ఎడమచేయి ఫ్రాక్చర్ అయింది. దీనితో ఆతడు వరల్డ్‌కప్‌కు అందుబాటులో ఉండటం అననుమానంగా మారింది. ఒకవేళ వరల్డ్‌కప్



ఆడలేకపోతే ఆసీస్‌కు గట్టిదెబ్బ తగిలినట్లే. కోయెట్జీ బౌలింగ్‌లో ఫుల్‌షాట్ ఆడేక్రమంలో హెడ్ గాయపడ్డాడు. అప్పటివరకూ 11 బంతుల్లో 17 పరుగులుచేసాడు. గాయపడిన వెంటనే ఆసీస్ సిబ్బంది మైదానంలోనే ఆతడికిచికిత్స చేసారు. కానీ మరో 3 బంతులు ఎదుర్కొన్న హెడ్ నొప్పిని భరించలేక రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. అనంతరం హెడ్‌ను ఆసుపత్రిలో ఎక్స్ రే తీయగా చేయి విరిగినట్లు కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ చెప్పాడు. హెడ్‌చూపుడువేలికి దెబ్బతగిలిందన్నాడు. వచ్చేనెల ఐదునుంచి వరల్డ్‌కప్‌ప్రారంభం కానున్న నేపథ్యంలో హెడ్‌గాయం విషయంలోక్రికెట్ ఆస్ట్రేలియా ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఇప్పటికే స్టీవ్‌స్మిత్, పాట్‌కమిన్స్, మిచెల్‌స్టార్క్, గ్లెన్‌మ్యాక్స్‌వెల్, కామెరాన్‌గ్రీన్‌లు గాయాలబారినపడ్డారు. యాషెస్‌లో స్మిత్‌మణికట్టుకు గాయంకాగా గ్రీన్‌దక్షిణాఫ్రికా వన్డేలో తలకు గాయం అయింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.